f t i /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
బుధవారం
09-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 189
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, బుధవారం, తిథి : నవమి ఉ.03.52 వరకు, నక్షత్రం: కృత్తిక, తె :01.32 వరకు, వర్జ్యం: సా.07.30-09.12 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.56-12.47 వరకు, రాహుకాలం: మ.12.21-01.56 వరకు




## పాత ఇంటికే రాహుల్..

రాహుల్‌కు మళ్లీ బంగ్లా కేటాయింపు

లోక్‌సభ ఆదేశాలతో నిర్ణయం

2

## దేశానికే ఆదర్శంగా
# ఆదివాసీ అభివృద్ధి



జంగల్‌ను కాపాడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే

దేశానికే ఆదర్శంగా ఆదివాసీ అభివృద్ధి కార్యాచరణ

కుమ్రం భీం ఆశయాలను అమలు చేసి చూపించాం

ప్రజాస్వామ్యంలో ఆదివాసీ బిడ్డలు భాగస్వామం

ఆదివాసీ, గిరిజన జాతరలను అధికారికంగా నిర్వహిస్తున్నాం: సీఎం కేసీఆర్

**హైదరాబాద్, ఆగస్టు 8 (మనం న్యూస్):** నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ఆదివాసీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. అడవినే నమ్ముకుని జీవించే నిష్కల్మశ హృదయులైన ఆదివాసీ గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వున్నదని సీఎం కేసీఆర్ ఉద్ఘాటించారు. దేశానికే ఆదర్శంగా ఆదివాసీ అభివృద్ధి కార్యాచరణను అమలు చేస్తున్నామన్నారు. ఈ దిశగా స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్ల కాలంగా అమలు చేస్తున్న పలు పథకాలు విజయవంతంగా అమలవుతూ వారి జీవితాల్లో గుణాత్మక మార్పుకు దోహదం చేస్తున్నాయని సీఎం వివరించారు. జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో పోరాడిన నాటి ఆదివాసీ ఆత్మగౌరవ పోరాట యోధుడు కుమ్రం భీం ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి చూపిందని కేసీఆర్ తెలిపారు. అడవిలో మారుమూలన వున్న గోండు గూడాలకు, గిరిజన తండాలకు కూడా మిషన్ భగీరథతో తాగునీరును, కాళేశ్వరం తదితర ప్రాజెక్టులు, మిషన్ కాకతీయతో సాగునీరు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను అందిస్తూ 'జల్' నినాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిజం చేసిందని సీఎం అన్నారు. అడవులను పునరుజ్జీవింప చేసే కార్యక్రమాలను చేపడుతూ, అటవీ భూములను రక్షణకు పకడ్బందీ చర్యలు చేపడుతూ.. దేశానికే ఆదర్శంగా 'జంగల్'ను కాపాడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కేసీఆర్ పేర్కొన్నారు. అదే సందర్భంలో ఆదివాసీ గిరిజనుల 'జమీన్' హక్కును కాపాడుతూ అడవిని నమ్ముకుని పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసీ గిరిజన రైతులకు పోడు పట్టా లందించామని సీఎం తెలిపారు. 4 లక్షలకు పైగా ఎకరాల పోడు భూమిని 1లక్షా యాభై వేలమంది ఆదివాసీలకు పట్టాలు అందించిన

..మిగతా 2లో



## ఆర్బీఐ ఎంపీసీ భేటీ ప్రారంభం..

ఈ సారీ వడ్డీ రేట్లు యథాతథం..?

ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ఎంపీసీ కమిటీ

మూడు రోజుల పాటు సమీక్ష నిర్వహించనుంది

**న్యూఢిల్లీ, ఆగస్టు 8 :** కీలక వడ్డీ రేట్లను మరో సారి యథాతథంగా ఉంచనున్నారనే అంచనాల నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ కమిటీ భేటీ ప్రారంభమైంది. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ఎంపీసీ కమిటీ మూడు

..మిగతా 2లో



## విపక్షాల విశ్వాసానికి ఇది పరీక్ష

అవిశ్వాస తీర్మానంపై మోడీ ఎద్దేవా

బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో దిశానిర్దేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 8 :** లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం ఇండియాలోని పార్టీలకు విశ్వాస పరీక్షేనని ప్రధాని మోడీ ఎద్దేవా చేశారు. 2024 జనరల్ ఎలక్షన్‌ల కంటే ముందే సెమీఫైనల్ చూడాలని ప్రతిపక్షాల కూటమి కోరుకుందని అభిప్రాయపడ్డారు. ఆ సెమిఫైనల్ రిజల్ట్ ఎలా ఉందో అందరూ చూశారని అన్నారు. మంగళవారం ఉదయం బీజేపీ పార్లమెంట్ పార్టీ సమావేశంలో పాల్గొన్న ప్రధానమంత్రి మోదీ ఎంపీలకు దిశానిర్దేశంచేశారు. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం చర్చకు రానున్న సందర్భంగా బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కీలక కామెంట్స్ చేశారు. ఈ భేటీకి బీజేపీ జాతీయ అధ్యక్షుడు, ఆ పార్టీ ఎంపీ జేపీ నడ్డా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీ సర్వీసెస్ బిల్లు, అవిశ్వాస తీర్మానంపై జరిగిన మాటల యద్ధం, జరుగుతున్న పరిణామాలను ఉదహరిస్తూ

..మిగతా 2లో



## ఝార్ఖండ్ సీఎంకు ఈడీ నోటీసులు

**రాంచీ, ఆగస్టు 8 :** ఝార్ఖండ్ ముఖ్యమంత్రి, జేఎంఎం నేత హేమంత్ సోరెన్‌కు ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఆగస్టు 14న రాంచీలో విచారణకు రావాలని, మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద వాంగ్మూలాన్ని రికార్డు చేయనున్నట్టు తెలిపారు. అయితే, ఏ కేసులో ఆయన్ను విచారణకు పిలిచారనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. రాష్ట్రంలో అక్రమ మైనింగ్ వ్యవహారంతో సంబంధం ఉందన్న ఆరోపణలపై జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను గతంలో ఈడీ విచారించిన విషయం తెలిసిందే.

## రేషన్ డీలర్లకు కమిషన్ పెంపు



కమీషన్ను మెట్రిక్ టన్నుకు రూ.900 నుంచి రూ.1,400కు పెంచుతూ నిర్ణయం

మరో 13 డిమాండ్లపైనా సానుకూల నిర్ణయం

కారుణ్య నియామకం కింద వారసులకు డీలర్‌షిప్

రైతు, నేత, గౌడన్నల బీమా తరహాలో రూ.5 లక్షల బీమా

రాష్ట్రవ్యాప్తంగా 17,227 మంది డీలర్లకు లబ్ధి

డీలర్లతో సమావేశంలో మంత్రుల నిర్ణయం

2

## కేసీఆర్‌కు రాజకీయ సమాధి కట్టడమే నా లక్ష్యం



కేసీఆర్ కుటుంబం అనుభవిస్తున్నదంతా.. కాంగ్రెస్ పెట్టిన భిక్షే

ఆ పార్టీని అడ్డం పెట్టుకొని రాష్ట్ర, కేంద్ర పదవులు పొందలేదా.?

సీఎం కేసీఆర్, కేటీఆర్‌కు రేవంత్‌రెడ్డి సవాల్

**న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 8 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ కుటుంబం ఇప్పుడు అనుభవిస్తున్నదంతా కాంగ్రెస్ పార్టీ భిక్షనే.. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ చేరదీయకుంటే కేసీఆర్ సహా ఆయన కుటుంబం మొత్తం ఇప్పుడు బిచ్చమెత్తుకుంటూ ఉండేదని టీపీసీసీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్రెడ్డి తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేశారు. అధికారం కోసం పొత్తులు పెట్టుకొని కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో మంత్రి పదవులు పొందలేదా..? 1996లో టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణకు వ్యతిరేకంగా 610 జీవో పై, జోనల్ విధానం రద్దు చేయాలని మాట్లాడిన విషయం కేసీఆర్ మరిచిపోయారా..? అని ప్రశ్నించారు. తెలంగాణకు కేసీఆర్ చేసిన ద్రోహంపై చర్చించేందుకు అమరవీరుల స్తూపం వద్ద చర్చకు

..మిగతా 2లో



## ఓట్ల కోసం మందు పోయను..
# పైసలు పంచను

మీ దయ ఉంటే మళ్లీ గెలుస్తా.. మీకు సేవ చేస్తా

మందుపోసి.. పైసలు పంచే వారిని నిలదీయండి

సిరిసిల్ల పర్యటనలో మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

2



## పురుగులున్న చీకటి గదిలో..

నన్నో ఉగ్రవాదిగా చూస్తున్నారు!

ఎవరినీ కలిసేందుకు అనుమతించడం లేదు

నా మిగతా జీవితం మొత్తం జైల్లోనే ఉండేందుకు సిద్ధం : ఇమ్రాన్ ఖాన్

**ఇస్లామాబాద్, ఆగస్టు 8 :** తోషాఖానా కేసులో అరెస్టైన పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌ను అక్కడి అటక్ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. అయితే, ఆయనకు జైల్లో ప్రత్యేకంగా ఎటువంటి సదుపాయాలు కల్పించలేదని తెలుస్తోంది. చిన్న చీకటి గదిలో ఇమ్రాన్ను ఉంచారని..

..మిగతా 2లో

### మంచిమాట

లోకంలో అన్నిటికన్నా
సులువైన పని నమ్మకాన్ని
కోల్పోవడం
అన్నిటికన్నా కష్టమైన పని
నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి
అన్నిటికన్నా కఠినమైన పని
నమ్మకాన్ని కాపాడుకోవడం

శుభోదయం

## విద్యార్థులు, యువత జీవితాల్లో వెలుగులు నింపుతాం



బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

పూలే విద్యా భరోసా పథకంతో అందరికీ విదేశీ విద్య

యువతను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తాం

గద్దర్ ఫ్రీడం యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం

ఉద్యోగ అవకాశాల హక్కు చట్టం రూపొందిస్తాం

ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి 10 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం

వరంగల్ డిక్లరేషన్‌లో విద్యార్థులు, యువతకు బీఎస్పీ హామీలు

వివరాలు.. 4లో



## బాసర ట్రిపుల్ఐటీలో మరో విద్యార్థి ఆత్మహత్య

క్లాసులకు హాజరైన రెండో రోజే ఉరేసుకుని..

రెండు నెలల కిందట ఓ విద్యార్థిని బలవన్మరణం

విద్యార్థుల ప్రాణాలు పోతుంటే సీఎం కేసీఆర్ నిద్రపోతున్నారా?

కాంగ్రెస్ ఆందోళన..



## అశ్రునయనాల మధ్య అలీఖాన్ అంత్యక్రియలు

వివరాలు.. 2లో




## పురుగులున్న చీకటి గదిలో..

(మొదటిపేజీ తరువాయి)

అందులోనూ చీమలు, ఈగలు ఉన్నట్లు సమాచారం. బాత్రూమ్ కూడా అందులోనే ఉందని.. ఎవరినీ కలిసేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఇమ్రాన్ వర్గీయులు ఆరోపించారు. అయితే, లోపల ఇలా ఉన్నా.. జైలు బయట మాత్రం భారీ భద్రత కల్పించడం గమనార్హం. 'ఓ చిన్న చీకటి గదిలో ఉంచారు. టీవీ, వార్తాపత్రిక కూడా లేదు. అందులోనే వాష్రూమ్ ఉంది. ఈగలు, చీమల బెడద ఎక్కువగా ఉంది. నన్నో ఉగ్రవాదిగా చూస్తున్నారు! ఎవరినీ కలిసేందుకు అనుమతించడం లేదు. అయినప్పటికీ.. నా మిగతా జీవితం మొత్తం జైల్లోనే ఉండేందుకు సిద్ధం' అని ఇమ్రాన్ ఖాన్ చెప్పినట్లు ఆయన తరఫున న్యాయవాది వెల్లడించారు. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్సులో ఉన్న అటక్ జైల్లో శిక్ష అనుభవిస్తోన్న ఇమ్రాన్ ఖాన్ను ఆయన తరఫు న్యాయవాది నయీమ్ హైదర్ పంజోతా కలిశారు. కోర్టు తీర్పును సవాలు చేసేందుకు అవసరమైన పత్రాలపై సంతకాలు చేయించుకునేందుకు వెళ్లిన ఆయన.. ఇమ్రాన్ దాదాపు గంటన్నర పాటు మాట్లాడారు. ఆ సందర్భంగా జైల్లో కల్పిస్తోన్న సదుపాయాలు దారుణంగా ఉన్నాయని ఇమ్రాన్ చెప్పినట్లు మీడియాతో వెల్లడించారు. అరెస్టు చేసే సమయంలోనూ పోలీసులు వారెంటు చూపించలేదని, తన భార్య గది తలుపులను పగలగొట్టేందుకు ప్రయత్నించారని ఇమ్రాన్ ఆరోపించినట్లు చెప్పారు. మరోవైపు అటక్ జైల్లో ఉన్న తమ అధినేత ఇమ్రాన్ఖాన్ను అదియాలా జైలుకు మార్చాలని.. ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ పార్టీ సభ్యులు ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సంపన్న కుటుంబంలో జన్మించిన ఆయన.. ఉన్నత చదువు, సామాజిక, రాజకీయ హోదాతో మెరుగైన జీవన విధానానికి అలవాటు పడ్డారన్నారు. పాక్ జాతీయ క్రికెట్ జట్టుకూ కెప్టెన్‌గా వ్యవహరించిన ఆయన.. ప్రత్యేక సదుపాయాలకు అర్హుడని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు నేడు (ఆగస్టు 9) పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీని రద్దుచేసేందుకు ప్రధాని షెహబాజ్ షరీఫ్ సిద్ధమైన విషయం తెలిసిందే.

## విపక్షాల విశ్వాసానికి ఇది పరీక్ష

(మొదటిపేజీ తరువాయి)

మోదీ ఈ కామెంట్స్ చేశారు. ఈ భేటీలో విపక్ష కూటమిపై ప్రధానమంత్రి మోదీ తీవ్ర విమర్శలు చేశారు. వాళ్లంతా ఒకరిపై ఒకరు అపనమ్మకంతో ఉన్నారని ఇదే వాళ్ల పతనానికి దారి తీస్తుందని జోస్యం చెప్పారు . అవిశ్వాస తీర్మానం సందర్భంగా మాట్లాడే వారి జాబితాను గుర్తు చేస్తూ వారంతా ఆఖరి బాల్‌కు సిక్స్ కొట్టాలను కుంటున్నారని ఎద్దేవా చేశారు. కూటమిలోని పార్టీలకు పరీక్ష పెట్టుకునేందుకే ఈ అవిశ్వాస తీర్మానాన్ని తెరపైకి తీసుకొచ్చారని మోదీ ఎద్దేవా చేశారు. ఎవరి కూటమిలో ఉన్నారో ఎవరు లేరో ఈ అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ సందర్భంగా తెల్చుకుంటారని విమర్శించారు. 2018లోనే వారిపై అవిశ్వాసం ప్రకటించామన్నారు మోదీ. కూటమిని మోదీ 'ఘమండియా' అని మరోసారి పిలిచారు. హిందీలో ఘమండియా అంటే అహంకారం అని అర్థం. ఆ కూటమిలోని కొందరు నేతలు చాలా అహంకారంతో ఉన్నారని, వాళ్లంతా బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. నియంత్రుత్వ పోకడలను ప్రోత్సహిస్తూ ఇండియా కూటమిలో ఉన్న వాళ్లు ఇప్పుడు సామాజిక న్యాయం కోసం మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఏకైనా విపక్షాలు ఇండియాగా ఏర్పడ్డాయి. అప్పటి నుంచి ఆ కూటమిపై మోదీ ఎదురు దాడి చేస్తూనే ఉన్నారు. యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్‌ను కొత్తగా బ్రాండింగ్ చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపణలు చేస్తున్నారు. దేశాభివృద్ధికి ప్రతిపక్ష కూటమి 'అడ్డంకి'గా మారిందని ఇండియా అనేది అవినీతి, వారసత్వ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. ఇండియానుంచి కుటుంబ పాలనకు, అవినీతికి, అవకాశవాద రాజకీయాలకు ముక్తి లభించాలన్నారు. నిన్న రాజ్యసభలో ప్రతిపక్ష పార్టీల కూటమికి సెమీఫైనల్స్ అని.. సెమీస్‌లోనే ఇండియా కూటమి ఓడిపోయిందన్నారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత ఇండియా కూటమి పక్షాలకు లేదని మోదీ అన్నారు. సామాజిక న్యాయానికి ఇండియా కూటమి పార్టీల వల్లే నష్టం జరిగిందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన సెమీ ఫైనల్స్‌లో ఇండియా కూటమి పరాజయం పాలైందని మోదీ అన్నారు. 2024 ఓటింగ్‌కు ముందు సెమ్మీనైల్ అని కొందరు అహంకారంతో అన్నారన్నారు. సెమీఫైనల్‌లో విజయం సాధించినందుకు ఎన్డీఏ ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆగస్ట్ 9 నుంచి బీజేపీ మరో క్విట్ ఇండియా నినాదం ప్రారంభమవుతుందన్నారు. ఆగస్టు 14న విభజన దినాన్ని జరుపుకుందామని మోదీ అన్నారు. స్వాతంత్ర్య అమృత్ మహోత్సవ్ కార్యక్రమం పూర్తికాగానే ప్రతి గ్రామం నుంచి అమృత కలశ యాత్ర ప్రారంభమవుతుందన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే ప్రణాళిక ఇందులో ఉందన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి, ఆ ఇంటి పెద్దకు ఈ ప్రణాళికను ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో 75 మొక్కలు నాటాలన్నారు. ఆ తర్వాత ఈ కార్యక్రమం తహసిల్, జిల్లా, రాష్ట్ర స్థాయిని దాటుకుని ఢిల్లీకి చేరుకుంటుందని మోదీ అన్నారు.

## భారీ వర్షాలు, వరద నష్టం అంచనాలపై కసరత్తు జరుగుతోంది

### హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం

హైదరాబాద్, ఆగస్టు 8 (మనం న్యూస్): భారీ వర్షాలు, వరద నష్టం అంచనాపై కసరత్తు జరుగుతోందని, సాయం కోసం కేంద్రానికి నివేదిక సమర్పించాలని భావిస్తున్నట్టు హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. చెరుకు సుధాకర్ వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ప్రభుత్వం తరఫున రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా హైకోర్టుకు నివేదిక సమర్పించారు. వరద బాధితులను ఆదుకోవడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నామని వివరించింది. దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్టు ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. వాతావరణ శాఖ హెచ్చరికల ఆధారంగా వర్షాలుపై జిల్లా అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశాం. పరిస్థితి తీవ్రత ఉన్న ప్రాంతాలకు ముందస్తుగా పది ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, రెండు హెలికాప్టర్లతో పాటు రాష్ట్ర పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బందిని పంపించాం. పాఠశాలలకు సెలవులు ప్రకటించాం. జిల్లా అధికార యంత్రాంగం ముందుగానే సహాయక శిబిరాలు, అవసరమైన వైద్య, ఆహార ఏర్పాట్లను సిద్ధం చేసింది. సచివాలయంలో 24 గంటలు అందుబాటులో ఉండేలా ఐఆర్సీఎస్ కేంద్రం ఏర్పాటు చేసి జిల్లా యంత్రాగానికి ఎప్పటికప్పుడు సూచనలు, సాయం అందించాం. జిల్లా స్థాయిలోనూ కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశాం. వరద ప్రభావిత ప్రాంతాల్లో 11,748 మందిని 177 సహాయ కేంద్రాలకు తరలించాం. కేంద్ర, రాష్ట్ర, స్థానిక వ్యవస్థలన్నీ సమన్వయంతో పనిచేశాయి'' అని నివేదికలో రాహుల్ బొజ్జా తెలిపారు. ఆచూకీ లేకుండా పోయిన వారు ఎవరూ లేరని... అయినప్పటికీ పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ప్రభుత్వం తెలిపింది.

# ఓట్ల కోసం మందు పోయను.. పైసలు పంచను

రాజన్నసిరిసిల్ల, ఆగస్టు 8 (మనం న్యూస్): ఓట్ల కోసం నా జీవితంలో మందు పోయలేదు.. పైసలు పంచలేదు. వచ్చే ఎన్నికల్లోనూ మందు పోయించను.. పైసలు పంచను. మీ దయ ఉంటే మళ్లీ గెలుస్తా.. లేకపోతే ఇంట్లో కూర్చుంటాను అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్‌లో బీసీ బంధు పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఓట్ల కోసం విపక్ష నేతలు వచ్చినప్పుడు ప్రజలు నిలదీయాలి. మందు పోయించే వారిని ,మాయమాటలుచెప్పేవారిని నిలదీయాలన్నారు. 50 ఏండ్లుగా చేయలేని వారు ఇప్పుడేం చేస్తారని నిలదీయాలి. ఓట్ల కోసం వచ్చినప్పుడు ప్రజలు చైతన్యం ప్రదర్శించాలి. పని చేసే ప్రభుత్వాలను ప్రజలు కాపాడుకోవాలి. ఓట్ల కోసం మందు పోయించి, పైసలు పంచేవారిని నమ్మొద్దు. ఓట్ల కోసం నా జీవితంలో మందు పోయలేదు.. పైసలు పంచలేదు. వచ్చే ఎన్నికల్లోనూ మందు పోయించను.. పైసలు పంచను. మీ దయ ఉంటే మళ్లీ గెలుస్తా.. లేకపోతే ఇంట్లో కూర్చుంటాను. మందు పోయించి.. పైసలు పంచే చిల్లర రాజకీయం చేయను. ప్రజలందరికీ అండగా ఉండే బాధ్యత నాది. కేసీఆర్ సీఎంగా ఉన్నంత వరకు రాష్ట్రానికి డోకా లేదు. సెప్టెంబర్‌లో సిరిసిల్లలో మెడికల్ కాలేజీని సీఎం ప్రారంభిస్తారని కేటీఆర్ తెలిపారు. ఇదే సందర్భంగా సీఎం కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగంగా మారిందని కేటీఆర్ పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. శతాబ్దాలుగా అత్యంత అట్టడుగున ఉన్నది దళితులు. దళితుల అభివృద్ధి కోసం రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నాం. బీసీ, ఎంబీసీల్లోని 14 కులవృత్తులు చేసుకునేవారికి రూ.లక్ష సాయం అందిస్తున్నాం. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ నెలలో 600 మంది లబ్దిదారులకు రూ. లక్ష చొప్పున సాయం చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి నెల నియోజకవర్గానికి 300 మందికి రూ. లక్ష చొప్పున సాయం ఇస్తామన్నారు. జిల్లాలో దరఖాస్తు చేసుకున్న 10 వేల మందికి లక్ష సాయం తప్పకుండా అందించి తీరుతాం. దళితులు, బీసీలకు అందిస్తున్న మాదిరిగానే మైనార్టీలకు కూడా రూ.లక్ష ఆర్థిక సాయం త్వరలోనే అందజేస్తామని కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న సాయం తిరిగి కట్టాల్సిన అవసరం లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. బిడ్డ కడుపులో పడ్డ దగ్గర నుంచి మొదలుకుంటే.. వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. పేదల మీద కేసీఆర్‌కు ఉన్న ప్రేమ ఇతరులకు ఎవ్వరికీ లేదన్నారు. ప్రతి పథకం లబ్ధిదారులకు నేరుగా అందుతుంది. ఎవరూ అడక్కున్నా.. ప్రతిపక్షాలు డిమాండ్ చేయకున్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు కాపాడుకుంటారని సీఎం కేసీఆర్ చెప్పారు. భర్త చనిపోతే భార్య పేరు మీదికి ఆసరా పెన్షన్ వెంటనే మార్పు చేయాలి. గృహలక్ష్మి పథకం రూ. 3 లక్షలు ఆర్థిక సాయం అందిస్తాం అని కేటీఆర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ తదితరులుపాల్గొన్నారు.

# రేషన్ డీలర్లకు కమిషన్ పెంపు

హైదరాబాద్, ఆగస్టు 8 (మనం న్యూస్): రేషన్ డీలర్లకు తెలంగాణ ప్రభుత్వం తీపికబురును అందించింది. రాష్ట్రంలోని 17,227 మంది రేషన్ డీలర్ల కమీషన్‌ను మెట్రిక్ టన్నుకు రూ.1400కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో గతకొద్దిరోజులుగా తమ సమస్యలపై రేషన్ డీలర్లు పోరాడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రేషన్ డీలర్ల సంఘాలతో మంగళవారం సచివాలయంలో మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్ నిర్వహించిన చర్చలు సఫలమయ్యాయి. రేషన్ డీలర్ల కమీషన్‌ను ఏకంగా ఏడు రెట్లు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ఏర్పాటు నుంచి రూ.200లుగా ఉన్న కమీషన్ రూ.1400కు పెంచుతూ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.ఈ నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం ఏటా అదనంగా రూ.139 కోట్లు కేటాయించనుంది. అలాగే కరోనాలో చనిపోయిన 100 మంది డీలర్ల వారసులకు షాపులను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. బీమా, వేబ్రిడ్జిల ఏర్పాటు, డీలర్ రెన్యూవల్ ఐదేళ్లకు పెంపు, రేషన్ భవన్, అంత్యక్రియల సాయం తదితర 13 ప్రధాన అంశాలకు ప్రభుత్వం పరిష్కారం చూపించింది. పేదల సంక్షేమం, రేషన్ డీలర్ల సంక్షేమంలో తెలంగాణ తిరుగులేదని మరోసారి నిరూపించింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సొంతంగా 91 లక్షల పేదలకు ఆహార ధాన్యాల సరఫరా చేస్తోంది. కేంద్రం కేటాయింపులు పెంచకున్నప్పటికీ వాటిని తెలంగాణ సర్కార్ అందిస్తోంది. కమీషన్‌ను పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేస్తూ.. ధన్యవాదాలు తెలియజేసింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ కేంద్ర ప్రభుత్వ కోటాకు అదనంగా ఇవ్వడం లేదని కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలోని 90.05 లక్షల కార్డుల్లో దాదాపు 35.56 లక్షల కార్డుల్లోని 91 లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా ఒక్కొక్కరికి ఆరుకిలోల చొప్పున అందించడంతో పాటు కేంద్ర ప్రభుత్వ కార్డులకు సైతం అదనంగా కిలోను కేటాయిస్తున్నామన్నారు. కమీషన్ సైతం కేంద్రం పెంచకున్నా పెంచి అందిస్తున్నామన్నారు. క మొత్తంగా రూ. 1400 కమీషన్ పెంచడమే కాకుండా రేషన్ డీలర్లు అడుగుతున్న ప్రధానమైన 13 అంశాలను ప్రభుత్వం పరిష్కరించిందని మంత్రులు తెలిపారు. కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్‌షిప్ మంజూరు చేయడం, రాష్ట్రంలో అమలవుతున్న రైతు, నేత, గౌడ తదితర బీమాల తరహాలో రేషన్ డీలర్లకు రూ. 5 లక్షల బీమా అమలు చేయడం, ఆరోగ్యశ్రీ పరిధిలోకి ప్రతీ డీలర్‌ను తీసుకురావడం, ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద కచ్చితమైన తూకం వేసేలా వేబ్రిడ్జిల ఏర్పాటు, డీలర్‌షిప్ రెన్యూవల్‌ని ఐదేండ్ల కాలపరిమితికి పెంచడం, రేషన్ డీలర్‌షిప్ వయోపరిమితిని 40 నుండి 50 ఏండ్లకు పెంచడం, అంత్యక్రియల నిర్వహణకు తక్షణ సాయం రూ. 10 వేలు, 1.5 క్వింటాళ్ల వేరియేషన్‌ను కేసుల పరిధి నుండి తీసివేయడం, హైదరాబాద్‌లో రేషన్ భవన్ నిర్మాణానికి భూకేటాయింపు తదితర 13 అంశాలపై సానుకూలత వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. డీలర్ల కమీషన్ పెంపు సహా తమ ఇతర సమస్యల పరిష్కారించిన ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రేషన్ డీలర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ కడుపునిండా అన్నం పెట్టేలా కృషి చేసిన మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్‌కు, డిప్యూటీ స్పీకర్ పద్మారావ్ గౌడ్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిలకు సమావేశంలోనే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు సివిల్ సప్లైస్ కమిషనర్ వి అనిల్ కుమార్, రేషన్ డీలర్ల జేఏసీ ప్రతినిధులు నాయికోటి రాజు, మల్లిఖార్జున్, రవీందర్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు రాజకీయ సమాధి కట్టడమే నా లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

తాను సిద్ధమని తాను వస్తారో, కేటీఆర్‌ను పంపుతారో హరీశ్‌ను పంపుతారో తేల్చుకోవాలని సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఢిల్లీలోని తన నివాసంలో మంగళవారం రేవంత్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికి రేవంత్‌కు సంబంధంలేదంటూ ఎలా అంటారని, తానెప్పుడూ తెలంగాణకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. చంద్రబాబుతో ఉన్నా తెలంగాణ కోసం నిఖార్సుగా నిలబడ్డానని రేవంత్ తెలిపారు. తను తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడిన మాటలు ఉంటే బయటపెట్టాలని సీఎం కేసీఆర్, కేటీఆర్‌కు రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్‌ను నమ్మి వచ్చిన విజయశాంతి, ఆలె నరేంద్ర సహా అనేక మందిని మోసం చేసిన సంగతి మరిచిపోయావా? అని ప్రశ్నించారు. తెలంగాణ ద్రోహులతో అంటకాగిన కేసీఆర్ లాంటి వ్యక్తి మరొకరు పుట్టరన్నారు. కేసీఆర్ రాజీనామా చేసిన ప్రతీసారి ఎలక్షన్.. కలెక్షన్.. సెలెక్షన్ అనే విధానంతోనే ముందుకు వెళ్తారని విమర్శించారు. లిక్కర్ పార్టీ, నిక్కర్ పార్టీ ఒక్కటై చేస్తున్న యుద్ధాన్ని కాంగ్రెస్ ధీటుగా ఎదుర్కొంటుందని బీఆర్ఎస్, బీజేపీలనుద్దేశించి వ్యాఖ్యానించారు. ఆ రెండు పార్టీలతో యుద్ధం వ్యూహాత్మకంగా చేయాలని గద్దర్ తన చివరి రోజుల్లో తనకు సూచించారని రేవంత్ తెలిపారు.

## ఆదివాసీలకు 10 శాతం రిజర్వేషన్లు

(మొదటిపేజీ తరువాయి)

దేశంలోనే అతిపెద్ద మూడో రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. అందరితోపాటు వారికి కూడా రైతుబంధు, రైతుబీమా పథకాలను వర్తింపచేస్తూ ఆదివాసీ గిరిజన రైతు కుటుంబాల వ్యవసాయానికి అండగా నిలిచామన్నారు కేసీఆర్. 'మావ నాటే మావ రాజ్' అనే ఆదివాసీల ప్రజాస్వామిక ఆకాంక్షను సాకారం చేస్తూ 2471 గూడేలను, తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడమే కాకుండా అంతే సంఖ్యలో గిరిజన, ఆదివాసీ బిడ్డలను ప్రజాస్వామిక అధికార వ్యవస్థలో భాగస్వాములను చేశామని సీఎం తెలిపారు. అదే సందర్భంలో విద్యా ఉద్యోగ రంగాల్లో ఆదివాసీ గిరిజనుల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచేందుకు వారికి 10శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు సీఎం. హైదరాబాద్ నట్టనడుమ బంజారా హిల్స్లో కోట్లాది రూపాయల విలువైన కుమ్రం భీం, సంత్ సేవాలాల్ పేర్లతో ఆత్మగౌరవ భవనాలను నిర్మించి ఇచ్చామని కేసీఆర్ తెలిపారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ వారికి ఉన్నత ప్రమాణాలతో కూడిన గురుకుల విద్యను, విదేశీ విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుదన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించుకుంటూ వారి పండుగలైన సంత్ సేవాలాల్ జయంతి, కుమరంభీం జయంతి, వర్ధంతులు, భౌరాపూర్ జాతర, కేస్లాపూర్, నాగోబా, జంగుబాయి జాతర, నాచారం జాతరలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని కేసీఆర్ తెలిపారు. ఆదివాసీల అభివృద్ధి, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యాచరణ సత్ఫలితాలనిస్తున్నదని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామని సీఎం స్పష్టం చేశారు.

## ప్రభుత్వంలో టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల విలీన ప్రక్రియ వేగవంతం

హైదరాబాద్, ఆగస్టు 8 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ వేగవంతమైంది. విలీనం చేసేందుకు అనుసరించాల్సిన విధివిధానాలపై ఆర్టీసీ ఉన్నతాధికారులు అధ్యయనం చేస్తున్నారు. ఇందులో భాగంగా టీఎస్ ఆర్టీసీ అధికారుల బృందం మంగళవారం విజయవాడ వెళ్లింది. టీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఎస్.కృష్ణకాంత్, పీవీ మునిశేఖర్ సహా ఛీఫ్ ఫైనాన్షియల్ మేనేజర్ విజయ పుష్ప కుమారిలతో కూడిన బృందం విజయవాడలోని ఆర్టీసీ హౌస్లో ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు. ఏపీలో ఆర్టీసీ విలీనం చేసేందుకు అనుసరించిన విధివిధా నాలు సహా విలీనం అనంతరం లభించిన ప్రయోజనాలు, ఉద్యోగుల సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. విలీనం వల్ల ఆర్థికపరమైన అంశాలు, ఇతరత్రా విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. విలీన ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, వాటిని పరిష్కరించాల్సిన విధివిధానాలపైనా చర్చించారు.

## ధరణి పేదల కోసం కాదు.. పెద్దల కోసం..

### రియల్ ఎస్టేట్ పడిపోలేదని చెప్పేందుకే ఆ ప్రచారం: ఈటల

హైదరాబాద్, ఆగస్టు 8 (మనం న్యూస్): చట్టసభలపై సీఎం కేసీఆర్‌కు నమ్మకం సన్నగిల్లిందని భాజపా ఎమ్మెల్యే, ఆ పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ విమర్శించారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలు 11 రోజులు, వర్షాకాల సమావేశాలు 3 రోజులు.. ఇలా ఈ ఏడాది మొత్తం 14 రోజులు మాత్రమే జరిగాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏడాదికి 60 రోజుల పాటు సమావేశాలు నిర్వహించేవారని చెప్పారు. హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈటల మాట్లాడారు. ధరణి పేదల కోసం కాదు.. పెద్దల కోసం. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న జిల్లాల కలెక్టర్లకు టార్గెట్లు పెట్టారు. ఎమ్మెల్యేలంటే నియోజకవర్గాల్లో ఉంటూ పోలీసుస్టేషన్లకు ఫోన్ చేసే వాళ్లగా మార్చారు. అసెంబ్లీలో నేడు 4 పార్టీలే ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో 15 పార్టీలు ఉండేవి. అన్ని పార్టీలతో బీఏసీ సమావేశం నిర్వహించేవారు. లోక్‌సత్తా నుంచి ఒక్క ఎమ్మెల్యేగా ఉన్న జయప్రకాశ్ నారాయణ కూడా బీఏసీలో పాల్గొనేవారు. నేడు జాతీయ పార్టీగా ఉన్న భాజపాకు బీఏసీకి ఆహ్వానం లేదు. భాజపా సభ్యులకు అసెంబ్లీలో ఒక గది కేటాయించాలని వేడుకున్నా పట్టించుకోవడం లేదు. సభ సజావుగా సాగిందని అధికార పార్టీ నేతలు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. సభలో స్పీకర్ మాపై కన్నెత్తి కూడా చూడలేదు. ప్రభుత్వాన్ని అధికార పార్టీ సభ్యుల కంటే ఎంఐఎం సభ్యులు పొగడటం జుగుప్సాకరంగా ఉంది. ప్రజలు, ప్రజాస్వామ్యం, చట్టసభలపై భారాస నేతలకు నమ్మకం లేదు. వరదల్లో 41 మంది కొట్టుకుపోయినా సభలో కనీసం సంతాపం తెలపలేదు. రానున్న ఎన్నికల్లో 109 సీట్లు వస్తాయని కేసీఆర్ అహంకారంతో చెబుతున్నారు. మూడు రోజులు సభ జరిగితే ఒకటో రోజు హరీశ్రావు.. రెండో రోజు కేటీఆర్.. మూడో రోజు కేసీఆర్ ప్రతిపక్షాలపై దాడి చేయడానికే సరిపోయింది.

## ఆర్బీఐ ఎంపీసీ భేటీ ప్రారంభం..

(మొదటిపేజీ తరువాయి)

రోజుల పాటు సమీక్ష నిర్వహించనుంది. రేపు గవర్నర్ శక్తికింత్ దాస్ పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను వెల్లడించనున్నారు. ద్రవ్యోల్బణం అదుపు చేసేందుకు గతేడాది మే నుంచి ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచుతూ వస్తోంది. చివరి సారిగా ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ఎంపీసీ భేటీలో 6.25 శాతంగా ఉన్న రెపో రేటును 6.5 శాతానికి పెంచింది. ఫిబ్రవరి తర్వాత జరిగిన రెండు భేటీల్లోనూ వడ్డీ రేట్ల జోలికి పోలేదు. ఈ నేపథ్యంలో ద్వైమాసిక భేటీలోనూ వడ్డీ రేట్లలో పెంపు ఉండబోదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో కీలకంగా పరిగణించే రెపో వడ్డీ రేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యథాతథంగా ఉంచే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిణామాలు, భౌగోళికంగా ఉన్న అనిశ్చితుల కారణంగా వడ్డీ రేట్లులో ఎటువంటి మార్పులు ఉండబోవని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇటీవల పెరిగి టమాటా ధరలు ఎంపీసీ భేటీపై ప్రభావం చూపబోవని మరికొందరు అభిప్రాయపడ్డారు. వడ్డీ రేట్లు స్థిరంగా కానసాగిస్తే వ్యక్తిగత, గృహరుణాల్లో వృద్ధి నమోదయ్యే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## పాత ఇంటికే రాహుల్..

న్యూఢిల్లీ, ఆగస్టు 8 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించడంతో ఆయనకు ఢిల్లీలోని 12 తుగ్లక్ లేన్ బంగ్లాను తిరిగి కేటాయించారు. గతంలో లోక్‌సభ స్పీకర్ నిర్ణయంతో రాహుల్ వెంటనే ఇంటిని ఖాళీ చేశారు. ఇప్పుడు సుప్రీం తీర్పుతో లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించడంతో పాటు, బంగ్లాను కూడా కేటాయించారు. మోదీ ఇంటి పేరు కేసులో రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు రెండేండ్ల జైలు శిక్ష విధించడంతో ఎంపీగా రాహుల్‌పై అనర్హత వేటు పడింది. దీంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆయన తన అధికారిక బంగ్లాను ఖాళీ చేశారు. సుప్రీంకోర్టులో పరువు నష్టం కేసు నుంచి రాహుల్‌కు ఊరట లభించడంతో ఆయనకు ఎంపీ హోదాను లోక్‌సభ సెక్రటేరియట్ పునరుద్ధరించింది. దీంతో రాహుల్‌కు తిరిగి 12 తుగ్లక్ లేన్ బంగ్లాను అధికారులు కేటాయించారు. తన అధికారిక నివాసం తిరిగి తనకు కేటాయించడంపై స్పందించాలని రాహుల్‌ను కోరగా భారత్ అంతా తన ఇల్లేనని వ్యాఖ్యానించారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో అమేథీ నుంచి గెలుపొందిన రాహుల్ గాంధీకి తొలిసారిగా ఈ బంగ్లాను కేటాయించారు. ఇక సూరత్ కోర్టు తీర్పు నేపథ్యంలో 12 తుగ్లక్ లేన్ బంగ్లాను ఖాళీ చేయాలని ఈ ఏడాది ఏప్రిల్‌లో లోక్‌సభ హౌసింగ్ కమిటీ ఆయనకు నోటీసులు జారీ చేసింది.

## బాసర ట్రిపుల్‌ఐటీలో మరో విద్యార్థి ఆత్మహత్య

బాసర, ఆగస్టు 8 (మనం న్యూస్): బాసర ట్రిపుల్‌ఐటీలో పీయూసీ-1 చదువుతున్న విద్యార్థి జాదవ్ బబ్లూ మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం నాగాపూర్ గ్రామానికి చెందిన బబ్లూ గతనెల 31న బాసర ట్రిపుల్‌ఐటీలో చేరాడు. నాలుగు రోజులుగా నూతన విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో కూడా పాల్గొన్నాడు. సోమవారం నుంచే విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యాయి. పీయూసీ-1లో అడ్మిషన్ పొందిన జాదవ్ బబ్లూ తరగతులకు హాజరైన రెండోరోజే హాస్టల్ బ్లాక్లో ఉరేసుకున్నాడు. విద్యార్థి మృతదేహాన్ని అధికారులు అంబులెన్స్లో నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వ్యక్తిగత సమస్యలతోనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని ఇన్చార్జి వీసీ ప్రొఫెసర్ వెంకటరమణ తెలిపారు. కాగా ట్రిపుల్‌ఐటీలో రెండు నెలల క్రితం జూన్ 14న సిద్దిపేట జిల్లాకు చెందిన బోర లిఖిత అనే విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడిన సంగతి తెలిసిందే. నాన్నకు జ్వరం ఎలా ఉందని అడిగాడు.. కొద్ది సేపటికే మీ బిడ్డ చనిపోయాడని కళాశాల నుంచి పిడుగులాంటి వార్త విని గుండె పగిలినంత పని అయింది'అని జాదవ్ బబ్లూ తల్లి కన్నీటిపర్యంతమయ్యారు. నా బిడ్డ చక్కగా చదివి ఉన్నతస్థాయికి ఎదుగుతాడనుకుంటే గర్భశోకం మిగిల్చాడని భోరుమని విలపించారు. ఇలా ఎందుకు చేశాడో తెలియదని విలపించారు.

**కాంగ్రెస్ ఆందోళన..**

ట్రిపుల్ ఐటీ విద్యార్థి బబ్లూ ఆత్మహత్య విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు నిర్మల్ ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. ఆస్పత్రిలోనికి వెళ్లేందుకు యత్నించారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఇప్పటికే బాసరలో 20మంది విద్యార్థులు చనిపోయారనీ, ఇంకెంత మంది విద్యార్థులు చనిపోతే పాలకులు స్పందిస్తారని కాంగ్రెస్ నియోజకవర్గ నేత కూచాడి శ్రీహరిరావు ప్రశ్నించారు. విద్యార్థుల ప్రాణాలు పోతుంటే సీఎం కేసీఆర్ నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. కాగా ట్రిపుల్ ఐటీ అధికారులు బబ్లూ మృతదేహాన్ని ఆస్పత్రి వద్ద వదిలేసి వెళ్లిపోయారు. వివరాలు చెప్పేందుకు కూడా అక్కడ ఎవరూ లేకపోవడంతో కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు. కలెక్టర్ రావాలని నినదించారు. దీంతో కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు.

## అశ్రునయనాల మధ్య అలీఖాన్ అంత్యక్రియలు

### పబ్లిక్ గార్డెన్ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు
### హరీష్‌రావు, రేవంత్‌రెడ్డి, అసదుద్దీన్ ఒవైసీ పరామర్శ
### కడచూపు కోసం భారీగా తరలివచ్చిన అభిమానులు

హైదరాబాద్, ఆగస్టు 8 (మనం న్యూస్): సియాసత్ ఉర్దూ దినపత్రిక మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ అంత్యక్రియలు దారుస్సలాం రోడ్డులోని ఆఖరిత్ మంజిల్లో జనసందోహం నడుమ జరిగాయి. సోమవారం గద్దర్ అంతిమ యాత్రలో జరిగిన తొక్కిసలాటలో అస్వస్థతకు గురై, ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ఆయన తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. అనంతరం ఆయన పార్థివదేహాన్ని సోమవారం రాత్రి ఆసుపత్రి నుంచి లక్డీకాపూల్లోని ఆయన నివాసానికి తీసుకువచ్చారు. మంగళవారం ఉదయం 5.30 గంటలకు నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని మసీదుకు తరలించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పార్థివదేహాన్ని అభిమానులు, బంధువుల సందర్శనార్థం అక్కడే కాసేపు ఉంచారు. అనంతరం దారుస్సలాంలోని ఆఖరిత్ మంజిల్ శ్మశాన వాటికకు తీసుకెళ్లి అశ్రునయనాల నడుమ అంత్యక్రియలు పూర్తి చేశారు. అంతిమ యాత్రకు భారీ స్థాయిలో ఆయన అభిమానులు, జర్నలిస్టులు, రాజకీయ నేతలు, పౌర, విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు, మేధావులు, కవులు, కళాకారులు హాజరయ్యారు. జహీరుద్దీన్ అలీఖాన్ కడచూపు కోసం తరలివచ్చిన వందలాది మందితో దారుస్సలాం రోడ్డు పూర్తిగా కిక్కిరిసిపోయింది.

## కనీస సామర్థ్యాల సాధనకు కృషి చేయాలి

- ఎంఈఓ మొగుళ్ల నర్సింహారెడ్డి



చేర్యాల, ఆగస్టు 08, మనం న్యూస్: ప్రభుత్వం అందించిన ఎఫ్ఎల్ఎన్ శిక్షణలో నేర్చుకున్న అంశాల ద్వారా విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల సాధనకు కృషి చేయాలని ఎంఈఓ మొగుల్ల నరసింహారెడ్డి కోరారు. మంగళవారం రోజున మండల పరిధిలోని ముస్త్యాల మోడల్ స్కూల్‌లో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ ప్రాథమిక స్థాయి మౌలిక భాష గణిత సామర్థ్యాల సాధన శిక్షణ తరగతులు ముగిసాయని, ఇందులో తెలుగు, ఇంగ్లీష్, గణితం విషయాలపై రెండు రోజుల చొప్పున ఉపాధ్యాయులకు శిక్షణ అందించడం జరిగిందన్నారు. కావున ఈ శిక్షణలో పొందిన మెలకువలను ఉపాధ్యాయులు విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను సాధించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిలు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, నరేష్, పద్మ, సిఆర్‌పి కనక రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఐని సన్మానించిన రైస్‌మిల్లర్ల సంఘం నాయకులు



చేర్యాల, ఆగస్టు 08, మనం న్యూస్: చేర్యాల పట్టణ కేంద్రంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ నాయకులు మంగళవారం రోజున స్థానిక వైశ్య భవన్‌లో సిఐ సత్యనారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ జిల్లా రాజేశం, గౌరవ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశం, కార్యదర్శి పులిగిల్ల సుధాకర్, ట్రెజరర్ బుక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా 2.0 క్యాంపెయిన్



కొమురవెల్లి, ఆగస్టు 08, మనం న్యూస్: ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా 2.0 క్యాంపెయినింగ్‌ను హన్మకొండ డివిజన్ పరిధిలో డివిజన్ సూపరిండెంట్ వి. హనుమంతు మంగళవారం ప్రారంభించారు. స్థానిక మల్లన్న దేవాలయ సన్నిధిలో వారు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ వి. హనుమంతు మాట్లాడుతూ రూ. 25 వేలు విలువ చేసే 20 నుండి 30 అంగుళాలు కలిగిన జాతీయ జెండాను హన్మకొండ పోస్టల్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల కార్యాలయాల్లో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. తపాలా కార్యాలయానికి వెళ్లలేని వారు ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించామన్నారు. ఎక్కువ మొత్తంలో జాతీయ జెండాలు కావాల్సిన వారు సమీపంలోని తపాలా కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంఅ హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్‌ను కలిసి జాతీయ జెండాను అందజేశారు.

## రైల్వే బ్రిడ్జిపై నుండి కింద పడి వ్యక్తికి తీవ్ర గాయాలు



కొండపాక, ఆగస్టు 08, మనం న్యూస్: కుకునూరుపల్లి వద్ద నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై నుండి మోటార్ సైకిల్ అదుపు తప్పి కింద పడడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే సిద్దిపేట కేసీఆర్ నగర్ డబుల్ బెడ్‌రూమ్‌లకు చెందిన మిరుదొడ్డి వెంకటేష్ అనే వ్యక్తి మోటార్ సైకిల్‌పై గజ్వేల్ వైపు వెళ్తున్న క్రమంలో కుకునూరుపల్లి శివారులోని పోలీస్ స్టేషన్ వద్ద రైల్వే బ్రిడ్జిపైన అదుపుతప్పి కింద పడిపోయాడు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని కింద పడ్డ వెంకటేష్‌ను 108 ఆంబులెన్స్‌లో గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసున మోదు చేసుకున్నట్లు ఎస్ఐ పుష్పరాజ్ తెలిపారు.

## నంగునూరు తహసీల్దార్‌గా అనిల్‌కుమార్



నంగునూరు, ఆగస్టు 08, మనం న్యూస్: నంగునూరు మండల తహసీల్దార్‌గా ఆర్. అనిల్‌కుమార్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇంతకుముందు నిజామాబాద్ జిల్లా నందిపేట మండలంలో పని చేసి అక్కడి నుండి నంగునూరు మండలానికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. నంగునూరు మండలంలో పని చేసిన కె. దిలీప్ నాయక్ సిద్దిపేట అర్బన్ మండలానికి బదిలీపై వెళ్లారు.

# మహిళలకు రక్షణ కవచం రుతుచక్రం

- పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత
- పర్యావరణ సంరక్షకురాలు డాక్టర్ శాంతి

నంగునూరు, ఆగస్టు 08, మనం న్యూస్: మహిళలకు ఋతుచక్రం ఒక రక్షణ కవచమని పర్యావరణ సంరక్షకురాలు డా. శాంతి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గట్లమల్యాల, అక్కనపల్లి, రాంపూర్ గ్రామాల్లో ఋతుప్రేమ గురించి మహిళలకు అవగాహన కల్పించారు. అక్కెనపల్లిలో డా. శాంతి మాట్లాడుతూ సృష్టి ముందుకు సాగడానికి కారణం ఋతుచక్రమన్నారు. ప్యాడ్స్ వాడవద్దని, వాటిలో 80 శాతం ప్లాస్టిక్ ఉంటుందని, ప్యాడ్స్ వాడడం వల్ల మహిళలు క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. మంత్రి హరీష్‌రావు చొరవతో మండలంలోని ప్రతి గ్రామంలో ఋతుప్రేమపై మహిళలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మహిళలు ప్యాడ్స్ వాడకుండా మెన్సెస్ కప్పులు వాడాలన్నారు. వీటిని వాడడం వల్ల మహిళలకు ఖర్చు తగ్గుతుందన్నారు. ఆరోగ్యంగా ఉండడమే కాకుండా కాలుష్యం తగ్గుతుందన్నారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, రసాయనాలు ఉన్న డైపర్లు, ప్యాడ్స్ వదవద్దని మహిళలకు సూచించారు. ఇప్పటి వరకు 35 వేల




మందికి మెన్సస్ కప్పులు అందజేయడం జరిగిందన్నారు. అక్కనపల్లిలో జరిగిన కార్యక్రమంలో సూర్యాపేటకు చెందిన ఎంపిపి, జెడ్పిటిసి, మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు పాల్గొని మెన్సస్ కప్పులు వాడే విధానాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నల్గొండ జిల్లాలో కూడా చేయాలని డా. శాంతిని వారు కోరారు. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ



కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఛైర్‌పర్సన్ రోజాశర్మ, జెడ్పిటిసి తడిసిన ఉమా, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన్ రాగుల సారయ్య, పామాయిల్‌రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ కోల రమేష్ గౌడ్, సర్పంచ్ వెంకటేశం, ఎంపిటిసి బెదురు తిరుపతి, డిపిఓ దేవకిదేవి, తెరాస మండల పార్టీ అధ్యక్షులు లింగం గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల ధర్నాను జయప్రదం చేయండి

- రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 08, మనం న్యూస్: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక శిశు మందిర్‌లో జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన ధర్నా నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యవర్గ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య పేద విద్యార్థులకు అందుతుందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మూలంగానే ప్రమోషన్‌లు బదిలీల విషయమై కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందనిన్నారు. సిసిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్‌రెడ్డి



మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ ఆధ్వర్యంలో ఈనెల 10న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నామని, 19న హైదరాబాద్‌లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మురళీధర్, జిల్లా గౌరవ అధ్యక్షులు రాఘవేంద్రరావు, రాష్ట్ర బాధ్యులు మహేందర్‌రెడ్డి,జిల్లా బాధ్యులు ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## కొండపాక తహసీల్దార్‌గా శ్రీనివాస్



కొండపాక, ఆగస్టు 08, మనం న్యూస్: కొండపాక నూతన తహసీల్దార్‌గా చల్లా శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ రామేశ్వర్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. కాగా మూడు రోజుల పాటు డిప్యూటీ తహసీల్దార్ నీలిమ ఇంచార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించగా మంగళవారం కరీంనగర్ జిల్లా నుండి వచ్చిన శ్రీనివాస్ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ నీలిమ ఆధ్వర్యంలో సిబ్బంది తహసీల్దార్‌కు స్వాగతం పలికారు.

## మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం



మిరుదొడ్డి, ఆగస్టు 08, మనం న్యూస్: మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మర్కంటి సత్తవ్వ కుటుంబాన్ని సర్పంచ్ పెద్ది కవితరాజు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన సత్తవ్వ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారివెంట ఉప సర్పంచ్ అమర్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల ప్రమోషన్‌లు బదిలీలు వెంటనే చేయాలి

- టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు తిరుపతిరెడ్డి



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 08, మనం న్యూస్: ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను వెంటనే రిలీజ్ చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు జి. తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ శిక్షణ తరగతులలో ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మట్లాడుతూ ఎనిమిది సంవత్సరాల నుండి ప్రమోషన్‌లు లేక, ఐదేళ్ల నుండి ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టక విద్యారంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల ప్రమోషన్‌లు, బదిలీలు, షెడ్యూల్‌ను విడుదల చేయాలన్నారు. జూలై 1 నుండి పిఆర్‌సి అమలు చేస్తూ వెంటనే కమీషన్ ఏర్పాటు చేయాలని, ఐఆర్ వెంటనే ప్రకటించాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ ప్రమోషన్‌ల ద్వారా భర్తీ చేసి విద్యారంగ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. 10 వేల ఎస్జీటి పోస్టులను, 10వేల పండిట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తూ పాఠశాలకు కేటాయించాలన్నారు. ఎస్జీటి ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు కల్పించాలని, సిసి ఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ప్రాథమిక పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు హెచ్ఎం వెంకటేశం, టిపిటిఎఫ్ సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్నికలెప్పుడొచ్చినా గెలిచేది బిఆర్ఎస్సే

- ప్రతిపక్షాలవి బురద రాజకీయాలు
- రెండేళ్లు కరువొచ్చినా సాగునీటికి కొదువ లేదు
- ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్

బెజ్జంకి, ఆగస్టు 08, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా ప్రజలు తిరిగి బిఆర్ఎస్‌నే గెలిపిస్తారని, మూడవసారి కూడా వచ్చేది బిఆర్ఎస్సే అని మానకొండూరు ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం రోజున బెజ్జంకి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో బిఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించగా ఆయన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి హాజరై మట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం, లేదని, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల వారు ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు. ఓ వైపు కేంద్రంలో బీజేపి ప్రభుత్వం అభివృద్ధి పథంలో అందించే బహుమతులు తెలంగాణకు ఇస్తుంటే స్థానిక బీజేపి నాయకులు మాత్రం తెలంగాణలో అభివృద్ధి జరగడం లేదని మాట్లాడడం విడ్డూరమన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ వ్యవసాయానికి కేవలం మూడు గంటలు ఇస్తే మాత్రం సరిపోతుందని రైతులను, వ్యవసాయాన్ని తక్కువ చేసి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలన్నీ బురద రాజకీయాలు చేస్తున్నా



యని, వారు చేసే ఆరోపణలు, విమర్శలు అన్నీ అసత్యాలేనన్నారు. నోరు తెరిస్తే అబద్ధాలు తప్ప వారికి రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కనిపించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండేళ్ల పాటు కరువు వచ్చినప్పటికీ వ్యవసాయ రంగానికి సాగునీరు అందించేలా సీఎం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి ఎకరాకు కాళేశ్వరం ద్వారా సాగునీరు అందించి వ్యవసాయాన్ని దండగ కాదు పండగలా మార్చుకున్నామన్నారు. కావున ప్రతి కార్యకర్త ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ప్రతిపక్షాలకు ధీటైన సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్మంలో బెజ్జంకి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కంచు చంద్రకళ, ఏఎంసి పాలక వర్గం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ల పంపిణీ

- నేడు సుమారు 256 మందికి లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేత
- బీజేపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు



మిరుదొడ్డి, ఆగస్టు 08, మనం న్యూస్: దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషితో లెర్నింగ్ లైసెన్స్ అందజేయడం జరుగుతుందని బీజేపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండల కేంద్రంతో మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన సుమారు 256 మందికి సిద్దిపేట ఆర్డీఏ కార్యాలయం వద్ద లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన వారి నుండి 50 సంవత్సరాల లోపు ఉన్న యువతీ యువకులు డ్రైవింగ్ లైసెన్స్‌ను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో లైసెన్స్‌లు అందజేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రోషయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శులు యాదగిరి, అమర్, కిసాన్ మోర్చమండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, భాజపా నాయకులు నితిన్, వెంకట్‌రెడ్డి, భాను, లిఖిత్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## ఎంపి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో యువతకు ఉచిత లైసెన్స్‌లు

- సద్వినియోగం చేసుకుంటున్న యువతకు అభినందనలు
- తెరాస జిల్లా నాయకులు భూపతి గౌడ్

మిరుదొడ్డి, ఆగస్టు 08, మనం న్యూస్: మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో దుబ్బాక నియోజకవర్గ యువతీ యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించడం జరుగుతుందని తెరాస జిల్లా నాయకులు భూపతి గౌడ్ అన్నారు. మంగళవారం సిద్దిపేట ఆర్టీఏ కార్యాలయంలో మల్లుపల్లి గ్రామ యువతీ యువకులకు లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాన్ని నడిపేటప్పుడు లైసెన్స్ ఉండాలనే ఉద్దేశ్యంతో మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో దుబ్బాక నియోజకవర్గ యువతీ యువకులకు ఉచితంగా లైసెన్స్ అందిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్న యువతీ యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఇంతటి అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలకు అందించినందుకు మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లుపల్లి గ్రామ తెరాస నాయకులు అరుణ్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఇంగ్లీష్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కొండపాక, ఆగస్టు 08, మనం న్యూస్ః కొండపాక మోడల్ స్కూల్ కళాశాలలో హవర్స్ బేస్‌డ్‌పై పని చేయడానికి ఆసక్తి గల ఇంగ్లీష్ బోధించే అధ్యాపకుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల వన్నీసా తెలిపారు. ఇంగ్లీష్ పోస్టు ఖాళీ ఉన్నందున ఎం.ఏ ఇంగిలష్, బీడి కలిగి అర్హులైన వారు ఈనెల 11వ తేదీ లోపు మోడల్ స్కూల్‌లో దరఖాస్తు సమర్పించాలని సూచించారు.

# విద్యార్థులు, యువత జీవితాల్లో వెలుగులు నింపుతాం



బాలసముద్రం, ఆగస్ట్ 08, మనం న్యూస్ : బీఎస్పీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులు, యువత జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హన్మకొండలోని డా నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో మంగళవారం జరిగిన బహుజన విద్యార్థి గర్జనకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని విద్యార్థులు, యువత కోసం పార్టీ ఎన్నికల డిక్లరేషన్‌ను ప్రకటించారు. లక్షలాది మంది పేద విద్యార్థులు, యువతకు జీవితాల్లో మార్పు తేవడానికే పార్టీ డిక్లరేషన్ ప్రకటించినట్లు తెలిపారు. మహాత్మ జ్యోతిరావ్ పూలే విద్యా భరోసా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రపంచంలోని అగ్రశ్రేణి యూనివర్శిటీల్లో పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేలా ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. పేద విద్యార్థుల కలగా మిగిలిపోకూడదన్న లక్ష్యంతో ప్రతి మండలం నుంచి ఐదుగురు విద్యార్థులను విదేశీ విద్యకు ఎంపిక చేస్తామన్నారు. ప్రతి జిల్లాకు ఒక సైనిక పాఠశాల ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఏడాది ఒక విద్యార్థిపై 75 వేల రూపాయలు ఖర్చు చేస్తామన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు నాలుగో భాషగా కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలీజెన్స్ విద్యను ప్రవేశపెడతామన్నారు. విద్యార్థులకు మెట్రోతో సహా, ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ కల్పిస్తామన్నారు. అన్ని గ్రామాలల్లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు రీడింగ్, కోచింగ్ కేంద్రాల కోసం జాంబవ స్టూడెంట్ స్పార్క్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగ హక్కు చట్టం తీసుకువచ్చి రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ప్రతి గ్రామంలో విద్యార్థుల కోసం ఏసీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు, పండగ సాయన్న నవచేతన యువ సహకార సంఘాలు ఏర్పాటుచేసి 15 లక్షల గ్రాంట్, 250 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో యువజన సహకార సంఘాలకు 25 శాతం కాంట్రాక్టులు కేటాయిస్తామన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం కేవలం ఆధిపత్య వర్గాలకు మాత్రమే కాంట్రాక్టులు కేటాయిస్తుందని విమర్శించారు. కాన్షిరాం స్ఫూర్తితో యువతను నాయకులుగా తీర్చిదిద్ది వారికి స్థానిక సంస్థల్లో యువతకు 30 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించి, ప్రభుత్వ శాఖల్లో షాడో మంత్రులుగా నియమిస్తామన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ స్మారకంగా గద్దర్ ఫ్రీడమ్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు అదేవిదంగా మూడు ప్రాంతీయ కళా సంస్కృతి కేంద్రాలను ఏర్పాటు చేసి, జానపద కళలు, గ్రామీణ సంస్కృతిని ప్రోత్సహిస్తామన్నారు. యువతను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయుటకు అత్యాధునిక మౌలిక సదుపాయాలతో ప్రతి జిల్లాలో అబ్దుల్ కలాం ఇన్నోవేషన్ బిజినెస్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. కొత్త వ్యాపారాలకు వడ్డీ లేని ఋణాలతోపాటు రాయితీలు కల్పిస్తామన్నారు. శ్రీకాంతాచారి ఉద్యోగహామీ ద్వారా ప్రతి ఏడాది టిఎస్‌పిఎస్‌సి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, సూపర్ లీకేజీ లేకుండా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. 5 లక్షల మంది యువతకు మల్టీ టాస్కింగ్ స్టాఫ్ గా నియమించి, ప్రతి నెల రూ.20,000 ఉపకార వేతనాన్ని అందజేస్తామన్నారు. 60 రోజుల్లో యువతకు నైపుణ్యం కల్పిస్తామన్నారు. పూర్ణ-ఆనంద్ క్రీడా స్ఫూర్తితో ప్రతి జిల్లాలో అంతర్జాతీయ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తామన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు ప్రతినెల రూ.15,000 ఉపకార వేతనం, క్రీడా పరికరాలు పోషకాహారాన్ని అందజేస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కట్టిన క్రీడా ప్రాంగణాలు నిరూపయోగంగా ఉన్నాయన్నారు. సీనియర్ సిటీజన్స్ కోసం ప్రత్యేక విధానాలు రూపొందిస్తామన్నారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టు అధ్యాపకులతో యూనివర్సిటీలో నడవడం దుర్మార్గమన్నారు. కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ శిథిలావస్థలో ఉందన్నారు. విద్యార్థుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ కొంతమంది చేతిలో బందీ అయిందన్నారు. పేదల బతుకులు వెలుగులు నింపేందుకే తన అత్యున్నత ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి నేటితో రెండేళ్లు పూర్తి అయ్యిందని అన్నారు. ప్రవీణ్ కుమార్ ముఖ్యమంత్రి అయితే ప్రతి విద్యార్థి ముఖ్యమంత్రి అయినట్లేనని ప్రకటించారు. విద్యార్థులను ఉద్దేశించి కాబోయే ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రులు మీరేనంటూ సభలో సంభోదించారు. ఐఐఐటి బాసర విద్యార్థులు రోజుల తరబడి సామూహిక నిరాహార దీక్ష చేసినా ముఖ్యమంత్రి పర్యటించి, వర్సిటీ సమస్యలు పరిష్కరించలేదన్నారు. మన ఊరు-మన బడి పథకం నిధుల్లో వేల కోట్ల కాంట్రాక్టులు బడా బాబులకు కట్టబెట్టారన్నారని విమర్శించారు. జనాభాలో 99 శాతం ఉన్న పేద వర్గాలకు రాజ్యాధికారం దక్కాలన్నదే బీఎస్పీ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కనుసన్నల్లోనే పేదల అసైండ్ భూములను ప్రభుత్వం వేలం వేస్తుందన్నారు. ధరణి పేరుతో పేదల అసైన్డ్ భూములను నిషేధిత జాబితాలో నమోదు చేసి, ప్రభుత్వం మాత్రం వందల ఎకరాల భూములను ప్రయివేట్ కంపెనీలకు బహిరంగ వేలంలో అమ్ముతుందని అన్నారు. రాష్ట్రంలో 30 వేల ఎకరాల భూములను ప్రభుత్వం రైతుల నుండి బలవంతంగా గుంజుకుందన్నారు. బీఎస్పీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల నుండి ప్రభుత్వం బలవంతంగా గుంజుకున్న ప్రతి అడుగు జాగను తిరిగి రైతులకు పంచుతామన్నారు. కోకాపేటలో వేలం వేసిన భూముల్లో దక్కించుకున్న రెండు కంపెనీలు గజం చొప్పున అప్పుడే ఫ్రీ లాంచ్ ఆఫర్స్ ప్రకటించారని అన్నారు. హెచ్ఎండిఏ, రేరా పర్మిషన్ రాకుండానే అమ్మకానికి పెడుతున్నారని ప్లాట్లు కొనుగోలుదారులు జాగ్రత్త వహించాలన్నారు. ప్రజా గాయకుడు గద్దర్, ఉర్దూ వార్తపత్రిక జహిరుద్దీన్ అలీఖాన్ మతి చెందడం అత్యంత విషాదమన్నారు. వరంగల్ పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మడికొండ నుండి మొదలైన బైక్ ర్యాలీ అమరవీరుల స్థూపం మీదుగా పబ్లిక్ గార్డెన్ లోని సభాస్థలికి భారీ ర్యాలీతో చేరుకుంది. ఈ సందర్భంగా డప్పు కళాకారులతో కలిసి డప్పు కొట్టి దరువు వేశారు. సభలో ర్యాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్, రాష్ట్ర ఈసీ మెంబర్ బోట్ల కార్తీక్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు శనగరపు రాజు, హనుమకొండ జిల్లా ఇంచార్జ్ బొల్లంపల్లి సారయ్య, బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్, వర్ధన్నపేట నియోజకవర్గ నిర్వాహక ఇంచార్జి మాదారపు రవికుమార్, వరంగల్ రీజియన్ సెక్రెటరీ కన్నం సునీల్, జనగామ జిల్లా బసవగళ్ల సిద్ధయ్య, స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ ఇంచార్జి తాళ్లపల్లి వెంకటస్వామి, ములుగు జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్, పసులాది ముఖేష్, భూపాపల్లి జిల్లా అధ్యక్షులు దూడపాక సుమన్, మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ ఎల్ విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ సమావేశంతో మాకు సంబంధం లేదు

- మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి



హసన్‌పర్తి. ఆగస్టు 08. మనం న్యూస్: హసన్పర్తి మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అని సమావేశం నిర్వహిం చారు కానీ ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మండల పార్టీ అ.ద్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులులకు గాని ఎలాంటి సమాచారం లేకుండా కార్యకర్త్తలతో సమావేశం ఎలా నిర్వహిస్తారు అని ప్రశ్నించారు. ఆ గ్రామంలో సమావేశంనిర్వహించిన వారికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుండి నియోజకవర్గంలో, మండలంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడు తూ అధిష్టానం పిలుపు, ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పుడు ఎవరో నాయకులు వచ్చి ఎవరికి చెప్పి మండలంలో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నార ని అన్నారు. నియోజకవర్గ నాయ కులకు గాని జిల్లా నాయకులకు గాని ఎలాంటి సమాచారంలేకుండా ఎలా చేస్తారు ఇలా చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై జిల్లా కమిటీ, రాష్ట్ర కమి టీ తక్షణమే చర్యలు తీసుకొని దిశా నిర్దేశం చేయాలని ఆయన కోరారు.

## టిపియూఎస్ ఆధ్వర్యంలో ఏకశిల పార్క్ వద్ద రేపు మహాధర్నా

చెన్నారావుపేట, ఆగస్టు 08. మనం న్యూస్ : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల సాధనకై దశల వారి ఉద్యమ కార్యచరణలో భాగంగా ఈ నెల 10వ తేదీ ఉదయం 10 గంటల నుండి వరంగల్, హనుమకొండ జిల్లాల ఆ.ద్వర్యంలో హనుమకొండలోని ఏకశిలా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు టిపియూఎస్ వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పిన్నింటి బాలాజీ రావు చెన్నారావుపేట మండల అధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి రమణయ్య తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో టిపియూఎస్ ధర్నాకు సంబంధించిన కరపత్రాలు, గోడపత్రికలను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే జరపాలని, పండితుల, పిఇటిల ఉన్నతీకరణ చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలు, పిఆర్సీ ఏరియర్స్ బిల్లులు, జిపిఎఫ్, టి ఎస్‌జిఎల్ఐ ఋణాలు చెల్లించాలని, వెంటనే ఐఆర్ ప్రక టించా లని, పిఆర్సి కమిటీ వేయాలని, 317 జీఓ ద్వారా స్థాని కతను కోల్పోయిన ఉపాధ్యాయులకు సొంత జిల్లాలో అవకాశం కల్పించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్, గిరిజన సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, ప్రతీ పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని, పాఠశాలలకు ఉచిత విద్యుత్తును ఇవ్వాలని, ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధి తో ప్రయత్నం చేయాలని, దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఆగస్టు 10 న పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి అనేక సార్లు విజ్ఞప్తి చేసినా అలసత్వం చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ సమస్యలను పరిష్కరించడానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ''ఉద్యమ కార్యాచరణ'' ప్రకటించడం జరిగిందని అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో జరిగిన కరపత్రం, గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో టిపియూఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి బాలాజీ రావు, చెన్నారావుపేట మం డల అధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి రమణయ్య, మండల గౌరవ అధ్యక్షుడు పర్వత రమణారావు, కోశాధికారి కానుగుల ఎల్లయ్య జిల్లా నాయకులు ఆమంచ రవి కుమార్, మహిళా కార్యదర్శి జయశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నకిలీ పురుగుల మందులు విక్రయిస్తున్న కేటుగాళ్ళ అరెస్టు



వరంగల్, ఆగస్ట్ 08, మనం న్యూస్ : దేశానికి అన్నంపెట్టే రైతన్నను దగా చేస్తూ నకిలీతో పాటు గడువు తీరిన పురుగుమందులను విక్రయిస్తున్న మూడు ముఠాలలోని 11 మంది సభ్యులతో పాటు ప్రభుత్వ నిషేధిత గడ్డి మందు విక్రయిస్తున్న మరో ఇద్దరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు గీసుగొండ, నర్సంపేట, ఐనవోలు పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. వీరి నుండి పోలీసులు 57 లక్షల విలువైన నకిలీ, గడువు తీరిన పురుగుల మందులు, నిషేధిత గడ్డి మందు, నకిలీ పురుగు మందులు తయారీకి అవసరమైన రసయనాలు, ప్రింటింగ్ సామగ్రి, ఖాళీలు బాటిల్స్, రవాణాకు వినియోగించే ఒక కారు, స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 24 లక్షల రూపాయల విలువైన గడువు తీరిన పురుగు మందులు, 30 లక్షల రూపాయల విలువగల నకిలీ పురుగు మందులు, 3 లక్షల 53 వేల రూపాయల విలువగల ప్రభుత్వ నిషేదిత గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గడువు తీరిన పురుగు మందులు విక్రయిస్తు పోలీసులకు చిక్కినవారిలో 1. సునఫత్ వీరన్న, దస్ప తండా, గీసుగొండ మండలం, వరంగల్ జిల్లా, 2. ఇస్లావత్ వెంకటేష్, నందిగామ, నల్లబెల్లి మండలం, వరంగల్ జిల్లా, 3. ఏల సదాశివ రెడ్డి, శ్రీనగర్ కాలనీ, కరీంనగర్ జిల్లా, 4. ఈజిగిరి రాజు, రామచంద్రపూర్, ములుగుజిల్లా, 5. ఎడ్ల ఏలంధర్ రెడ్డి, నర్సింహులపేట, మహబూబాబాద్ జిల్లా, నకిలీ పురుగు మందులు విక్రయిస్తు పోలీసులకు చిక్కినవారిలో 1. హనుమాండ్ల భాస్కర్, ఉప్పరపల్లి, చెన్నారావుపేట, వరంగల్ జిల్లా, 2. మాడితరి శేఖర్ రెడ్డి, ఉప్పల్, హైదరాబాద్, 3. భూక్యా మాత్రు రాథోడ్, మహేశ్వరం, నర్సంపేట, వరంగల్ జిల్లా, 4. శెలగ నారాయణ, కొత్తపేట, హైదరాబాద్, 5. ఏదుల విష్ణు వర్ధన్ రెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, 6. వెలమ స్వపన్ కుమార్, లోకేశ్వర మండలం, నిర్మల్ జిల్లాకు చెందిన వారు కాగా, వరంగల్ జిల్లా, నందనం గ్రామం, ఐనవోలు మండలానికి చెందిన బుర్ర ఎల్లగౌడ్, బోయినవల్లి శ్రీవతి రావు ఇరువురు నిషేదిత గడ్డిమందు విక్రయిస్తూ పోలీసులకు చిక్కారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ గత నెల 24 వ తేదిన పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్, గీసుగొండ, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా కలిసి గీసుగొండ మండలం, మంగళ తండాలోని నిందితుడు ఇస్లావత్ వెంకటేశ్, సునవత్ వీరన్న నిర్వహిస్తున్న పురుగు మందుల విక్రయ షాపులో తనీఖీలు నిర్వహించగా అందులో గడువు తీరిన పురుగు మందులను అధికారులు గుర్తించడంతో, షాపు ఇద్దరు యజమానులపై కేసు నమోదు చేసి విచారించగా వీరు ఇచ్చిన సమాచారం మేరకు కరీంనగర్ జిల్లాకు చెందిన యాలం సదాశివ రెడ్డి గత ఇరువై సంవత్సరాలుగా వివిధ పురుగు మందుల కంపెనీల్లో సెల్స్ ఆఫీసర్ గా పనిచేసాడు. ఈ అనుభవంతో నిందితుడు సదాశివ రెడ్డి ప్రభుత్వ అనుమతులతో పురుగు మందులు విక్రయిస్తున్న డీలర్లు, దుకాణాల్లో గడువు తీరిన పురుగు మందులకు కంపెనీలకు తిరిగి పంపిస్తానని నమ్మబలికి తక్కువ ధరలకు పురుగు మందులను కొనుగోలు చేసి వాటిని తిరిగి కంపెనీలకు పంపకుండా, వాటిని తన నమ్మకస్తులైన మిగితా నిందితుల ద్వారా తెలంగాణలోని వరంగల్, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు నిందితుడు సదాశివ రెడ్డి గడువు తీరిన పురుగు మందులను ప్రస్తుతం అరెస్టు చేసిన మిగితా ఐదుగురు నిందితులకు సరఫరా చేసేవాడు. నిందితుడు సదాశివ రెడ్డి ఇంటి నుండి పోలీసులు 24 లక్షల రూపాయల విలువగల గడువు తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకున్నారు.

### నకిలీ పురుగు మందుల విక్రయాలు..

నర్సంపేట ప్రాంతంలో నకిలీ పురుగు మందుల విక్రయాలు జరుగుతున్నట్లుగా పోలీసులకు పక్కా సమాచారం రావడంతో పోలీసులు వ్యవసాయ అధికారుల కలిసి మహేశ్వం గ్రామంలోని తండాలో నివాసం వుంటున్న నిందితుడు భుక్యా మాత్రు రాథోడ్ ఇంటిపై పోలీసులు దాడులు జరపగా, ఈ దాడిలో అధికారులకు విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులు ఎలాంటి ముందస్తు ప్రభుత్వ అనుమతులు లేకుండా తన ఇంటిని పురుగుల మందులు తయారీ కేంద్రంగా మార్చివేయడంతో నర్సంపేట, పోలీసులు కేసు నమోదు చేసి విచారించగా నిందితుడు నకిలీ పురుగు మందుల తయారీ భాగంగా పెద్ద, పెద్ద డమ్ముల్లో రసాయాలు, పౌడర్లు మిశ్రమాల ద్రావణాన్ని కలిపి వాటిని లీటర్, ఆర లీటర్ డబ్బాల్లో నింపి వాటిపై వివిధ కంపెనీల పేర్లతో ఎవరికి అనుమానం రాకుండా ఆకర్షణీయమైన లేబుళ్ళను అతికించి రైతులకు విక్రయించేవాడని, ఈ నకిలీ పురుగు మందులు తయారీకి అవసరమయిన ముడి సరుకును హైదరాబాద్‌లో కోనుగోలు చేస్తున్నట్లుగా నిందితుడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, ఈ సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు, వ్యవసాయ అధికారులు హైదరాబాద్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా నకిలీ పురుగు మందులతో పాటు బయో ఉతదకాలు తయారీ చేస్తున్న మల్టీకెమ్ ఆగ్రో ఇండస్ట్రీపై దాడులు నిర్వహించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసారు వారి నుండి సూమారు 26 లక్షల 50 వ వేల రూపాయల విలువగల నకిలీ పురుగు మందులతో పాటు ఇతర సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరో సంఘటనలో పోలీసులు చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న మరో నిందితుడు హనుమాండ్ల భాస్కర్ అరెస్టు చేసి విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్లోని కుంట్లూరు గ్రామం, అబ్దుల్లాపూరమెట్‌లో బయో ఉత్పాదాకాలు తయారీ ముసుగులో నకిలీ పురుగు మందుల విక్రయిస్తున్న శ్రీలక్ష్మీ బయోటెక్ కంపెనీపై వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు జరిపి కంపెనీ యజమాని మాడితటి శేఖర్ రెడ్డి పోలీసులు అదుపులోకి తీసుకోని మూడు లక్షల 50 వేల విలువైన నకిలీ పురుగు మందులతో తయారీకి వినియోగించే సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే వరంగల్ జిల్లా ఐనవోలు మండలం, నందనం గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గలైఫోసటే అనే గడ్డి మందును విక్రయిస్తున్నట్లుగా పోలీసులకు అందిన సమాచారం మేరకు పోలీసులు, వ్యవసాయ అధికారులు నందన గ్రామంలోని శ్రీ సోమేశ్వర ఎరువులు, పురుగు మందుల విక్రయ దుకాణంపై దాడులు నిర్వహించి సుమారు మూడు లక్షల 53 వేల రూపాయల విలువైన నిషేధిత గలైఫోసటే గడ్డి మందును స్వాధీనం చేసుకోవడంతో పాటు షాపు నిర్వహకులైన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసి కేసునమోదు చేయడం జరిగింది. రైతులను మోసం చేస్తు నకిలీ, గడువు తీరిన పురుగు మందుల విక్రయాలకు పాల్పడుతున్న కేటుగాళ్ళను. పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి లు మధుసూదన్, జితేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ రావు, అల్లం రాంబాబు, బాబూలాల్, పవన్ కుమార్, పెండ్యాల దేవేందర్, ఎస్ఐ లు నరసింహరావు, వంశీకష్ణ, శరత్ కుమార్, లవన్ కుమార్, నిస్సార్ పాషా, ఏఏఓ సల్మాన్ పాషా, టాస్క్ ఫోర్స్ హెడాకానిస్టేబుళ్ళు అశోక్, స్వర్ణలత, కానిస్టేబుళ్ళు, శ్రీనివాస్, ప్రభాకర్, దయాసాగర్, అబ్దుల్లా, రాజేష్, కిరణ్, భిక్షపతి, రాజు, శ్యాంసుందర్, సురేష్, మహబూబ్ పాషా, కరుణాకర్, శ్రీధర్, సతీష్, రమేష్, నరేష్, నవీన్ కుమార్, శ్రీనివాస్, గౌతం, శ్రావణ్ కుమార్, నాగరాజులను పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ మీడియా సమావేశంలో ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, నర్సంపేట ఏసిపి తిరుమల్ పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిపి



కాటారం, ఆగస్ట్ 08, మనం న్యూస్ : కాటారం మండల నూతన తహసిల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అంతే నాగరాజు ను కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మండల ప్రజలు స్వేచ్ఛాయిత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో ను కోరారు. మండలంలో ఉన్న పట్టా భూముల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గహలక్ష్మి పథకంలో దరఖాస్తుదారులకు వెసులుబాటు కల్పించే విధంగా ధ్రువీకరణ పత్రాల విషయంలో నివాస స్థలాలు, కులం, ఆదాయం కోసం తగిన సమయం ఇవ్వాలని ఎంపీపీ ఎమ్మార్వోను కోరగా ఎమ్మార్వో సానుకూలంగా స్పందించినట్లు ఎంపిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం కొమురయ్య, సడవలి తదితరులు పాల్గొన్నారు.

## వెండి వస్తువులు, ఆభరణాలపై హాల్ మార్కింగ్ తప్పనిసరి చేయాలి

- డాక్టర్ పల్లెపాడు దామోదర్



వరంగల్, ఆగస్ట్ 08. మనం న్యూస్ : వెండి వస్తువులు, ఆభరణాలపై హాల్ మార్కింగ్ తప్పనిసరి చేయాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం చెన్నైలోని సౌత్ రీజియన్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ యుఎస్‌పి యాదవ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దక్షిణాది రాష్ట్రాలు ముఖ్యంగా ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలలో అమ్మకం జరుగుతున్న వెండి ఆభరణాలలో హానికరమైన కాడ్మియంతో కలిపి ఆభరణాలు తయారవుతున్నాయని, మహిళలు తప్పనిసరిగా కాళ్లకు వెండి మెట్టెలు, వెండి పట్టీలు, భోజనానికి వెండి ప్లేట్లు, గ్లాసులు వాడకం చేస్తుంటారని, కాలేజీ ఆడపిల్లలు కూడా వెండితో కూడిన ఆభరణాలు ధరిస్తున్నారని తెలిపారు. అయితే ఇవేవీ అలంకరణ కోసం మాత్రమే కాదని, మహిళలు, చిన్న పిల్లలు, అమ్మాయిలు వినియోగదారులందరి ఆరోగ్య రీత్యా వెండి ఆభరణాలు, వస్తువుల వాడకం జరుగుతున్నదని వెండి ఆభరణాలు, వస్తువుల వాడకంలో కాడ్మియం అవశేషాలు శరీరంలోకి ప్రవేశించి తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, డాక్టర్ పలెపాడు దామోదర్ తోపాటు సౌత్ కమిటీ ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, బిఐఎస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ యుఎస్‌పి యాదవ్ తెలియజేసారు. కావున వెండి ఆభరణాలలో కాడ్మియం తోపాటు ఇతర హానికరమైన మెటల్స్ వాడకుండా ఉండటానికి గాను, వెండి ఆభరణాలను హాల్ మార్కింగ్ తప్పనిసరి పరిధిలోకి తేవాలని విన్నవించారు. అలాగే హైదరాబాద్ తోపాటు అయిదు రాష్ట్రాల రాజధానులలో రోజు రోజుకు పెరుగుతున్న రియల్ ఎస్టేట్ రంగంలో భవనాల నాణ్యతపై నేషనల్ బిల్డింగ్ కోడ్ పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సమితి సభ్యులు ఎకె ప్రకాష్, సామ్యుల్, జె విష్ణు ప్రకాష్ పాల్గొన్నారు.

## 34 వ రోజు చేరిన గ్రామపంచాయతీ దీక్షలు



స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 08. మనం న్యూస్ : జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలో ఎంపిడిఓ ఆఫీస్ ముందు గ్రామ పంచాయతీ సిబ్బంది 34 వ రోజు సమ్మె కొనసాగుతున్నది. ఈ సందర్భంగా మండలకుశాధికారి రావుల జగన్నాథం మాట్లాడుతూ 34 రోజులుగా సమ్మె చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీసం గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోవడంలేదని వారు తీవ్రంగా విమర్శించారు. ఇటువంటి ఆర్టీసీ కార్మికులు విద్యుత్తు ఉద్యోగులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఏఎన్ఎం లు, వీఆర్ఏ లు, రెవెన్యూ సిబ్బంది, జర్నలిస్టులు ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్నాయి తప్ప అనుకూలంగా ఏ ఒక్కరూ లేరని వారన్నారు. మంగళవారం నాటికి 34 వ రోజు సమ్మె చేస్తున్న కనీసం మంత్రులు, ఎమ్మెల్యేలు మొన్న జరిగిన శాసనసభలో ఒక్కరు కూడా మాట్లాడలేదని అంటే గ్రామపంచాయతీల కార్మికులను ఏవిధంగా చూస్తున్నారో అర్థమవుతుందని అన్నారు. మన జిల్లాకు చెందిన మంత్రి దయాకర్ రావు గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో వెంటనే ఆయన మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

## గృహలక్ష్మి దరఖాస్తును పొడిగించాలి : బిఎస్పీ



కాటారం, ఆగస్టు 08. మనం న్యూస్ : గృహలక్ష్మి దరఖాస్తు గడువును ఈనెల చివరి వరకు పొడిగించాలని బిఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు మంగళవారం డిమాండ్ చేశారు. సొంత ఇల్లులేని నిరుపేద ప్రజలు సమాజంలో గౌరవంగా జీవించుటకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన గృహలక్ష్మి పథకం గడువును ఈనెల చివరి వరకు పురగించాలని అన్నారు. కోట్లాది రూపాయల విలువచేసే భూముల క్రమబద్ధీకరణకు పలుమార్లు పొడిగించిన ప్రభుత్వం, రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే మద్యం దుకాణాల గడువును పొడిగించిన ప్రభుత్వం, గూడులేని పేదల నుండి దరఖాస్తు చేసుకోవడానికి కేవలం మూడు రోజుల సమయం ఇవ్వడం విడ్డూరంగా ఉందని దుయపడ్డారు.

## భూపాలపల్లి జిల్లాలో జాబ్ మేళా

- నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వ ఉపాధి కార్యాలయ అధికారిని ఆరూరి శ్యామల

టేకుమట్ల, ఆగస్ట్ 08, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గల భూపాలపల్లి ఉపాధి కార్యాలయ అధికారిని ఆరూరి శ్యామల పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఆమె మాట్లాడుతూ శ్రీ సాయి అగ్రిటెక్ టెక్నాలజీస్ కంపెనీ ఆధ్వర్యంలో 25 ఉద్యోగాల నియామకం కొరకు నెలకు పదివేల రూపాయలు వేతనంతో 21 సంవత్సరం నిండిన డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల 11 వ తారీఖు ప్రభుత్వ ఉపాధి కార్యాలయం నందు ఆసక్తి కలిగిన యువతీ యువకులు నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గృహలక్ష్మికి అప్లై చేసుకోండి



పరిగి, ఆగస్టు 8, మనం న్యూస్: సొంత ఇంటి కలను ప్రభుత్వం నెరవేర్చనుందని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ రెడ్డి తెలిపారు పరిగి పట్టణం లో వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నవారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గృహలక్ష్మి దరఖాస్తు చేసుకోగలరు మున్సిపాలిటీకి సంబంధించిన వారు స్థానిక మున్సిపల్ ఆఫీసులో గృహలక్ష్మి కి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు గ్రామాల మున్సిపాలిటీలకు సంబంధించిన ప్రజాప్రతి నిదులు దగ్గరుండి ప్రజలకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

## కానిస్టేబుల్ మృతి



పరిగి, ఆగస్టు 8, మనం న్యూస్: పరిగి మండలము గ్రామము నారాయణపూర్ కు చెందిన కానిస్టేబుల్ యాదయ్య హైదరాబాద్ మాదాపూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ యాదయ్య ఇంట్లోహఠాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందారు స్థానికులు అతన్ని ప్రథమ చికిత్స చేసి హాస్పిటల్కు తరలించే ప్రయత్నం చేశారు ఆ లోపే యాదయ్య మృతి చెందినట్లు తోటి ఉద్యోగులు తెలిపారు ఈ ఘటనపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

## బహుజన బలగం బలాన్ని నిరూపిస్తాం

- బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జీ నర్మదకిష్టప్ప



కోడంగల్, ఆగష్టు 8, మనం న్యూస్:కోడంగల్ మండలం లోని టే కులకోడ్ గ్రామంలో బిఎస్పి గ్రామ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన గ్రామకమిటీ అధ్యక్షుడిగా లక్ష్మణ్, ఉపాధ్యక్షుడుగా మల్కప్ప, ప్రధాన కార్యదర్శి గారాములు, కార్యదర్శి గా ఎం. రాజు లతోపాటు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు. ఈసందర్భంగా హాజరైన ఆమె మాట్లాడుతూ, బిఎస్పి చీఫ్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో రాష్ట్రమంతటా బహుజన బలగం బలాన్ని నిరూపిస్తామన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మరియు కోడంగల్ లో బిఎస్పి నీలి రంగు జెండా ఎగరడం ఖాయన్నారు. బహుజనులకు అధికారమే లక్ష్యంగా పనిచేసి, బహుజనుల చేతికి పాలక పగ్గాలు అందించేందుకు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కృషిచేస్తున్నారనీ, గుర్తుచేశారు.

## మంత్రి తలసానిని కలిసిన కోడంగల్ యాదవ సోదరులు



కోడంగల్, ఆగష్టు 8, మనం న్యూస్: కోడంగల్ నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు మంగళవారం రోజు ఎమ్మెల్యే పట్నంన రేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను హైదరాబాద్లో కలిశారు. కోడంగల్ నియోజకవర్గంలో కోటిరూపాయల నిధులతో యాదవభవనం నిర్మించాలని, కోడంగల్ మరియు కోస్గి పురపాలిక కేంద్రాల్లో చేపల మార్కెట్ నిర్వహించాలని, మంత్రి తలసానిని కోరినట్లు వారు తెలిపారు. రెండో విడత గొర్రెపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని త్వరగా చేపట్టాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో కోడంగల్ మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ ఆర. మధుసూదన్ యాదవ్, గొల్ల నర్సిములు యాదవ్, రాహుల్ యాదవ్, యాదవహక్కుల పోరాట సమితి నారాయణ పేట జిల్లా అధ్యక్షుడు గొల్ల నర్సి ములు యాదవ్, నందిపాడు వెంకటేష్, వెంకటయ్య, రామకృష్ణ, శ్రీనివాస్, దస్తప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ఫలితాల్లో ప్రతిభ చాటిన పేదింటి కుసుమాలు



కోడంగల్, ఆగష్టు 8, మనం న్యూస్: ఆదివారం రోజు విడుదల చేసిన తెలంగాణ పోలీసు రిక్రూట్ మెంట్ ఫలితాల్లో కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి ఆరుగురు పేదింటి యువతి యువకులు ఎస్సై లు ప్రతిభ కనబరిచారు. బొంరాస్ పేట్ మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన ఊదరి బందయ్య (ఎస్సై), దుద్యాల మండల కేంద్రానికి చెందిన అంబుదాస్ (ఆర్ ఎస్సై,) కోడంగల్ మండలం పాతకోడంగల్ గ్రా మానికి చెందిన గొల్ల అశోక్ (ఏఆర్ ఎస్సై), రావుల పల్లి గ్రామానికి చెందిన మహేష్ (సివిల్ ఎస్సై), దౌల్తాబాద్ మండలం బాలంపేట గ్రామానికి చెందిన శ్వేత (ఆర్ ఎస్సై), అంతారం గ్రామానికి చెందిన రక్షిత రెడ్డి (ఎస్సై)లు ఎంపికయ్యారు.మారుమూల గ్రామాలకు చెం దిన వీరు పట్టుదలతో చదువుకుని, పోటీపరీక్షల్లో ప్రతిభ చాటడం పట్ల నియోజకవర్గ పరిదిలోని ఆయా గ్రామాల మిత్రులు, విద్యా వంతులు పలువురు వీరిని అభినందిస్తున్నారు.రైతు కుటుంబాలకు చెందిన వీరు ఎస్సైలుగా ఎంపికవ్వడం కోడంగల్ ప్రాంతానికి గర్వ కారణం అంటున్నారు పలువురు.

# ఆరోగ్యకరమైన చర్చ జరగడం సంతోషకరం

- వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

వికారాబాద్ ఆగస్టు 8 మనం న్యూస్: వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి సహకరిస్తూ, సమస్యల పరిష్కారానికై ఆరోగ్యకరమైన చర్చకు సహకరించిన కౌన్సిల్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు చైర్ పర్సన్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టిన అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని చైర్ పర్సన్ వెల్లడించారు. వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా 38 అంశాలతో కూడిన ఎజెండాతో పాటు, 5 అంశాల టేబుల్ ఎజెండాలు చైర్ పర్సన్ ప్రవేశపెట్టగా, 3 అంశాలను పరిశీలనలో ఉంచగా, మిగతా అంశాలన్నిటిని కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. పెండింగ్లో ఉంచిన అంశాలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే ఆమోదం తెలపడం జరుగుతుందన్న చైర్ పర్సన్ , పాలకవర్గానికి తెలియకుండా కౌన్సిల్లో తీర్మానం లేకుండా ఒక్క రూపాయి కూడా నిధుల దుర్వినియోగం జరగకూడదని మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. ఏజెండాలో ప్రధానంగా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1 కోటి 48 లక్షలు వివిధ వార్డుల అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగింది. అలాగే శివారెడ్డి పేట్ చెరువు మంచినీటి సరఫరా మరమ్మతుల నిమిత్తం రూ.20 లక్షలు, వివిధ వార్డులలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు ఇతర ఎలక్ట్రికల్ వర్క్స్ నిమిత్తం రూ.17 లక్షల 79 వేలు, జర్నలిస్టు కాలనీలో ఎలక్ట్రికల్ లైన్ నిమిత్తం రూ.7 లక్షల 65 వేలు, వినాయక నిమజ్జనం కోసం రూ.4 లక్షలు, రాబోయే దసరా ఉత్సవాల ఏర్పాటు కోసం వివిధ వార్డులలో జరగబోయే ఏర్పాట్లు నిమిత్తం రూ.12 లక్షలు, వీటితోపాటు పారిశుద్ధ్య వాహనాల రిపేర్లు, వివిధ వార్డులో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు కేటాయించడం జరిగిందని చైర్ పర్సన్ మంజుల రమేష్ వెల్లడించారు. ఇదిలాఉంటే ఈరోజు చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ సభను నడిపించిన తీరును పలువురు కౌన్సిల్ సభ్యులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.







# తిరుపతిలో మహాలక్ష్మి మహాయాగం

- పాల్గొన్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సతీమణి
- మార్వాడి సమాజం ఆధ్వర్యంలో నిర్వహణ





తాండూరు, ఆగస్టు 8 మనం న్యూస్ : తిరుపతిలో శ్రీ మహాలక్ష్మి మహాయాగం వైభవంగా జరిగింది. మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో రాజస్థాన్ ఝులారియా పీఠాధిపతి ఘన్ శ్యామచార్యజీ మహారాజ్ నేతృత్వంలో ఈ యాగం నిర్వహించారు.ప్రపంచ శాంతి, మానవాళి సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఈ యాగంలో మంగళవారం మార్వాడి సమాజ్ ఆహ్వానం మేరకు తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తీ రెడితో కలిసి పాల్గొన్నారు. వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఘన్ శ్యామచార్యజీ మహారాజ్ ఆశీర్వాదం తీసుకున్నారు. అదేవిధంగా వేద పండితులు ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లోకకళ్యాణం కోసం పెద్ద ఎత్తున యాగం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా, తాండూరు మార్వాడి సమాజం సభ్యులు కూడా పాల్గొన్నారు.

## మంజుల రాథోడ్‌ను ఘనంగా సన్మానించిన శాంతి భాయ్, రాముునాయక్





బషీరాబాద్, ఆగస్టు 8, మనం న్యూస్: బషీరాబాద్ మండలంలో జీవన్గి గ్రామానికి చెందిన లక్ష్మణ్ సోనీ బాయ్ దంపతుల కూతురు జీవన్గి ఆణిముత్యం మంజుల రాథోడ్ ను మంగళవారం రోజు మార్కెట్ కమిటీ కార్యాలయం నందు చైర్మన్ శాంతి భాయ్ సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు పటేల్ మాజీ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాము నాయక్ ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ ఎంపీటీసీ రేఖ పవన్ ఠాకూర్ మాజీ సర్పంచ్ జయమ్మ మాజీ ఎంపిటిసి నరేష్ చౌహన్ ఘనంగా పూలమాల శాలువాతో సన్మానించారు ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో గిరి పుత్రిక మంజుల రాథోడ్ ఎస్సై ఫలితాల్లో అర్హత సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు ఇదే స్పూర్తితో బషీరాబాద్ మండలంలో యువతి యువకులు మంచిగా చదువుకొని మన మండలికి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి సర్పంచ్ శివకుమార్ పవన్ ఠాకూర్ సాయిలు గౌడ్ సునీల్ ప్రసాద్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా ఎంపికైన మంజుల రాథోడ్‌కు సన్మానం

- ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్



బషీరాబాద్, ఆగస్టు 8, మనం న్యూస్: నూతనంగా ఎస్సై పరీక్ష ఫలితాల్లో అర్హత సాధించిన జీవన్గి గ్రామానికి చెందిన రాథోడ్ లక్ష్మణ్ సోనీ బై దంపతుల కూతురు మంజుల రాథోడ్ ను ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ మంగళవారం రోజు వారి నివాసం యందు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది ఈ సందర్భంలో మంజుల రాథోడ్ మాట్లాడుతూ కానిస్టేబుల్ స్థాయి నుంచి హెడ్ కానిస్టేబుల్ ప్రమోషన్ తో నూతనంగా తెలంగాణ ప్రభుత్వం ఎస్సై నోటిఫికేషన్ రావడంతో వాటిలో ఈవెంట్స్ సాధించి చివరకు మెయిన్ పరీక్షలో అర్హత సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది మా పై అధికారుల సూచనలతో సలహాలు తీసుకొని ఈ అర్హత సాధించానని పే ర్కొన్నారు నన్ను ఇంత ఘనంగా సన్మానించిన ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈ సందర్భంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ కష్టపడి బీద కుటుంబం నుంచి చదువుకొని ఎస్సైగా అర్హత సాధించినందుకు మా మండలం నుంచి చాలా సంతోషిస్తున్నామని అన్నారు ఇంకా యువత మన మండల్‌కు మంచి పేరు తీసుకొని ఉన్నత స్థాయిలో చదువుకొని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బన్సీ శ్రావణ్ కుమార్ హనుమంతు రవికుమార్ వారి కుటుంబ సభ్యులు అర్జున్ విటల్ హన్య పాల్గొన్నారు.

## ఇళ్లు లేని పేదలకు వరం!

- గృహలక్ష్మికి దరఖాస్తులు చేసుకోండి
- మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీపా నర్సింలు



తాండూరు, ఆగస్టు 8, మనం న్యూస్: తెలంగాణ ప్రభు త్వం ప్ర కటించిన ఇళ్లు లే ని పేదలకు గృహలక్ష్మి పథకం వ రం లాంటిదని వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీపా నర్సింలు అన్నారు. మంగళవారం ఆమె ఓ ప్రకటనలో మాట్లాడుతూ అర్హులైన పేదలు గృహలక్ష్మీ పథ కాని కి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. సొంతంగా స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోవాలన్న పేదల కలలను నిజం చేసేందు కు సీఎం కేసీఆర్ గృహలక్ష్మీ పథకాన్ని అమలు చేయాలని నిర్ణ యించిందన్నారు. ఈ పథకంలో భాగంగా సొంతింటి నిర్మాణా నికి రూ. 3లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని అన్నారు. పూ ర్తిగా ఇళ్లు లేని పేదలు, గుడిసెలలో జీవనం సాగించే వారు, ఇ ళ్లు కూలిపోయిన వారు, అద్దె ఇంట్లో ఉండేవారు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తాండూరు పట్టణంలోని అర్హులై న లబ్దిదారులు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా కేటా యించిన కేంద్రంలో దరఖాస్తులను సమర్పించాలని అన్నారు. పేదలకు వరంలాంటి ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# యోగాతో ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరుగుతుంది

- తిరునగరి నరసింహం



ఎల్బీనగర్, ఆగస్టు 8, (మనం న్యూస్): యోగాతో ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరుగుతుందని విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు తిరునగరి నరసింహము అన్నారు. మంగళవారం సరూర్నగర్ లోని విక్టోరియా మెమోరియల్ హోమ్ రెసిడెన్షియల్ స్కూల్లో విజయ ప్రతాప్ మహారాజ్ ఆధ్వర్యంలో తిరునగరి నరసింహం సమగ్ర వ్యక్తిత్వ వికాస యోగ శిక్షణను విద్యార్థిని, విద్యార్థులకు నేర్పించడం జరిగింది. అయన మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాస యోగ శిక్షణలో భాగంగా సుమారుగా 500 మంది విద్యార్థినులు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరగడానికి అవసరమైన ఆసనాలు, ప్రాణాయామాలు, ముద్రలు, సంగీతంతో సమన్వయం చేయబడిన ఆనంద తాండవం, (శరీరంలో అణువు అణువుకు పుష్కలంగా రక్తాన్ని ,ప్రాణ శకిని సరఫరా చేసే నాట్య యోగం లయ యోగం) ధ్యాన శిక్షణ ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి ప్రభుదాసు, సూపరింటెండెంట్ లక్ష్మీ పార్వతి, వైస్ ప్రిన్సిపాల్ లు మాధురి, స్వప్న ఉపాధ్యాయులు , సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సురేందర్ పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- బీజేవైయం ప్రధాన కార్యదర్శి సతీష్ పటేల్



పాపన్నపేట, ఆగస్టు 08, మనం న్యూస్ః రాబోయే ఎన్నికల్లో బీజేపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్దులై పని చేయాలని జిల్లా బీజేవైయం ప్రధాన కార్యదర్శి సతీష్ పటేల్ పిలుపునిచ్చారు. మంగ ళవారం పాపన్నపేటలో బీజేపి పార్టీ కార్యాలయంలో మండల ప్రధానకా ర్యదర్శి వడ్ల బిక్షపతి చారి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల, గ్రామ బూత్ అధ్యక్షుల సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడా రు. వచ్చే ఎన్నికల్లో నియోజవకవర్గంలో, రాష్ట్రంలో బీజేపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. నేడు బిఆర్ఎస్ అవలంబి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికునిలా ప్ర జల్లోకి కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి మండల సీ నియర్ నాయకులు సుధాకర్, నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, తలారి దుర్గ య్య, మండల ఉపాధ్యక్షులు ఉప్పరి సాయిబాబా, బాగేష్, శంకర్ గౌడ్, సంగమేష్, సాయిలు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పి నిధులతో రాంపూర్ ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య దూరం

కోటపల్లి, ఆగస్టు 8, మనం న్యూస్ : మండలంలోని రాంపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని గత కొన్ని రోజులు క్రితం జెడ్పి చైర్మన్ సునీత మహేందర్ రెడ్డిని స్థానిక ఎంపీపీ శ్రీనివాసరెడ్డి సర్పంచ్ అనిత రెడ్డిలు కాలువగా స్పందించిన జడ్పీ చైర్పర్సన్ కాలనీలో నీటి సమస్య తీర్చేందుకు బోర్వెలను అనుమతించారు ఈ సందర్భంగా మంగళవారం ఎస్సీ కాలనీ లో బోర్వెల్ ను వేయించడంతో నేటి సమస్య తీరింది ఈ సందర్భంగా కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ జడ్పీ చైర్ పర్సన్ మా సమస్యను వినంగని వెంటనే స్పందించి నీటి సమస్య తీర్చినందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బలవంతు, ఏఎంసీ మాజీ చైర్మన్ మైబుల్లి కోటిపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న మంత్రి

సూర్యాపేట ఆగస్టు 08 మనం ప్రతినిధిః నియోజకవర్గ ప్రజల సమస్యలను స్వయంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో బాధితులను కలిసి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు తమకు ఇండ్ల నిర్మాణం పెన్షన్, భూ సమస్యలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని మంత్రిని వేడుకున్నారు. ఇందులో కొన్ని సమస్యల పరిష్కారం కోసం మార్గం వెతుకూతు, మరికొన్నింటిని వెంటనే పరిష్కరించాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.

## బిఆర్ఎస్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తెలంగాణ రియాజ్ మాతృమూర్తి సౌరభి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం రియాజ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి చెందిన సౌరభి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు కడారి సతీష్‌యాదవ్, గంగలింగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసి ఉద్యోగులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడంలో కీలక భూమిక పోషించిన మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని మంగళవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆర్టీసి ఉద్యోగులు పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు బె జవాడ సీతారాములు, నర్సయ్య, సైదులు, వెంటయ్య, వీరయ్య, యాసుబ్, జానీ, టివిరావు, శ్రీధర్, రేణుకా, సైదులు, జానయ్య, శ్రీనివాస్‌రెడ్డి,అంజి, నాగరాజు, ఉపేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



గరిడేపల్లి,ఆగస్టు8,మనంన్యూస్ః మండల పరిధిలోని పొగుగోడు గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పించి ఏ సమస్యలు లేకుండా చేస్తామని సర్పంచ్ జోగు సరోజిని అన్నారు. మంగళవారం ఎంజీఎన్ఆర్ఈజీఏ ద్వార మంజూరైన రూ. 50లక్షల రూపాయలతో గ్రామంలోని అబ్దుల్‌కలాం కాలనీలో సీసీడ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జానీ పకీర తదితరులు పాల్గొన్నారు.

## విప్లవోద్యమ గాయకుడు ప్రజాయుద్ధనౌక గద్దర్‌కు నివాళులు



హుజూర్‌నగర్, ఆగస్టు 8, మనం న్యూస్ : ప్రఖ్యాత విప్లవోద్యమ గాయకుడు ప్రజాయుద్ధనౌక గద్దర్ అకాల మరణం ప్రజాఉద్యమాలకు తీరనలి లోటుని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఏఐవైఎఫ్ మండల గ్రామకమిటీ ఆధ్వర్యంలో మహనీయుడు వాగ్గేకారుడు ప్రజల గొంతుక విప్లవోద్యమ నాయకుడు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గసభ్యులు కడియాల అప్పయ్య, ఏఐవైఎఫ్ మండల కన్వీనర్ పంగ సైదులు, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎస్‌కే. హలీం, ఏఐవైఎఫ్ నాయకులు పుల్లయ్య, సైదయ్య, ప్రసాద్, లింగరాజు, సతీష్, నవీన్, మదార్‌సాహెబ్, వేణు, మహేష్, సతీష్, నరేష్, ఉస్మాన్, మధు, తరుణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ఆరోగ్య అవగాహన శిబిరం



హుజూర్‌నగర్,ఆగస్టు8,మనంన్యూస్ః సీజనల్ వ్యాధుల పట్ల మండల వ్యాప్తంగా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి డా.సన తెలిపారు. మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కండ్ల కలక వ్యాప్తి చెందుతున్నందున ప్రజలు తమ చేతులను తరచూ శానిటైజర్ లేదా, సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, చేతులను కంటి తాకకుండా జాగ్రత్త వహించాలన్నారు. దోమల వలన డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా వంటి వ్యాధులు సంభవిస్తాయని కావున ప్రజలు ఇంటి ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించేందుకు గ్రామాలలో అంగన్వాడీ, మెప్మాసిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మ, నూర్జహాన్ బేగం, ప్రభాకర్, రామకృష్ణ, శ్రీనివాస్, సిబ్బంది, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మశాలి రాజకీయ యుద్ధబేరి మహాసభను విజయవంతం చేయాలి



హుజూర్‌నగర్,ఆగస్టు8,మనంన్యూస్ః పద్మశాలి రాజ్యాధికర సాధన కోసం ఈ నెల 13న కోరుట్లలో రాజకీయలకు అతీతంగా నిర్వహించే పద్మశాలి రాజకీయ యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం హుజూర్‌నగర్ పద్మశాలి కళ్యాణ మండపంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం మార్కండేయ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... పద్మశాలీలను ఓట్లవేసే యంత్రాలుగా ఉపయోగించుకుని అధికారంలోకి రాగానే తమను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు తమకు 10ఎమ్మెల్యే, 2ఎంపీ, 2ఎమ్మెల్సీ, 1రాజ్యసభ ఎంపీ సీట్లు కేటాయించాలని, పద్మశాలీలకు డిక్లరేషన్ ప్రకటించాలని, పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు తమకు ప్రాధాన్యత కల్పించాలని, తమకు కూడా పద్మశాలీ బంద్ ప్రవేశపెట్టి రూ. 10లక్షలు ఇచ్చి బీద చేనేత కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికులకే కాకుండా పద్మశాలీలోని ప్రతి బీదవారికి కూడా పథకాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని, రంగులను నులును 100శాతం సబ్సిడీతో ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కూడా తాము ముందుండి పోరాడామన్నారు. ఈనెల 13న జరిగే రాజకీయ యుద్ధబేరి బహిరంగసభకు ప్రతి పద్మశాలి ఇంటికి ఒకళ్ళు చొప్పున భారీ సంఖ్యలో పద్మశాలీలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చలమల్ల నర్సింహ, హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షులు పులిపాటి నర్సింహరావు, మాజీ అధ్యక్షులు చిన్నం విరమల్లు, జిల్లా ఉపాధ్యక్షులు ముశం నర్సింహ, వివిధ మండలాల అధ్యక్షులు పిల్లలమర్రి పుల్లారావు, శ్రీరాముల, సీతారాములు, సామలయ్య, సంఘ నాయకులు ఎలగందుల సుదర్శన్, యుగేందర్, నగేష్, రామారావు, సాయికుమార్, గిరి, యుగేందర్, సీతారాములు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన అధికార పార్టీ నాయకులు

సూర్యాపేట టౌన్ ఆగస్టు 08 మనం న్యూస్ః స్టడీ సెంటర్ కోసం కేటాయించిన 21 గుంటల ప్రభుత్వ భూమిని అధికార పార్టీకి చెందిన నాయకులే కబ్జా చేసినట్లు వార్డు పర్యటనలో తెలిసిందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక 42 వ వార్డులో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ......పట్టణంలో, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ భూములను దొరికాడికి నాయకులు దోచుకుంటున్నారని, స్టడీ సర్కిల్ కోసం కేటాయించిన భూమిని తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రజోపయోగకరమైన కార్యలయం, పార్క్‌కు ఏర్పాటు చేయాలన్నారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి రూ. 7వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాడాని గొప్పలు చెప్పుకుంటున్నాడని, ఎక్కడి పనులు అక్కడే మరుగున పడిపోయాయని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శించారు. అభివృద్ధి మొత్తం అవినీతి మయమైందని వేల కోట్ల కాంట్రాక్ట్ ఒక్కరి చేతిలో ఉంచి కమీషన్లు దండుకుంటున్న మంత్రి తానేదో గొప్పలు చెప్పుకుంటు పబ్బం గడుపుతున్నాడని, రాబోయే ఎన్నికల్లో పేట ప్రజలు మంత్రిని ఇంటికి పంపించడానికి ఎదురు చూస్తున్నారని అన్నారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కడ చూసిన అధికారులు బిఆర్ఎస్ పార్టీకి తొత్తుల్లా పని చేస్తున్నారని, బదిలీ అయిన వ్యక్తులనే తన స్వార్థం కోసం స్పెషల్ జీవోలను ఇచ్చిమరి ఇక్కడకు రప్పించుకుని దండిగా డబ్బులు దండుకుంటున్నారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, ప్రజల సొమ్ముతో తానే స్వయంగా స్వంత ఖర్చుతో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జనాలను మభ్యపెడుతున్నాడని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే రావడం ఖాయమని, సర్వేలు సైతం ఇదే చెబుతున్నాయాని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దిరెడ్డి రాజా, గట్టు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, నామ ప్రవీణ్, ఫరూఖ్, శనగాని రాంబాబు, పిల్లల రమేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

సూర్యాపేట టౌన్ ఆగస్టు 08 మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు పెండింగ్‌లో పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తు మంగళవారం రాష్ట్రీయా విద్యార్థి సేన పరిషత్ కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బంటు సందీప్ మాట్లాడు తూ........ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం తాము ప్రస్తుతం చదువు తున్న కళాశాలకు వెళ్లి సంబంధిత సర్టిఫికెట్లను అడుగగా యాజమాన్యం మీ మొత్తం ఫీజును చెల్లిస్తేనే సర్టిఫికెట్లను ఇవ్వడం జరుగుతుందని చెబుతున్నారని, ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను చెల్లిస్తే వారికి ఈ పరిస్థితి ఉండేది కాదని, మద్యలోనే వారి విద్యను ఆపుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని, సూమారు రూ. 5300 కోట్లకు పైగా పెండింగ్‌లోనే విద్యార్థుల ఉపకార వేతనాలు ఉన్నాయని, ఇకనైన ప్రభుత్వం పేద విద్యారులకు చేయుతనందించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యకు 11 శాతం నిధులను కేటాయించేదని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత అది పేరుగుతుందని ఆశపడిన పేద విద్యార్థులకు తీరని నష్టం చేకూరేలా కేవలం 7 శాతం కేటాయింపులు జరుపుతుందని విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటు కోసం 1200 మంది విద్యార్థుల బలిధానాలు గొర్లకోసం, బర్లకోసం చేసుకోలేదని,నాణ్యమైన విద్య, కొలువుల కోసం ఆత్మబలిధానం చేసుకున్నారని, తక్షణమే ప్రభుత్వం విద్యార్థులకు న్యాయం చేయాలని లేకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చామకూరి మహేందర్, లావురి వాసు, ధరావత్ తరుణ్, గౌతమ్, దినేష్, మల్లేష్, శివ, నాగరాజు, సతీష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయితీ కార్మికులను రెగ్యులర్ చేయాలి



హుజూర్‌నగర్,ఆగస్టు8,మనంన్యూస్ఃగ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని జీపీ కార్మికులను తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు మంగళవారంకు 34వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న జీపీ కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొని మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామప ంచాయితీ కార్మికులపై పని భారం పెంచు తూ కనీస వేతనం అమలు చేయడం లేద న్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగు ణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరి ంచాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ కార్మికులకు 100కేజీల బియ్యం, రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అస్సాంమియా, అలవాలా కొండలు, అమరావరపు వీరరెడ్డి, మధు, క్రాంతి, శ్రీను, సైదులు, వినయ్, వెంకన్న, గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికార సాధనకై ఛలో కోరుట్ల



సూర్యాపేట టౌన్ ఆగస్టు 08 మనం న్యూస్ః పద్మశాలీలను కేవలం ఓట్ల బ్యాంకుగానే పరిగణిస్తున్నారని, అధికారంలోకి రాగానే నిర్లక్ష్యం చేస్తున్నారని పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్ అన్నారు. మంగ ళవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఛలో కోరుట్ల గోడ పత్రిక ఆవిష్కరించి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు తమకు 10 ఎమ్మెల్యే, 2 ఎంపి, రెండు ఎమ్మెల్సీ, రాజ్యసభ సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 13న కోరుట్లలో జరుగబోయే పద్మశాలి రాజకీయ యుద్ధబేరీ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు చల్లమల్ల నర్సింహ, గండూరి రమేష్, వీరయ్య, కనుకుంట్ల శారద దే వి, నగేష్, వెంకన్న, గోపాల కృష్ణ, సుదర్శన్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన ఆదర్శపాఠశాల విద్యార్థి



తిరుమలగిరి ఆగస్టు 08 మనం న్యూస్ః పట్టణంలోని అనంతారం ఆదర్శపాఠశాలలో విద్యనభ్యసించిన దొంగరి శృతి బాసరలోని ఐఐటిలో సీటు సాధించిందని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వేముల బాలారాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఈ పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటిలో సీట్లను సాధించారని గుర్తు చేశారు. విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసిస్తు ఉన్నత శిఖరాలను సాధిస్తున్నారని పేర్కొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్మికుల పట్ల సిఎం చిన్న చూపు



నడిగుడెం ఆగస్టు 08 మనం న్యూస్ః జిపి కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత నెలకు పైగా దీక్షలు చేపడుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్లుగా ఉందని మండల ప్రజా సంఘాల కన్వీనర్ బెల్లంకొండ సత్యనారాయణ విమర్శించారు. మంగళవారం గ్రామపంచాయితీ సిబ్బంది సమ్మె 34వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఒంటికాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్ని అడ్డంకులు సృష్టించిన పోలీసులు అరెస్టులతో నిర్బంధించిన వీరోచితమైన సమ్మెను కొనసాగిస్తున్న కార్మికులకు అభినందనలు తెలిపారు. దీంతోపాటుగా ప్రభుత్వం తీసుకువచ్చిన 51వ జీవోను రద్దు చేసి మల్టీపర్పస్ విధానాన్ని సైతం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సహాయ కార్యదర్శులుగా, కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని అన్నారు. 11వ పిఆర్‌సి ప్రకారం జీతాలను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, కార్మికులు నాగరాజు, వెంకన్న, కళ్యాణి, సంకుబాయి, లచ్చయ్య, వీరస్వామి, నాగభూషణం, గురువయ్య, వెంకన్న, తిరుపమ్మ, సుభానీ, కమలాకర్, బిక్షం, రాములు, నాగయ్య, ఎర్రన్న పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న ప్రైవేటు పంతుళ్లను సత్కరించాలి



తుంగతుర్తి ఆగస్టు 08 మనం న్యూస్ః రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న పంతుళ్లను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి సత్కరించాలని రాష్ట్ర ప్రైవేటు టీచర్స్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గొపగాని లింగమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## లక్ష్య సాధనలో గెలిచిన విజేతలకు అభినందనలు



నడిగుడెం ఆగస్టు 08 మనం న్యూస్ః లక్ష్య సాధనలో గెలిచిన విజేతలైన కొండ వంశీ కృష్ణ, బోళ్ల సందీప్‌రెడ్డిలను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకుసాగాలని బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన సీతారాంరెడ్డి విజయ్‌లక్ష్మిల కూమారుడు సీతారాంరెడ్డి, మండల పరిధిలోని బృంధావనపురానికి చెందిన కొండ ఉపేందర్‌నాగమణిల కూమారులు వంశీ కృష్ణ, సందీప్‌లు ఎస్సైలుగా ఉద్యోగం పొందిన సందర్భంగా వారి నివాసాలకు వెళ్లి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి ఉద్యోగం పొందిన ఇరువురికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రైతు కుటుంబాలలో పుట్టిన యువతకు కష్టపడటం కొత్తేమి కాదని, అత్యంత సునాయాసంగా లక్ష్యాన్ని సాధించే ఘనత రైతు బిడ్డలకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసిలు బాణాల కవితానాగరాజు, బొలిశెట్టి శిరిషా నాగేందర్, కొనతం ఉమాశ్రీనివాస్‌రెడ్డి, మునగాల వైస్ ఎంపిపి బుచ్చి పాపయ్య, నాగయ్య, నాయకులు, లఖియా, శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ, లింగయ్య, వంశీ, ఆలీబాబు, వెంకటేశ్వర్లు, విజయ రామారావు, రవి, ప్రవీణ్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి కెటిఆర్



వేములవాడ టౌన్, ఆగస్ట్ 8, (మనం న్యూస్): వేములవాడ పట్టణంలో మంగళవారం ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రమేష్ బాబు, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవిలతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మొదట వేములవాడ పట్టణంలోని నంది కమాన్ జంక్షన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం చింతలతండా గ్రామపంచాయతీలో 42 డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. జిల్లా దవాఖానలో డయాలసిస్ సెంటర్, డీఈఐసీ సెంటర్, మాతృసేవా కేంద్రాలను, హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన బయోగ్యాస్ ప్లాంటును ప్రారంభించారు. మూలవాగు బండ్ పార్క్, మహాలక్ష్మి అమ్మవారి ఆలయం సమీపంలో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని, మూల వాగు వద్ద అత్యాధునిక హంగులతో ఏర్పాటుచేసిన వాకింగ్ ట్రాక్ను, శ్యామకుంట జంక్షన్ వద్ద కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించారు. ఆ వెంటనే గుడి చెరువు అభివృద్ధి పనులకు, బద్ది పోచమ్మ ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. భక్తుల సౌకర్యార్థం 100 గదుల కాంప్లెక్స్ నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ వేములవాడ రాజన్న ఆలయ గుడి చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను బతుకమ్మ పండుగలోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, మూడు షిఫ్టలలో మిషన్ మోడ్‌లో పనులు చేపట్టాలన్నారు. వేముల వాడ ఏరియా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందేలా ప్రజా ప్రతినిదులు పర్యవేక్షణ చేయాలన్నారు. పెండింగ్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పవర్ లూం, టెక్స్ టైల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా అదనపు కలెక్టర్‌లు బి.సత్య ప్రసాద్, ఎన్.ఖీమ్యా నాయక్, ఆర్డీఓ మధుసూదన్, ఆలయ కార్యనిర్వణాధికారి కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో సైబర్ క్రైమ్,షీటీంపై అవగాహన సదస్సు

- పెద్దపల్లి ఎస్సై మహేందర్






పెద్దపల్లి, ఆగష్టు 08, (మనంప్రతినిధి): జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ, ఫీజీ కళాశాలలో సైబర్ క్రైమ్, షీటీంపై విద్యార్థులకు పెద్దపల్లి ఎస్సై మహేందర్‌యాదవ్ మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేటి యువత చాలా మంది మొబైల్ ఫోన్ వాడుతున్నారిని, ఫెస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్, ఇంస్ట్రాగ్రామ్ ద్వారా వివిధ మెసేజ్ చాటింగ్, ఫోటోస్ షేర్ చేయడం జరుగుతుందని, వీటిని ఆసరాగా చేసుకొని అనేకమంది సైబర్ నేరగాళ్ల పోటోస్ మార్ఫింగ్ చేయడం జరుగుతుందని వివరించారు. అలాగే మహిళలను ఫ్రెండ్‌షిప్ పేరుతో మోసం చేయడం, వేదించడం ఎలా మోసాలకు పాల్పడుతున్నారో విద్యార్థులకు వివరించారు. వాటి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వాటి బారిన పడినప్పుడు మమ్మల్ని సంప్రదించాలని, సైబర్ క్రైమ్ 100డయల్ చేయాలని తెలిపారు. షీటీం ఇంచార్జి శ్రీలత మాట్లాడుతూ పోకిరిల నుండి ఎదురయ్యే సమస్యలను షీటీం ద్వారా పరిష్కరించుకోవాలని షీటీం 1930 డయల్ చేసి పరిష్కరించుకోవాలని సూచించారు. గాయత్రి విద్యాసంస్థల ఆదినేత అల్లెంకిశ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా శ్రద్ధగా చదివి ఉన్నతశిఖరాలకు అధిరోహించాలని అన్నారు. ఎలాంటి మోసాలకు పాల్పడకూడదని మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.రవీందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రెండో ఏఎన్‌ఎంల రెగ్యులరైజేషన్ కోసం సీఎం కేసీఆర్‌కు పోస్ట్‌కార్డు ఉద్యమం

- కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలన్నీ పర్మనెంట్ చేస్తానని ఇంతవరకు చేయలేదని ఆవేదన



సుల్తానాబాద్, ఆగస్టు 08, మనం న్యూస్ : తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ నాయకుడిగా ఉన్న సీఎం కేసీఆర్ అధికారంలోకి వస్తే ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగాలే ఉండవని అన్ని రెగ్యులర్ చేస్తామని అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు రెండవఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయకపోవడాన్ని నిరసిస్తూ మంగళవారం పెద్దపల్లి జిల్లాలోని అన్ని పీహెచ్సీ కేంద్రాలలో పనిచేస్తున్న రెండవ ఏఎన్‌ఎంలు సీఎం కేసీఆర్ కు పోస్ట్ కార్డు ద్వారా తమను రెగ్యులర్ చేయాలని నిరసన వ్యక్తం చేశారు. గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండవ పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించి రెండవ ఏఎన్‌ఎంలు సంఘం జిల్లా నాయకురాలు స్వరూప రాణి రెండువ ఏఎన్‌ఎంలు రమాదేవి, కవిత, శారద, భూలక్ష్మి, వీణ, రాజేశ్వరి, రజిత, పద్మాంజలి తదితరులు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినట్లు వీఆర్ఏలను పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించినట్లు తమను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 16 ద్వారా ఏప్రిల్ 30 నా 55 54 మందిని రెగ్యులరైజేషన్ చేసి రెండవలను రెగ్యులర్ చేయ కపోవడం బాధాకరమన్నారు. ఎన్‌హెచ్‌ఎంలో కాంట్రాక్టు పద్ధతిలో గత 15,16 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తూనే మమ్మల్ని రెగ్యులరెజే షన్ చేయాలని వినతి పత్రాలు సమర్పించుకుంటూ వస్తున్నామని అయినా మమ్మల్ని గుర్తించలేదని అందుకనే మేము తెలియాలనే వివిధ రకాల పద్ధతిలో ఆందోళన కార్యక్రమాల ద్వారా సీఎం కేసీఆర్ దృష్టికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. తె లంగాణ ప్రభుత్వం జూలై 24న 1520 మంజూరు చేయడం ద్వారా మమ్మ ల్ని గుర్తించకపోవడం మాకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. వెయి టేజ్ మార్కులు కాదు కానీ ఆ పోస్టులలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టువంటి రెండవలను రెగ్యులర్ చేసిన తర్వాత మిగతా పోస్టులకు నోటి ఫికేషన్ విడుదల చేయాలని ఇప్పుడు ఇచ్చినటువంటి నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి సీఎం కేసీఆర్ 9 సంవత్సరాల పాలనలో కుటుంబ సంక్షేమశాఖ ఏర్పరచుకున్న ప్రతి లక్షాన్ని నెరవేర్చడంలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వకున్న అధిక పనిభారంతో ఇబ్బందులు ఎదురై ఎంతోమంది రెండు ఏఎన్‌ఎంలు రాష్ట్రవ్యాప్తంగా గుండెపోటుతో వివిధ రోడ్డు ప్రమాదాలలో చనిపోయి వారి కుటుంబాలు జబారున పడ్డాయని మాకు కనీసం ఉద్యోగ భద్రత కూడా లేకుండా పోయిందని ఇదే నా కేసీఆర్ అనుకున్న బంగారు తెలంగాణ అని వారు ప్రశ్నించారు. మాకు ఇచ్చే జీవితంలో సగం జీతం ఆటో ఖర్చులకు ప్రయాణాలకే ఖర్చవుతున్నాయని మా యొక్క కుటుంబాలు దుర్భర జీవితంలో కొట్టుమిట్టాడుతున్నాయని అయినా కానీ ప్రభుత్వానికి మమల్ని గుర్తించపోగా పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. పనిభారంతో అధికారుల వేధింపులతో ఇబ్బందులు పడుతున్నామని తెలంగాణ ఉద్యమంలో మేము కూడా భాగస్వామ్యమై తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అందరి బతుకులు బాగుపడతాయి అనుకుంటే మా బతుకులు దరిద్రంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి మేము చేయలేని విధులను కూడా మాతో చేపిస్తున్నారని చేయకపోతే మెమోలు ఇస్తామంటూపై అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు స్పందించి వెంటనే క్షేత్రస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న రెండవ లను రెగ్యులరైజేషన్ చేసి మమ్మల్ని ఆదుకోవాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తుమని రెండవ ఏఎన్‌ఎంలు హెచ్చరించారు.

## సిసి రోడ్డు పనులను పరిశీలించిన మేయర్ అనిల్ కుమార్



గోదావరిఖని, ఆగష్టు 8 (మనం న్యూస్): స్థానిక 42 వ డివిజన్‌లోని ర్మిస్తున్న సిసి రోడ్ల పనులను నగర మేయర్ బంగి అనిల్ కుమార్, డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యతతో నిర్వహించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నిధులు కేటాయించి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. డివిజన్ లోని ప్రజలకు, వ్యాపారస్తులకు అనేక రోజులుగా ఇబ్బంది కలిగిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

## వాణీనికేతన్ హైస్కూల్‌లో ఘనంగా అబాకస్ దినోత్సవ వేడుకలు



ఇల్లంతకుంట, ఆగష్టు 8, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలోని వాణీనికేతన్ హైస్కూల్ లో ప్రపంచ అబాకస్ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు విద్యార్థులలో ఏకాగ్రత, ఆలోచనా పరిధి పెరగడానికి అబాకస్ దోహదపడుతుందన్నారు. అబాకస్ నేర్చుకోవడం ద్వారా గణితశాస్త్రంలో రాణించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వలసల జోరు



సుల్తానాబాద్, ఆగస్టు 08, మనం న్యూస్ : అధికార బిఆర్ఎస్ షాక్ ఇస్తూ సుల్తానాబాద్ మండలం కాట్నపల్లికి చెందిన వార్డు సభ్యులు గాదే రమాదేవి, రాజరత్నాకర్‌రెడ్డి,మేకల అనూష ప్రశాంత్, సుంకిశాల తిరుపతిరావు,పబ్బతి మల్లారెడ్డి,పూడి శ్రీధర్,మాతంగి రాయమల్లు, పొన్నాల స్వరూప రాయమల్లు,శ్రీపతి కిరణ్‌లతో పాటు 30 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు సభ్యులు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్వగృహాము ఎలిగేడు మండలం శివపల్లిలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ ప్రజల్లో టిఆర్ఎస్ పార్టీ మీద నమ్మకం పోయినందుని కాంగ్రెస్ పార్టీలోకి వలసలు జోరు పెరిగిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని హామీలతో ప్రజల్ని మరోసారి మోసం చేయడానికి తాయిలాలు ప్రకటిస్తుందని ప్రజలు బిఆర్ఎస్ ను నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్‌రావు,కాంగ్రెస్ యువజన రాష్ట్ర కార్యదర్శి సంతోష్‌రావులు పాల్గొన్నారు.

## కులం, ఆదాయం లేకున్నా గృహలక్ష్మీ పథకానికి మిగతా డాక్యుమెంట్లు పెట్టి దరఖాస్తు చేయండి

- ఎంపీపీ బాలాజీరావు



సుల్తానాబాద్, ఆగస్టు 08, మనం న్యూస్ : గృహలక్ష్మీ పథకా నికి దరఖాస్తు చేసుకునే లబ్ధిదా రులు కులం ఆదాయం సర్టిఫికెట్ల కోసం పడిగాడ్పులు కాయవలసిన అవసరం లేదని విచారణ కోసం ఇంకా సమయం ఉన్నందున ఇప్పుడు మీదగ్గర ఉన్నటువంటి డాక్యు మెంట్లు జతపరిచి గృహలక్ష్మీ పథ కానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు సూచించారు. సమయం తక్కువగా ఉన్నందున మండలంలోని అ ర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభు త్వం అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మీ పథకం ద్వారా మూడు ల క్షల రూపాయలు మంజూరు చేసి ఇల్లు నిర్మాణం చేసే బాధ్యతను తీసుకుంటుందని బాలాజీ రావు పేర్కొన్నారు.

## హుజురాబాద్‌లో డ్రై డే



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 8, (మనం న్యూస్): స్థానిక 7వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక ఆధ్వర్యంలో మంగళవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగంలో లేని కూలర్లు, డ్రమ్ములు, కుండీలు, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు చేపట్టారు. నీటి నిల్వ వలన దోమల లార్వాలు అభివృద్ధి చెంది ప్రజలకు తీవ్ర అనారోగ్య సమస్యలకు ఆస్కారం ఏర్పడుతుందని ప్రజలకు వివరించారు. దోమల కారణంగా డెంగ్యూ, మలేరియా జ్వరాలు ప్రబలే ప్రమాదమున్న నేపధ్యంలో ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వార్డులోని పిచ్చిమొక్కలను తొలగించడంతో పాటు కుండీలు, డ్రమ్ముల్లో నిలువ ఉన్న నీటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్ పర్సన్‌కొ లిపాక నిర్మల, కమిషనర్ సల్వాది సమ్మయ్య, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ యం.కిషన్ రావు, మెప్మా ఆర్పీలు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన జడ్జీలు

రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 8 (మనం న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టులో నిర్వహిస్తోన్న ఆటల పోటీలను జిల్లా జడ్జిలు ప్రేమలత, శ్రీలేఖలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోడి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సజ్జానం అనిల్, సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ముకరంపురలో గడప గడపకు కాంగ్రెస్



కరీంనగర్, ఆగస్టు 8, (మనం న్యూస్): నగరంలోని ముకరంపుర ప్రాంతంలో మంగళవారం నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరం నడిబొడ్డున కూడా ప్రజలు సమస్యలతో సతమత మవుతున్నా, పాలకులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. జామా మసీదు వెనుక భాగంలో రోడ్డు, మురికి కాలువ అధ్వాన్నంగా ఉందని, వర్షం నీళ్లకు మురికి కాలువ నీళ్ళు తోడై రోడ్డు వెంట ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయని అన్నారు. మల్టీ పర్పస్ గ్రౌండ్‌ను ఎటు కాకుండ చేశారని పార్క్ పనులు గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బాధ్యుడు పెద్దిగారి తిరుపతి, నాయకులు ఎండి.తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య గౌడ్, కుర్ర పోచయ్య, ఎండి.చాంద్, షబానా మహమ్మద్, పొరండ్ల రమేష్,ముల్కల కవిత,అన్నే జ్యోతి రెడ్డి, మాకల నర్సయ్య, మెతుకు కాంతయ్య, నెల్లి నరేష్,లాయాక్, నిహాల్ అహ్మద్, ముక్క భాస్కర్, ఎగ్గడి శారద,మహమ్మద్ భారీ,మామిడి సత్యనారాయణ రెడ్డి,బషీర్, హానీఫ్, ముల్కల యోన, జిలకర రమేష్, దామోదర్, ఖలీమ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి నవదుర్గ మహిళా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



కోరుట్ల, ఆగస్టు 8, (మనం న్యూస్): కోటి నవదుర్గ మహిళా లయన్స్ క్లబ్ అధ్వర్యంలో స్థానిక వాసవి కల్యాణ భవనంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 70 మంది కంటి పరీక్షలు చేసుకున్నారు. ఇందులో ఆపరేషన్ అవసరమున్న 35 మందిని గుర్తించి, రేకుర్తి కంటి ఆస్పత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ అల్లాడి శోభ, క్లబ్ అధ్యక్షురాలు వనపర్తి రమ్య, సెక్రెటరీ కుందారపు ప్రేమలత, కోశాధికారి కొండబత్తిని రాధిక, క్లబ్ సభ్యులు చాప వందన, గుంటుక కవిత, అడేపు కమల, పోల హిమబిందు, జక్కని రజిత, పోలాస గీతా రాణి, రుద్ర సుజాత, గుంటుక వందన, కోరుట్ల లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు గంద్రదిలీప్ రావ్, గుంటుక చంద్ర ప్రకాష్, అల్లాడి ప్రవీణ్, చాప కిషోర్, పోతాని ప్రవీణ్ కుమార్, వనపర్తి చంద్ర మోహన్, కుందారపు మహేందర్, కొండబత్తిని అనంత కృష్ణ ప్రసాద్, గుంటుక మహేష్, కనపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాలు సత్వరం స్పందిస్తూ సేవలందించాలి

- కరీంనగర్ పోలీస్ అదనపు కమిషనర్ రాజు



కరీంనగర్ క్రైం, ఆగస్టు 8 (మనం న్యూస్): బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాలకు చెందిన పోలీసులు డయల్ 100, ఇతర మార్గాల ద్వారా ఫిర్యాదులు అందిన వెంటనే నిమిషాల వ్యవదిలో సదరు ప్రాంతానికి చేరుకుని ప్రజలకు సేవలందించాలని కరీంనగర్ పోలీస్ అడిషనల్ కమిషనర్ సి.రాజు అన్నారు. వేగవంతంగా ప్రజలకు అందించే సేవల ద్వారా పోలీస్ శాఖ ప్రతిష్ట పెంపొందుతుందని చెప్పారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాలకు చెందిన పోలీసులకు సోమవారం కరీంనగర్ క మిషనరేట్ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో గస్తీలు ముమ్మరంగా నిర్వహించాలన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని చెప్పారు. అక్రమ, అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా నియంత్రించబడేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు వేగవంతంగా సేవలందించేందుకు ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. విధినిర్వహణలో సమర్థవంతమైన సేవలందించి, పోలీస్ శాఖ పేరుప్రతిష్టలను పెంపొందించే ప్రతి మంచిపనికి రివార్డులను అందింస్తామని ప్రకటించారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాలకు చెందిన పోలీసులు అందించే సమర్థవంతమైన విధులు, సేవలను రికార్డుల్లో రాయాలని సూచించారు. శిక్షణల ద్వారా బోధించే ప్రతి అంశాన్ని శ్రద్ధాసక్తులతో ఆలకించాలని, ఈ విషయాలు విధినిర్వహణ సందర్భంగా ఉపయోగపడుతుందనే విషయాన్ని గుర్తించి అంకితభావంతో విధులను నిర్వహించాలని చెప్పారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే పోలీసులపై శాఖాపరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పథకాలతో మభ్యపెడుతున్న కెసిఆర్

గార్ల, ఆగస్టు 8 (మనం న్యూస్): వివిధ రకాల పథకాలతో మభ్య పెడుతు ప్రజలను కెసిఆర్ మోసం చేస్తున్నారని బిజెపి పార్టీ రాష్ట్ర ఎస్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు సురేందర్ నాయక్ అన్నారు. మంగళవారం నాడు గార్ల మండల అధ్యక్షుడు జస్వంత్ ఠాకూర్ ఆధ్వర్యంలో స్థానిక వర్తక సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతనంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్టీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనటువంటి బోడ సురేందర్ నాయక్ ను గార్ల మండల బిజెపి పార్టీ శ్రేణులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సురేందర్ నాయక్ మాట్లాడుతూ బంగారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసుకోవాలని ఎంతోమంది యువత ప్రజల బలిదానాలతో ఏర్పడినటువంటి తెలంగాణ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలతో మభ్యపెడుతూ ప్రజలను మోసం చేస్తున్నదని రాబోయే ఎన్నికల్లో భూసాపితం కాబోతున్నదని అన్నారు. గార్ల మండలంలో పర్యటించిన వారు అనేక సమస్యలను చూసి ఇక్కడి ఎమ్మెల్యే ప్రజల సమస్యలపై ఎటువంటి చర్యలు తీసుకపోవడం గమనార్హంమని అన్నారు.ఎన్నో సంవత్సరాల నుంచి గార్ల రాంపురం హై లెవెల్ బ్రిడ్జి రెండు పడకల గదుల ఇల్లు కేటాయించడంపై చేసినటువంటి నిర్లక్ష్యాన్ని తప్పు పట్టారు. రాబోయే రోజుల్లో ప్రజలు భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ప్రతి నిరుపేద కుటుంబానికి చేరవలసిన ప్రతి ఒక్క రూపాయి చేరవేసేలా కృషి చేస్తుందని యువతకి రాబోయే రోజుల్లో ఉద్యోగాలు కల్పించి రాబోవు తరాలకు అనేక విధాలుగా పథకాల ఏర్పాటు చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి రాహుక విమాల్ కుమార్ జైన్,మాధవ్ గారు నియోజకవర్గ నాయకులు రావల్ల నాగరాజు, రాహుల్, సందీప్ జిల్లా నాయకులు అజ్మీర రాము,తోడేటి నాగరాజు, మండల నాయకులు బుచ్చిబాబు,దేవా,శివకృష్ణ చిరంజీవి, వీర్య, కత్తి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## 10 లోగా గృహలక్ష్మికి దరఖాస్తు చేసుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి



తొర్రూర్, ఆగస్టు 8, (మనం న్యూస్): ఈ నెల 10వ తేదీ లోగా గృహలక్ష్మికి సంబంధించిన లబ్ధిదారులు అప్లై చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సరస్వతీ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో గృహలక్ష్మికి సంబంధించిన ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదల కోసం తెలంగాణ ప్రభుత్వం పథకం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే సొంత జాగా ఉండి ఇల్లు కట్టుకునే వారికి సంబంధించిన దరఖాస్తుల కోసం ప్రభుత్వం డెడ్లైన్ విధించింది అర్హులైన వారు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అర్హులైన వారు అప్లికేషన్ ఫారం తో పాటు ఖాళీ స్థలం రిజిస్ట్రేషన్ కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఆధార్ ఆహార భద్రత కార్డులు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు. రెండు పాస్ ఫోటోలు జత చేయాల్సి ఉంటుందన్నారు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వా ర్డ్ ఆఫీసర్లు రాంబాయి. వెంకన్న. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్, కేటీఆర్, ఎర్రబెల్లి చిత్రపటాలకు పాలాభిషేకం



తొర్రూరు, ఆగస్టు 8, (మనం న్యూస్): మున్సిపాలిటీ అభివృద్ధికి 25 కోట్లతో నిధులు మంజూరైన సందర్భంగా తొర్రూర్ బస్టాండ్ ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి చైర్మన్ డాక్టర్ పొనుగోడు సోమేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాట్లాడుతూ గత మార్చి 8న మహిళ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తొర్రూరు పట్టణ అభివృద్ధి కోసం 25 కోట్లతో ప్రత్యేక నిధులు మంజూరు చేస్తానని చెప్పి మంగళవారం మంజూరు ఆర్డర్ ఇచ్చినందుకు ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లో అంచలంచలుగా అభివృద్ధి పదంలో వస్తుందని వారు అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధిని ఎర్రబెల్లి దయన్న ఊరు వాడ గల్లి నుండి పట్టణాన్ని ఇలా అనేక రంగంలో అభివృద్ధి చేసి నిరూపించుకున్నారని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీతో గెలిపించుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి కౌన్సిలర్లు ఎన్నమనేని శ్రీనివాస్ రావు, గూగుల్ శంకర్, దొంగరి శంకర్, కుర్ర శ్రీనివాస్ ధరావత్ జై సింగ్, బిజ్జాల అనిల్, కర్నే నాగరాజ్, తూర్పాటి రవి, పేర్ల జంపా, గుండాల నరసయ్య, ఎండి జలీల్ సత్యనారాయణ, రాయి శెట్టి వెంకన్న, రాయి శెట్టి ఉపేందర్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా అంబరీష్

మహబూబాబాద్, ఆగస్టు 08, (మనం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాక అధికారిగా డాక్టర్ అంబరీష్ మంగళవారంనాడు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష్ జిల్లా కలెక్టర్‌కె శశాంకను తన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి బాధ్యతలు చేపట్టారు. అనంతరం కార్యాలయ అధికారులు సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుతూ వైద్య ఆరోగ్యాధికారిని శాలువాతో సత్కరించారు.

# పాపం పసివాళ్లు

- రెండేళ్ల క్రితం తల్లి, నేడు తండ్రి
- అనాథలైన ముగ్గురు పిల్లలు
- బాత్రుంలో జారి పడి ఉపేందర్ మృతి
- గాలివారిగూడెంలో విషాదం



మరిపెడ, ఆగస్టు 8(మనం న్యూస్): చిన్న కుటుంబం రోజు వారీ కూలే ఆధారంగా జీవనం గడుపుతున్న కుటుంబం. దంపతులు ముగ్గురు పిల్లలు ఉన్నంతలో సంతోషంగా నడుస్తున్న ఆ కుటుంబం పై విధి పగ పట్టింది. రెండేళ్ల క్రితం ఆపరేషన్ వికటించి యజమానురాలు మృతి చెందగా. ఆ దు:ఖం నుంచి పూర్తిగా కోలుకోక ముందే కుటుంబ పెద్ద కూడా ప్రమాదవశాత్తు మరణించాడు. దీంతో ఆ ముగ్గురు చిన్నారులు అనాథలైయ్యారు. దీంతో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామం విషాదంలో మునిగిపోయింది. వివరాళ్లోకి వెళితే.. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గాలి వారి గూడెం గ్రామానికి చెందిన ఏడేల్లి ఉపేందర్ (30) భవన నిర్మాణ రంగంలో పెయింటింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే ఉపేందర్ రోజువారీగా పెయింటింగ్ పనికి పోయి ఇంటికి తిరిగి వచ్చాడు. అనంతరం స్నానం చేయడానికి బాత్రూంలోకి వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారీ పడినట్లు బంధువులు తెలిపారు. తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుడి ఇద్దరు అమ్మాయిలు ఒక కుమారుడు చిన్నపిల్లలు. అయితే భార్య ఎడెల్లి ఉమారాణి రెండేళ్ల క్రితం మరిపెడ పీహెచ్సిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మృతి చెందిందగా. నేడు తండ్రి మృతి చెందడం ఆ ముగ్గురు పిల్లలలు అనాథలుగా మిగిలారని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు.

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు పరామర్శ

మరిపెడ మండలంలోని గాలి వారి గూడెంలో ఆకస్మకంగా మృతి చెందిన పెయింటింగ్ కార్మికుడు ఎడెల్లి ఉపేందర్ కుటుంబాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు పరామర్శించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, మహిళా విభాగం నాయకురాలు నారెడ్డి కవితా రెడ్డి, స్థానిక సర్పంచ్ ఎడెల్లి రామయ్య (వెంకన్న), కుటుంబ సభ్యులు ఉన్నారు. భవననిర్మాణ కార్మిక రంగంలో పెయింటింగ్ కార్మికుడిగా పనిచేస్తున్న ఎడెల్లి ఉపేందర్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య కోరారు. ఆయన వెంట భవన నిర్మాణ కార్మిక సంఘం (వలస కార్మిక సంఘం) రాష్ట్ర కమిటీ సభ్యుడు బొడ్డు వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు దారావత్ వెంకన్న, సహాయ కార్యదర్శి ఎడెల్లి శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మికులు జిన్న నాగయ్య, వెంకన్న, సైదులు తదితరులు ఉన్నారు.

# ఛలో హైదరాబాద్‌ని విజయవంతం చేయండి

బయ్యారం, ఆగస్టు 8(మనం న్యూస్) : సిపిస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు సాధన కై ఈ నెల 12 న తల పెట్టిన ఛలో హైదరాబాద్ కు సీపిస్, ఓపిఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలి కార్యక్రమాన్ని విజయంతం చేయాలని టిఎస్టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, గుగులోత్ రవీందర్ నాయక్ లు పిలుపునిచ్చారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యమాన్ని వారు మంగళ వారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ముప్పై యేళ్ళ కు పైగా సేవ చేసే ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం లేకపోవడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సి పి ఎస్ ఇ యు రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, ఏ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కల్తీ భాస్కర్, టి ఎస్ సి పి ఎస్ ఇ యు మండల అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్, టిటి ఎఫ్ నాయకులు రుప్లా, యు టి ఎఫ్ నాయకులు బి కృష్ణమూర్తి, పి ఆర్ టి యు నాయకులు రవి, టి ఎస్ సి పి ఎస్ ఇ యు నాయకులు దస్తగిరి, కౌసల్య , కుమారి, భాస్కర్, బాలాజీ, టి పి టి ఎఫ్ నాయకులు రమేష్ పాల్గొన్నారు.



# కల్వర్టును ఢీకొట్టిన అంబులెన్స్

- ఒకరి మృతి.. ఇద్దరికి గాయాలు



మరిపెడ, ఆగస్టు 8(మనం న్యూస్): కల్వర్టును అంబులెన్స్ ను ఢీ కొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్ర శివారులో జాతీయ రహదారి 365పై మంగళవారం జరిగింది. ఎస్ హెచ్ వో పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. బయ్యారం మండలం ఇస్లాపురం గ్రామా నికి చెందిన సారయ్య యాదవ్(38) అనే వ్యక్తి బావ మరిది హైదరాబాద్ లో సోమవారం చని పోయాడు. అతడి మృత దేహం తీసుకు రావటా నికి సారయ్య హైదరాబాద్ వెళ్లాడు. అనంతరం డెడ్ బాడీ అంబులెన్స్ లో తీసుకుని స్వగ్రామా నికి వస్తుండగా అదుపుతప్పి మరిపెడ శివారు లోని కల్వర్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సారయ్య అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవర్, మరో బంధువుకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రుల ను ఆస్పత్రికి తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

- గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్



తొర్రూరు, ఆగస్టు 8 (మనం న్యూస్): ఆగస్టు 13న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని గోపా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్న గౌడ్ బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. మామూలు గౌడ కుటుంబంలో జన్మించిన పాపన్న గౌడ్ తాడి ఎక్కి కల్లుగీస్తే కల్లు అమ్మితే ఏం వస్తుందని కొడితే గోల్కొండ కోటనే కొట్టాలని పాపన్న గౌడ్ 12 వేల సైన్యంతో గోల్కొండ కోటను జయించిన మహావీరుడని, ఆశయ సాధనకు గౌడులందరు కృషిచేయాలిని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, గోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిమ్మల వెంకన్న గౌడ్, గోపా మండల అధ్యక్షులు రాయపల్లి యాకయ్య గౌడ్, కౌండిన్య సహకార పర్పస్ సంఘం అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి కుమార్ స్వామి గౌడ్, గోపా జిల్లా ఉపాధ్యక్షులు పి. రమేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చీకటి అశోక్, రావుల యాదగిరి గౌడ్, గౌడ సంఘాల సలహాదారులు ఉమ్మగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు అండగా లండన్ ఎన్నారై

- గణేష్ కుప్పల సన్మానిస్తున్న ఆబోతు మధు యాదవ్ మిత్ర బృందం



తొర్రూరు, ఆగస్టు 08 (మనం న్యూస్): తొర్రూర్ మండలంలోని ప్రముఖ కార్పొరేట్ కంపెనీకి డైరెక్టర్, మోటివేషనల్ స్పీకర్ గా పని చేస్తున్న గణేష్ కుప్పల ఎన్నారై భారతదేశం వెకేషన్ కి వెళ్లారని తెలుసుకొని తనతో లండన్ లో పనిచేస్తున్న ఆబోతు మధు యాదవ్ తన సొంత స్థలమైన ప్రేమతో వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ తక్కలపల్లి రవీంద్ర ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను చైతన్య పరచాలని ఆంబోతు మధు యాదవ్ అడగగానే వారు ఒప్పుకున్నారని కుప్పల గణేష్ ఎన్నారై అన్నారు. అలాగే గణేష్ మరియు వందేమాతరం రవీంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు అవకాశాలు ఎలా వసాయి ఎటువంటి అవకాశాలు సదుపాయాలు ఎలా ముందుకు సాగాలి సమస్యలను ఎలా అధిగమించాలని, ప్రతి ఒక్కరూ ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవాలని అలా అయితేనే విజయం సాధిస్తారని విద్యార్థులను చైతన్యపరిచారు. అలాగే గణేష్ ఇద్దరు విద్యార్థులను దత్తత తీసుకుంటారని వారిని పూర్తిగా ఉద్యోగం వచ్చేవరకు తానే చదివిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాల తొర్రూరు గుర్తురు మోడల్ స్కూల్ నితిన్ ఫౌండేషన్ మొత్తంగా వెయ్యి మంది విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

- చైర్ పర్సన్ జి సింధూర కుమారి



మరిపెడ, ఆగస్టు 8 (మనం న్యూస్): పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడంతో పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మున్సిపాలిటీ చైర్ పర్సన్ గుగులోతు సింధూర కుమారి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో మరిపెడ ఐసీ డీఎస్ సీడీపీఓ శిరీష ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను అంగ రంగ వైభవంగా నిర్వహించారు. గర్భిణీలకు శ్రీమంతాలు, నిర్వహిం చి, పిల్లలకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న, కార్యక్రమాలను చేపట్టారు. తల్లిపాల ఆవశ్యకతపై గర్భిణీలకు, బాలింతలకు, అవగాహన క ల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టించాలన్నారు. పిల్లలకు డబ్బా పాలు వద్దు, తల్లిపాలు ముద్దన్నారు. తల్లిపాలు పుట్టిన బిడ్డకు అమృతం తో సమానం అన్నారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకున్నట్లయితే తల్లి తోపాటు, పుట్టబోయే ఆరోగ్యంగాఉంటారన్నారు. ఈ కార్యక్ర మంలో మరిపెడ మున్సిపాలిటీ కమిషనర్ ఏ రాజు, మరిపెడ సెక్టార్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి

- ఎఇఓలకు శిక్షణా కార్యక్రమంలో విపి గౌతమ్



ఖమ్మం, ఆగస్టు 8, (మనం బ్యూరో) : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు కీలకమని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం డిపిఆర్సీ సమావేశ మందిరంలో ఎఇఓలు, సిసిఎల్ఏ డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఎన్నికల కంట్రోల్ రూమ్, వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణపై చేపట్టిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ కీలకం కావున ఏ దశలోనూ తప్పిదానికి తావివ్వకూడదనే శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో 99 శాతం సక్సెస్ అయినా ప్రశంసలు రావని, 1 శాతం పొరపాటు జరిగిన దాని ప్రభావం మొత్తం ఎన్నికల ప్రక్రియ పై పడుతుందని అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణం, పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 1459 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు, వీటి సంఖ్య స్వల్పంగా పెరగవచ్చని ఆయన అన్నారు. ప్రస్తుతం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 50 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ దిశగా జిల్లాలో 750 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన అన్నారు. వెబ్ కాస్టింగ్ ప్రక్రియను రిటర్నింగ్ అధికారి నుండి, జిల్లా ఎన్నికల అధికారి, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణ చేస్తుందన్నారు. పోలింగ్ డే చాలా ముఖ్యమని, జాగ్రత్తగా ఉంటూ, పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ పట్ల అన్ని చర్యలు నిబంధనల మేరకు చేపట్టాలని, ఎన్నికల విధులను ఏ దశలోను లైట్‌గా తీసుకోవద్దని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాస్, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరణ



ఖమ్మం, ఆగస్టు 8, (మనం బ్యూరో) : 2023-25 సంవత్సరానికి నూతన మద్యం పాలసీ ప్రకారం ఈ నెల 3 న నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్, స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్-1ను సందర్శించి, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చెందిన సహాయక కేంద్రం, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ లను ఆయన పరిశీలించారు. దరఖాస్తుదారులకు కావాల్సిన సదుపాయాలు కల్పించాలని ఆయన అన్నారు. జిల్లాలో 122 మద్యం దుకాణాలకుగాను మంగళవారం నాటికి 26 దుకాణాలకు సంబంధించి 47 దరఖాస్తులు అందినట్లు ఆయన అన్నారు. దరఖాస్తులు ఈ నెల 18 సాయంత్రం 6.00 గంటల వరకు అన్ని పని దినాలలో స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి, ఎక్సైజ్ అధికారులు తదితరులు ఉన్నారు.

## కారుణ్య నియామక పత్రాలను అందజేసిన సింగరేణి జిఎం

- నిజాయితీ క్రమశిక్షణ నిబద్ధతతో పని చేయాలని సూచన



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 8, (మనం ప్రతినిధి) : సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (పర్సనల్), వెల్ఫేర్ అండ్ ఆర్సి ఛాంబర్ లో కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్ షాప్, ఎక్స్ప్లోరేషన్ డిపార్ట్మెంట్స్ నందు పని చేస్తూ, మెడికల్ ఇన్వాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె.బసవయ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా బసవయ్య మాట్లాడుతూ, మన సిఎం కెసిఆర్ మరియు సింగరేణి సి అండ్ ఎండి ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకాలలో భాగంగా మంగళవారం 4 గురికి (పి.మహివర్ధన్, ఎం.పాల్ రాజు, కే.శివ తేజ, రిన్ని సోఫియాలకు ) నియామక పత్రాలు అందచేశామని తెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అదృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. విద్యార్హతల ప్రకారం అంతర్గతంగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్లు మాట్లాడుతూ, నియామకంలో భాగంగా ఉద్యోగం పొందినందుకు ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర్ మరియు సింగరేణి సి అండ్ ఎండిఎన్ శ్రీధర్ కు, డైరక్టర్(పా) ఎన్.బలరాం, ఐఆర్ఎస్ ఉత్తర్వులు అందచేసిన జిఎం పర్సనల్ కె బసవయ్యలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రములో ఏజిఎం (పర్సనల్) కె శ్రీనివాస రావు, డివై.పిఎం సుశీల్ కుమార్, వెల్ఫేర్ పిఏ వర ప్రసాద్, సీనియర్ అసిస్టంట్ లు అజీజ్, స్వప్ననీల్, సింధు శ్రీ పాల్గొన్నారు.

# వృత్తిదారులకు ఆర్థిక చేయూత

- నియోజకవర్గానికి 300 మంది ఎంపిక
- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం, ఆగస్టు 8, (మనం బ్యూరో) : వృత్తిదారులకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి వంద శాతం సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు అందిస్తున్నదని, ఇకపై నియోజకవర్గానికి 300 మందికి చొప్పున ప్రతి నెలా పంపిణీ చేయనున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రం విడివోస్ కాలనిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ అధ్వర్యంలో బిసి కుల వృత్తిదారులకు రూ. లక్ష సాయం పథకానికి సంబంధించి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి, పేదల సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. తెలంగాణ అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నదని అన్నారు. కుల వృత్తులకు గ్రాంట్ గా లక్ష రూపాయలు అందచేసి వారి పనిముట్లు కొనుగోలు చేసుకోవడానికి సహాయ పడాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు అందిస్తున్నదని వివరించారు. నియోజకవర్గానికి 300 చొప్పున ప్రతి నెల ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో అర్హులైన మొత్తం 14808 మందిని అధికారులు గుర్తించారని వారందరికీ పంపిణి చేస్తామన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఇచ్చే ఈ రుణాలు లబ్ధిదారులు తమ వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని మంత్రి కోరారు. ప్రతి నెలా ఇదే సమయంలో ఈ రుణాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. నిరుపేదలకు, సొంత గృహాలు లేని వారి కోసమే ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టినట్లు, ఈ పథకం కోసం దరఖాస్తుల సమర్పణకు జిల్లాలో ప్రతి తహసిల్దార్, మున్సిపల్, కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి గృహలక్ష్మి కింద 3 వేల ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1100 మంది లబ్ధిదారులకు దళిత బంధు పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వాటిని సైతం అర్హులైన దళితులకు అతి త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు. రైతులకు రైతుబంధు, రైతుభీమా అందిస్తున్నట్లు, గౌడలకు, నేతన్నలకు, కార్మికులకు భీమా, ఇంటింటికి నల్లా ద్వారా తాగునీరు, లకారం, మున్నేరు ఆర్సీసి వాల్ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధిపథంలో పయనిస్తున్నట్లు మంత్రి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, చేతి వృత్తుల మీద ఆధారపడే ప్రతి బిసి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి పర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం రూ. లక్ష సహాయాన్ని అందిస్తున్నదని తెలిపారు. జిల్లాలో 14808 మందిని అర్హులుగా గుర్తించినట్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి దఫాలుగా పథక లబ్ధి చేకూర్చుతామన్నారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో కార్పొరేషన్‌లో 1729 మంది, రఘునాథపాలెం మండలంలో 550 మందిని అర్హులుగా ఉన్నారన్నారు. మొదటి దఫాలో నియోజకవర్గానికి 300 మంది చొప్పున జిల్లాలో 1500 మందికి ఈ నెల చెక్కులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మొత్తాన్ని వృత్తిలో పెట్టుబడిగా పెట్టి, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దొరేపల్లి శ్వేత, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, సిటీ లైబ్రరీ చైర్మన్ ఆశ్రీఫ్, కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- అధికారులకు ఐటిడిఏ పిఓ ఆదేశం



భద్రాచలం, ఆగస్ట్ 8, (మనం న్యూస్): గిరిజన పిల్లల చదువు అభివృద్ధి చెందాలంటే విద్య పునాది గట్టిగా ఉండాలని, మీ పిల్లలను ఏ విధంగా చదివించుకుంటున్నారో గిరిజన పిల్లలను కూడా మీ పిల్లల భావించి చక్కటి విద్య అందించాలని, ఆ దిశగా హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల, వసతి గృహాల హెచ్ఎం, వార్డెన్‌లతో గిరిజన విద్యార్థిని,విద్యార్థుల చదువుపై పదవ తరగతి ఫలితాలపై తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థిని, విద్యార్థుల యొక్క చదువు అనేది పటిష్టంగా ఉండాలంటే ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాలల్లో ప్రత్యేక క్యాంపయింగ్ నిర్వహించి పిల్లలకు విద్య పట్ల మక్కువ కలిగేలా చూడవలసిన బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ఆదివారం మినహాయించి ఇతర సెలవు రోజుల్లో కూడా పిల్లలకు స్పెషల్ తరగతులు తీసుకోవాలని, ఐదవ తరగతి వరకు చదివే పిల్లలు టెస్ట్ బుక్, వర్క్ బుక్, చదివేలా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఐదో తరగతి వరకు చదివే పిల్లలు అభ్యాసికల మీద ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, పాఠశాల పని దినాలలో మాత్రం ఏ ఒక్క ఉపాధ్యాయుడు గైర్హాజరు కాకూడదని తప్పనిసరిగా పిల్లలపై శ్రద్ధ చూపి, విద్యాబుద్ధులు నేర్పించాలని, జిపిఎస్ పాఠశాలలో చదివే పిల్లలు 95 శాతం పిల్లలు పేరాగ్రాఫ్ చదివే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పాఠశాలలో డ్యూయల్ డెస్క్ బల్లలు తప్పనిసరిగా ఉంటాయని పిల్లలు క్లాస్ రూములకు ప్రవేశించేటప్పుడు తప్పనిసరిగా పాదరక్షలు ధరించి ఉండాలని, పాదరక్షలు ఎవరు బయట విడవకుండా చూడాలని, ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా డ్యూయల్ డెస్క్ బల్లలు ఉండాలని, ఎక్కడైనా లేవని మా దృష్టికి వస్తే సంబంధిత ఏటిడివోలు, హెచ్ ఎంలపై శాఖ పారమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే ప్రతి పాఠశాలలో వాచ్మెన్ తప్పనిసరిగా ఉండాలని, ముఖ్యంగా బాలికల ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహించే సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలు అంకంపాలెం, డి గొల్లగూడెం ఆశ్రమపాఠశాలలు మినహాయించి, మిగతా పాఠశాలల్లో చాలా తక్కువగా వచ్చిందని ఇకముందు ఇటువంటి పొరపాట్లు జరగకుండా ఇంగ్లీష్, సైన్స్ ,గణితం, సబ్జెక్టులకు ప్రత్యే క తరగతులు నిర్వహించి 100% రిజల్ట్ వచ్చేలా హెచ్ఎంలు, వార్డెన్లు, ఉపాధ్యాయులు, కృషి చేయాలని అన్నారు. పదో తరగతి పరీక్షలలో ఏ గ్రేడ్ సాధించిన అంకంపాలెం హెచ్ఎం వెంకటేశ్వర్లు మరియు డి గొల్లగూ డెం హెచ్ఎం విజయలక్ష్మిని ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున వారికి ప్రత్యేకంగా ఆహ్వానం పలుకుతున్నానని అన్నారు. పాఠశాలల్లో పనిచేసే సిబ్బంది పనితీరు బాగా లేకపోతే సిసి ఏ రూల్స్ ప్రకారము కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పదవ తరగతి పిల్లల భవిష్యత్తు మీ చేతిలో ఉందని వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత మీపైన ఉందని, వారిని చదువు పట్ల పై స్థాయికి తీసుకొని పోవడానికి అహర్నిశలు పనిచేసి వారి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కృష్ణా నాయక్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏసీఎంవో రమణయ్య, రాములు, ఏటీడీవోలు నరసింగరావు, తిరుమలరావు, రూపా దేవి, చంద్రమోహన్, జిసిడిఓ అలి వేలు మంగ తాయారు, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, వార్డెన్లు తది తరులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ విద్యార్థినికి భరతనాట్యంలో నర్తనబాల అవార్డు




ఖమ్మం, ఆగష్టు 8, (మనం న్యూస్) : అభినయ నృత్యభారతి నాట్యమండలి వారు నిర్వహించిన అంతర్ రాష్ట్ర భరతనాట్యం పోటీలలో ఖమ్మం నగరంలోని విడివోస్ కాలనీలో ఉన్న రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న కె నయోనిక అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి నర్తన బాల 2023 అవార్డు పురస్కారాన్ని అందుకుందని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాల డైరెక్టర్ ఆర్.వి నాగేంద్రకుమార్ మెమోంటోను బహుకరిస్తూ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందంర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యాంశాల భోదనతో పాటు సాంస్కృతిక, కళారంగాలతో పాటు ఆట, పాటలలోను ప్రత్యేక శిక్షణ గురువులతో ఏర్పాటు చేస్తూ విద్యార్థుల సంపూర్ణ వికాస అభివృద్ధికి చక్కటి ప్రణాళికతో కృషి చేస్తూ వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీస్తున్నామని తెలిపారు. నయోనిక చిన్నతనంలోని తల్లిదండ్రుల ప్రోత్సాహంతో గురువు శిక్షణతో పట్టుదలతో క్రమశిక్షణతో భరతనాట్యం నేర్చుకుంటూ రాష్ట్ర జాతీయస్థాయిలో మంచి బహుమతులుసాధిస్తూ తమ విద్యాసంస్థకు మంచి పేరు, ప్రఖ్యాతులను తీసుకురావటం తమకెంతో గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం అయినటువంటి కె.నీలిమ, ఆర్.వి నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు, పాఠశాల ప్రిన్సిపాల్స్ మొగల్ అన్వర్‌బేగ్, టి. గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# 8వ తారీకొచ్చినా పెన్షన్ పడతలేదు

- సర్వీస్ ఫామిలీ పెన్షన్ కోసం పండుటాకుల ఎదురుచూపు
- గత ప్రభుత్వాలలో ప్రతినెలా 1న ఠంచనుగా వచ్చేవి
- ప్రస్తుతం పెన్షన్ కోసం ప్రతినెలా ఎదురు చూపులే
- అవసాన దశలో ఆసరాగా ఉండాల్సింది ఆలస్యం కావడంతో వృద్ధులకు ఇబ్బందులు



భద్రాద్రి కొత్తగూడెం, జూలై 8 (మనం ప్రతినిధి): 8 తారీకొచ్చినా పెన్షన్ పడతలేదంటూ పదవీవిరమణ చేసిన సర్వీస్ పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ జీవితమంతా ప్రభుత్వానికి జీతగాళ్ళలా పని చేసినందుకు, తాము నిబంధనల ప్రకారం కూడబెట్టిన డబ్బును పదవీ విరమణ చేసిన అనంతరం ప్రతినెలా పెన్షన్ రూపంలో ప్రభుత్వం పెన్షన్ దారులకు చెల్లించాల్సి ఉంటుంది. పదవీవిరమణ చేసిన ఉద్యోగులతోపాటు, పెన్షన్ దారు మరణించిన పక్షంలో,అనంతరం ఆ కుటుంబానికి ఫామిలీ పెన్షన్ ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. వయస్సు మీద పడి వయోభారంతో ఉన్న వృద్ధులకు జీవనాధారమే ఈ పెన్షన్ అని చెప్పుకోవచ్చు. తమకు దైనందిన అవసరాలతో పాటు వృద్ధాప్యంలో శరీరంలో పోగైన రుగ్మతలనుండి కాపాడుకునేందుకు అవసరమైన మందుల కొనుగోలుకు, ఇప్పటికీ తమపై ఆధారపడిన కుటుంబ సభ్యుల అవసరాలు తీర్చుకునేందుకు, తమకు నెలనెలా అందే పెన్షన్ డబ్బుపైనే ఆధారపడి వయోవృద్ధులు బతుకులు భారంగా వెళ్ళదీస్తుంటారు. ఇప్పటికీ అద్దె ఇండ్లలో ఉంటున్నవారైతే ఇంటి కిరాయి, పాలబిల్లు, కిరాణా ఇలా రకరకాలుగా ఒకటవ తారీఖునుండే డబ్బులు కట్టాల్సిన వారు అడిగితే సమాధానం చెప్పుకోలేక సతమతమవుతున్నామని, తమకు పెన్షన్ వచ్చినా వారికి ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వకుండా తాము అబద్ధాలు ఆడుతున్నామేమోనని వారు అనుమానంగా చూస్తుంటే మనసు నొచ్చుకుంటున్నామని పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే, తమ వ్యక్తిగత అవసరాలకోసం చేసిన చిన్నచిన్న అప్పులకు అకౌంట్ నుండి చెల్లింపులు జరిగేలా పెట్టుకున్న వాయిదాలకు, సమయానికి అకౌంట్లో నగదు జమ కాకపోవడంతో వందల రూపాయలు ఫైన్ రూపంలో చెల్లించాల్సి వస్తుందని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ గత కొద్ది సంవత్సరాలుగా తమకు ప్రతినెలా ఒకటవ తేదీన అందాల్సిన పెన్షన్ సమయానికి రావడంలేదని, ఈ నెల అయితే 8 వ తారీఖు వరకు కూడా పెన్షన్ తమ ఖాతాల్లో జమ కాలేదని పెన్షనర్లు ఆవేదన, అసహనం వ్యక్తం చేస్తున్నారు. వయసులో ఉన్నవారే జీతభత్యాలు సమయానికి అందకపోతే నానా ఇబ్బందులు పడుతుంటారు. ముదిమి వయసులో తాము పెన్షన్ డబ్బు పడక నానా అగచాట్లు పడుతున్నట్లు వయోవృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెలా ఒకటవ తేదీనుండి బ్యాంకులు, వినియోగదారుల సేవా కేంద్రాల వద్దకు వెళ్ళి తమ పెన్షన్ పడిందా అని విచారించుకోవడం కోసం కాళ్ళరిగేలా తిరగాల్సి వస్తోందని పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుమారు 3,386 మంది వరకు సర్వీస్, ఫామిలీ పెన్షనర్లు పెన్షన్ పొందుతున్నారు. తమ వయస్సంతా ప్రభుత్వ సేవ చేసి జీవిత చరమాంకంలో ఉన్న తమకు సమయానికి పెన్షన్ అందేలా చూడాలని, తెలంగాణకు ముందు ఉన్న ప్రభుత్వాలలో తమకు సమయానికే పెన్షన్ అందేదని, తెలంగాణ సిద్ధించిన తరువాత తమకు సమయానికి పెన్షన్ అందడంలేదని ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు వృద్ధాప్యంలో ఉండి కేవలం పెన్షన్ పైనే జీవిస్తున్న తమకు సమయానికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని పెన్షనర్లు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులతో కలెక్టర్ సమీక్ష



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 8, (మనం ప్రతినిధి) : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ లైన్ డిపార్ట్మెంట్స్ తో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖలోని అన్ని విభాగాల వైద్యులను విధుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ, డిస్టిక్ పారామీటర్స్ నందు మన జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచడానికి ప్రయత్నం చేయాలని చెప్పారు. సిబ్బంది యొక్క హాజరు బయోమెట్రిక్ విధానంలో నూరు శాతం ఉండాలని, దాని ప్రకారమే వేతనాలు చేయాలని చెప్పారు. బయోమెట్రిక్ లేని చోట సంబంధిత డ్రాయింగ్ ఆఫీసర్లు తప్పుడు అటెండెన్స్ ఇస్తే దానికి వారే బాధ్యులను చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో ఆసుపత్రి పనులు ఎంత జరిగినవి ఇంకా ఎంత పెండింగ్ ఉన్నది నివేదికలను అందచేయాలని చెప్పారు. వైద్య శాఖ ప్రతి పారామీటర్స్ పై ప్రతి నెలా సమీక్షా సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని చెప్పారు. వ్యాధులు ప్రబలే కాలమని అత్యవసర మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని చెప్పారు. ఆసుపత్రుల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని పేర్కొన్నారు. తన ఆకస్మిక తనిఖీలో అపరిశుభ్రత ఉంటే చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె.వి.ఎల్ శిరీష, డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్. ఓ లు డాక్టర్ సుకృత, డాక్టర్ రాజ్ కుమార్, కొత్తగూడెం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ కుమారస్వామి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. లక్ష్మణ్ రావు, డి సి హెచ్ ఎస్, రవి బాబు, ఎం సి హెచ్ రామవరం డాక్టర్ సరళ, పాల్వంచ, మణుగూరు, బూర్గంపాడు, అశ్వరావు పేట, ఇల్లందు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల పర్యవేక్షకులు, టిఎస్ఎంఐడిసి ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# గార్లొడ్డు యువకుడికి ఎస్ఐ కొలువు

ఏన్కూరు, ఆగస్టు 8, (మనం న్యూస్): తాజాగా విడుదలైన ఎస్ఐ ఫలితాల్లో మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామానికి చెందిన బంగారు కిషోర్ ఎస్ఐ కొలువుకు ఎంపికయ్యాడు. ఆదివారం పోలీస్ శాఖ విడుదల చేసిన ఫలితాల్లో ఎస్ఐ ఉద్యోగం సంపాదించాడు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి, ఎలక్ట్రికల్స్‌లో బీటెక్ పూర్తి చేసి, హైదరాబాదులో గ్రూపు1 పరీక్షలకు శిక్షణ తీసుకుంటూ తొలి ప్రయత్నంలోనే ఏఆర్ విభాగం నుండి ఎస్ఐగా ఎంపికయ్యాడు. తన తండ్రి బంగారు వెంకటేశ్వర్లు పాలు అమ్ముతూ తమని చదివించాడని, ఆయన ప్రోత్సాహంతోనే ఎస్ఐ ఉద్యోగం సాధించానని, తన విజయానికి సహకరించిన గురువులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కిషోర్ కు గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.

# నేడు జిల్లాలో కెటిఆర్ పర్యటన

- ఐటి హబ్, ఎస్ఎంసి కార్యాలయం, మినీ ట్యాంక్ బండ్‌ల ప్రారంభానికి సర్వం సిద్ధం
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేలు, కలెక్టర్, సిపి

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 8 (మనం న్యూస్): రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు బుధవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమీపంలో నూతనంగా నిర్మించిన ఐటి హబ్‌ను ప్రారంభించనున్నారు. అలాగే ఉపాధి శిక్షణ సంస్థ కార్యాలయ భవనాన్ని, దుబ్బ, వర్ని రోడ్డు, అర్సపల్లి ప్రాంతాల్లో నిర్మించిన వైకుంఠధామాలను, నగరపాలక సంస్థ నూతన భవనాన్ని, ఖిల్లా రఘునాథ చెరువు మినీ ట్యాంక్ బండ్‌లకు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అలాగే మున్సిపల్ కార్మికులతో కలిసి శ్రీ రామ గార్డెన్‌లో సహపంక్తి భోజనం చేయనున్నారు. కెటిఆర్ పర్యటనను పురస్కరించుకుని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, నగర మేయర్ దండు నీతూకిరణ్, కమిషనర్ ఎం.మకరంద్ లతో కలిసి ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు, కలెక్టర్ మంత్రి పర్యటించనున్న ప్రాంతాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా మంత్రి హాజరవుతుండడంతో, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని హెలిప్యాడ్‌ను సందర్శించి అధికారులకు సూచనలు చేశారు. ఎలాంటిలోటుపాట్లకు తావులేకుండా మంత్రి కేటీఆర్ పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రతా పరంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి సభ్యులు బాజిరెడ్డి జగన్, అదనపు డీసీపీ జయరాం, ఏ.సి.పి కిరణ్ కుమార్, ఆర్ అండ్ బీ ఎస్.ఈ రాజేశ్వర్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మురళీ మనోహర్ రెడ్డి, నగర పాలక సంస్థ ఇంజినీర్ రషీద్, ట్రాన్స్ కో ఏ.డీ.ఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.






## ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులపై డిఇవోకు ఫిర్యాదు



నిజామాబాద్, ఆగస్టు 8. (మనం న్యూస్): ఆర్మూర్ పట్టణానికి చెందిన ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు సత్య రమేష్, టి.సునీతలు సిఎస్ఐ చర్చిలో కీలక పదవులు నిర్వహిస్తూ మత ప్రచారం చేస్తున్నారని రాపల్లి సుకుమార్ దీపక్ జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గ ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న సత్య రమేష్, ఆర్మూర్‌లోని సైదాబాద్ కాలనీలో గల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న టి.సునీత సిఎస్ఐ సెంట్ పీటర్ చర్చిలో కీలక పదవుల్లో ఉన్నారన్నారు. సత్య రమేష్ చర్చిలో స్టువర్డ్‌గా, టి. సునీత చర్చిలో సండే స్కూల్ టీచర్‌గా పని చేస్తున్నారన్నారు. క్రైస్తవ మతాన్ని స్వీకరించామని పేర్కొంటూ నిజమైన క్రైస్తవులను చర్చి పదవుల నుంచి తొలగిస్తున్నారన్నారు. వీరు మత ప్రచారం చేస్తు న్నారని వీరికి పాస్టర్ అండగా నిలుస్తున్నారు. చర్చిలోనీ అకౌంట్స్‌లో అవకతవకలు జరగడానికి వీరు సహకరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులైన వీరిద్దరిపై చర్యలు తీసుకొని నిజమైన క్రైస్తవులకు న్యాయం చేయాలన్నారు.

## సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్



పెద్దపల్లి,ఆగస్టు 08. (మనం ప్రతినిధి): సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ మంగళవారం సీఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు సకాలంలో గడువులోగా సీఎంఆర్ పూర్తి చేయాలని ఖరీఫ్ 21-22, రబీ 2021-22 సీఎంఆర్ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. అలాగే ఖరీఫ్ 2022-23 సంబంధించి సీఎంఆర్ గడువులోగా పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఖరీఫ్ 2022-23నకు సంబంధించి 62రా రైస్ మిల్లులు ఇప్పటి వరకు ఎలాంటి సీఎంఆర్ డెలివరీ చేయలేదని, తక్షణమే సీఎంఆర్ రైస్ డెలివరీ మొదలు పెట్టాలని, ప్రతిరోజు మిల్లులు నడపాలని లేనిచో చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగంపెంచి లక్ష్యం మేరకు సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని, ఖరీఫ్ పంటకు సంబంధించిన పెండింగ్ ఉన్న సీఎంఆర్ రైస్ డెలివరి దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ మిల్లర్లు సైతం నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైస్ డెలివరి చేయాలని సూచించారు. జిల్లాలో ఖరీఫ్ పంటకు సంబంధించి ఇప్పటి వరకు మిల్లింగ్ ప్రారంభించని రైస్ మిల్లర్లతో మిల్లుల వారిగా చర్చిస్తూ త్వరితగతిన ప్రారంభించి రైస్ డెలివరీ ప్రక్రియ ప్రారంభించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా మేనేజర్ సివిల్ సప్లై శ్రీకాంత్, సివిల్ సప్లై డిప్యూటీతహశీల్దార్‌లు, మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి, ఎంబిసి కులవృత్తిదారులకు రూ.లక్ష గ్రాంట్ పంపిణీ చేసిన కెటిఆర్

రాజన్న సిరిసిల్ల ఆగస్ట్ 8, (మనం న్యూస్): జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని ఆరువందల మంది బిసి, ఎంబిసి కులవృత్తి దారులకు ప్రభుత్వం నుండి మంజూరైన లక్ష రూపాయల గ్రాంట్ చెక్కులను మంగళవారం మంత్రి కె టిఆర్ పంపిణీ చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు, రాష్ట్ర పవర్‌లూం, టెక్స్ టైల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, కలెక్టర్ అనురాగ్ జయంతి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మున్సిపల్ చైర్ పర్సన్‌లు జిందం కళా చక్రపాణి, రామతీర్థపు మాధవి, అదనపు కలెక్టర్‌లు బి.సత్య ప్రసాద్, ఎన్ ఖీమ్యా నాయక్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల కార్యవర్గ సమావేశం



ఆర్మూర్, ఆగస్టు 8. (మనం న్యూస్): ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయిబాబ గౌడ్ అధ్యక్షతన మంగళవారం పట్టణ, మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మాజీ అధికార ప్రతినిధి మార చంద్రమోహన్, పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్ పాల్గొన్నారు. అనంతరం చంద్రమోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గానికి కంచుకోట అని, సురేష్ రెడ్డి, ఆకుల లలిత వంటి నాయకులు పార్టీ వదిలి వెళ్లి పోవటంతో కొద్దిగా బలహీన పడిన మాట వాస్తవమన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఇక్కడ ఉన్న నాయకులు కార్యకర్తలు పార్టీ ఏ పిలుపు ఇచ్చిన విజయవంతం చేశారు అని, అధికార పార్టీ ఎమ్మెల్యే కేసులతొ కక్షసాధించిన వేధించిన తట్టుకొని పార్టీని కాపాడారన్నారు. ఎన్నికలు వస్తున్నాయి అంటే మత విద్వేషాలు రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ది పొందాలని బిజెపి చూస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే దౌర్జన్యం దోపిడీ ఎక్కువ అయ్యాయని, ఎంపి అరవింద్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఇక్కడ కుస్తీ హైదరాబాద్‌లో దోస్తీ చేస్తూ ఫైవ్ స్టార్ హోటల్లో మీటింగ్లు పెట్టుకుంటూ పార్టీలు చేసుకుంటు కాంగ్రెస్ పార్టీని గెలవకుండా ఒక్కటి అయ్యారని ఆరోపించారు. రానున్న ఎన్నికలో అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చిన కలిసి పనిచేసి ఘన విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్ మాట్లాడుతూ రానున్న 100 రోజులు మనకు కీలకం అని ఈరోజు ఇక్కడ ఉన్న మీ వల్లే పార్టీ బలంగా ఉందని, ఆ బలం చూసి రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తుండటంతొ పార్టీలో చేరటానికి కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ టికెట్ కొరకు చాలా మంది ఆశావాహులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. ఇప్పటినుండి అభ్యర్థి ఎవరు అని చూడకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ జెండా కింద పార్టీ గెలుపు కోసం పని చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబా ఖాన్, గంగాధర్ గౌడ్,విట్టం జీవన్, వెంకట్రాంరెడ్డి, మీర్ మాజీద్, రాజేశ్వర్, ముక్కెర విజయ్, భూమేశ్వర్, చిన్నారెడ్డి, రవి ప్రకాష్, మహామూద్ అలీ, ప్రమోద్, మంథని చిన్నారెడ్డి, జిమ్మి రవి, మందుల పోశెట్టి, మీసాల రవి, బట్టు శంకర్, కిషన్, ప్రవీణ్, రవి,మల్లారెడ్డి, అమృత్ రావు, గంగాధర్, నర్సారెడ్డి, పాషా, హబీబ్, ఉదయ్, ప్రసాద్, పోశెట్టి, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, భావేశ, విజయ్, కిషోర్, సల్మాన్, సోహైల్, శ్రీనివాస్, భగత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అఖిల్, రాజేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కూనారం భూములను పేదలకు పంచాలి

- మావోయిస్టు నేత వెంకటేశ్ లేఖ

పెద్దపల్లి,ఆగష్టు 08. (మనం ప్రతినిధి): జిల్లాలోని పెద్దపల్లి నియోజకవర్గం కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామంలోని ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని మావోయిస్టు పార్టీ జెఎండబ్ల్యూపీ డివిజన్ కమిటి కార్యదర్శి వెంకటేశ్ డిమాండ్ చేస్తూ లేఖ విడుదల చేశారు. వెంకటేశ్ పేరిట మంగళవారం విడుదల చేసిన లేఖలో కూనారం భూములకు సంబంధించి పలు విషయాలను వెల్లడించారు. కూనారం గ్రామంలో 12వందల ప్రభుత్వ భూములు ఉండగా దాదాపు 600 ఎకరాల భూములను పేద, మధ్య తరగతి ప్రజలు చాలా కాలంగా ఎకరం, రెండెకరాల చొప్పున కబ్జా చేసుకుని దున్నుకుంటున్నారని, ఆభూములను వాళ్లే దున్నుకోవాలని స్పష్టం చేశారు. అలాగే మిగతా 600ఎకరాల భూములను భూస్వాములైన దండ నర్సింహారెడ్డి 200 ఎకరాలు, గీట్ల రాజేందర్‌రెడ్డి 60 ఎకరాలు, గీట్ల నిర్మల 60 ఎకరాలు, గొర్ల సుదర్శన్ 30 ఎకరాలు, మిగిలిన భూములను పలుకుబడి ఉన్న పెద్దలు ఆక్రమించినట్లు తాను విడుదల చేసిన లేఖలో ఆరోపించారు. ఈభూములను ఎల్ రాజయ్యకు 30ఎకరాలు, శ్రీనివాస్‌కు 30ఎకరాలు అమ్మారని, సదరు భూములను 200మందికి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం జీఓ ఇచ్చిందని, అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కలిసి ఆభూములను తిరిగి పేదలకు ఇప్పిస్తామని చెప్పి ముఖం చాటేసి భూస్వాముల పక్షానే నిలిచారని ఆరోపించారు. భూములను ఆక్రమించిన భూస్వాములు, పెత్తందార్లు ఆభూములు సాగు చేయడం నిలిపివేయాలని, లేనిచో తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆలేఖలో హెచ్చరించారు. పోరాటి ఆక్రమించిన భూములకు పట్టాలు చేయిస్తామని ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారిపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, లేనిచో ప్రజలు క్షమించే పరిస్థితి ఉండదని లేఖలో పేర్కొన్నారు. అలాగే మాజీ విలేకరి కట్ట నరేంద్రచారి, కంది చొక్కారెడ్డిలు పెద్దపల్లి పట్టణం, దాని చుట్టు ప్రక్కల ఉన్న వివాదస్పద భూములను అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారుల అండదండలతో కొనుగోలు చేసినట్లు దొంగ పట్టాలు చేయించి, అమాయక ప్రజలకు అంటగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లీం వ్యక్తి భూమిని కొనుగోలు చేశానని నమ్మించి ప్లాట్లుగా మార్చి అమ్మారని, తీరా ఆభూమిలో ఇల్లు కట్టుకుందామని పోగానే, పట్టాదారు వచ్చి ఈభూములు మావేనని చెప్పడంతో కొనుగోలు చేసిన వారు నష్టపోవాల్సి వచ్చిందని వివరించారు. అలాగే పెద్దపల్లి మండలం బొంపల్లి, కాసులపల్లి, గౌరెడ్డిపేటలలో ఉన్న దేవాదాయ భూములను సైతం దొంగ పట్టా చేసుకొని ఆక్రమిస్తూ అక్రమంగా అమ్ముకుంటున్నారని లేఖలో తెలిపారు. ఒకే ప్లాటును ఇద్దరు, ముగ్గురికి అమ్ముతూ మోసం చేస్తున్నారని, ప్రజలు కొనుగోలు చేసిన భూములను తిరిగి డబ్బులు చెల్లించాలని, లేనిచో తీవ్ర పరిణామాలు ఉంటాయని వారిని మావోయిస్టు నేత వెంకటేశ్ తాను విడుదల చేసిన లేఖలో హెచ్చరించారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) మహాసభను విజయవంతం చేయాలి



మరిపెడ, ఆగస్టు (మనం న్యూస్): ఈనెల 13న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా మహాసభను విజయవంతం చేయాలని మరిపెడ ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు గం. దసిరి రవి, మండల అధ్యక్షుడు అక్తర్ పాషా పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. 13న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ద్వితీయ మహాసభ ను ఏర్పాటు చేస్తున్నామని, ఈ మహాసభకు రాష్ట్ర సీనియర్ జర్నలిస్టులు ( యూనియన్ నాయకులు) హాజరుతున్నట్లు తెలిపారు.మరిపెడ మండలంలోని సంఘానికి సంబంధించిన ప్రతి జర్నలిస్టు ఈ మహాసభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసంపాదకులు మహ్మద్ రియాజ్ పాషా, జర్నలిస్టులు వంకాయలపాటి తిరుమల రావు, జిన్నా లచ్చయ్య, చంద్రశేఖర్, బోడ నాగేందర్, మచ్చ రాజేష్, మాలోత్ తిరుపతి,బోడ శీను తదితరులు ఉన్నారు.

## వీరారంలో కేంద్ర బృందం పర్యటన




మరిపెడ, ఆగస్టు 8 (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామపంచాయతీలో మంగళవారం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ (ఎస్ఎసీజీ) కేంద్ర బృందం సభ్యులు పర్యటించారు. గ్రామపచాయతీలో స్థానిక అధికారులతో ప్రతీ ఇంటికి వెళ్లి వ్యక్తిగత మరుగుదొడ్డి, ఇంకుడు గుంత, చెత్త సేకరణ, మురికి కాల్వతోపాటు విధుల్లో పర్యటించి పారిశుధ్య పనులు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, ఎంపీడీవో ధన్సింగ్, స్థానిక సర్పంచ్ పద్మ హరి, ఎంపీటీసీ సభ్యులు జిక్కి నారాయణ, వీరారం బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మునేష్, ఇంచార్జీ ఎంపీవో రామకృష్ణ, ఏపీవో మంగమ్మ,ఎపీఎం రాములు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రమేష్, లెనిన్, రామోజీ, ఉమేష్, దశరథ్ నరేష్, పాల్గొన్నారు.

## సెల్ టవర్‌పై ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నిజామాబాద్ రూరల్, ఆగస్టు 8. (మనం న్యూస్): నిజామాబాద్ నగర శివారులోని ఖానాపూర్ వ్యవసాయ భూమిలోని సెల్ టవర్‌పెకి ఎక్కి ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడాడు. దుబ్బాలోని పవన్ నగర్ ప్రాంతానికి చెందిన నవీన్ (33) గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఆఫీస్ సబ్ ఆర్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గత మూడు నెలలుగా వేతనం రాకపోవడంతో మనస్థాపానికి గురయ్యాడు. ఇందుకుతోడు అనారోగ్య సమస్య ఆర్థిక ఇబ్బందులుతోడు కావడంతో జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. సోమవారం ఉదయం ఇంటి నుండి వెళ్లిన నవీన్ రాత్రి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఉదయం కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతుకుతుండగా ఖానాపూర్ శివారులోని వ్యవసాయ భూమిలో పైకెక్కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని కనిపించాడు. ఘటన స్థలానికి చేరుకున్న రూరల్ పోలీసులు మృతదేహాన్ని కిందికి దింపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పంచ నామా నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. మృతుడు నవీన్‌కు భార్య ఇద్దరు కుమారులున్నారు.

## ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే బాజి రెడ్డి చేయూత



నిజామాబాద్ రూరల్, ఆగస్టు 8. (మనం న్యూస్): నిజామాబాద్ రూరల్ మండలం చల్లగర్గ గ్రామ పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ 10 లక్షలు రూపాయలు మంజూరు చేశారు. గుడి నిర్మాణానికి సహకరించాల్సిందిగా చల్లగర్గ ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్యేను కోరగా, స్పందించిన ఎమ్మెల్యే బాజిరెడ్డి వెంటనే నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధితునికి ఎల్‌వోసి అందించిన మంత్రి ప్రశాంత్ రెడ్డి



భీంగల్, ఆగస్టు 8 (మనం న్యూస్): ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో అనారోగ్యానికి గురై సర్జరీ కోసం నిమ్స్ హాస్పిటల్‌లో చేరిన మెండోరా మండల కేంద్రానికి చెందిన రాజ్ కుమార్‌కు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి రెండు లక్షల రూపాయల విలువైన ఎల్‌ఓసిని మంగళవారం అందించారు. హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో బాధితుని కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసిని అందజేశారు.

## బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



బోధన్, ఆగస్టు 8. (మనం న్యూస్): సంఘటితం, సమానత్వం, రాజ్యాధికార సాధన కోసం ఈ నెల 13న జరిగే ఛలో కోరుట్ల పద్మశాలి బహిరంగ సభ పోస్టర్‌ను జిల్లా పద్మశాలి సంఘం ప్రధానకార్యదర్శి పులగం హనుమాండ్లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మెరుగు లక్ష్మీనారాయణ, లోల శంకర్,గంగుల లక్ష్మణ్,బోధన్ నియోజకవర్గ పద్మశాలి అధ్యక్షుడు మేక సంతోష్, ప్రధానకార్యదర్శిలోకం శ్రీనివాస్,బోధన్ పట్టణ పద్మశాలి అధ్యక్షుడు గంగుల దేవిదాస్,బోధన్ మండల అధ్యక్షుడు రవీందర్, ఎడపల్లి మండల అధ్యక్షుడు గజం అనంత స్వామి,జిల్లా యువజన కార్యవర్గ సభ్యులు బొడ్డు సురేష్, కౌన్సిలర్ వినోద్, ప్రచార కార్యదర్శి గొనె ప్రవీణ్‌కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

## నిరుపేద సరస్వతి పుత్రునికి ఎమ్మెల్సీ కవిత చేయూత



నిజామాబాద్, ఆగస్టు 8. (మనం న్యూస్): ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరోసారి ఉదారతను చాటుకున్నారు. నిజామాబాద్‌కు చెందిన ఓ నిరుపేద యువకునికి ఉన్నత విద్యాభ్యా సం కోసం ఆర్థిక చేయూత అందించి మానవత్వాన్ని ప్రదర్శించారు. నగరానికి చెందిన సామల రితీష్‌కు అమెరికాలోని నార్త్ వెస్ట్ యూని వర్సిటీలో గ్రాడ్యుయేషన్ సీటు లభించింది. కానీ చిరు ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించే రితీష్ తండ్రి తన కొడుకుని అమెరికాకు పంపించే స్తోమతలేక ఇబ్బందుల పాలవుతున్నారు. తన పరిస్థితిని వివరిస్తూ రితీష్ కవితను ఆశ్రయించారు. తక్షణమే స్పందించిన ఆమె సదరు యువకుడు అమెరికాకు వెళ్లేందుకు అవసరమయ్యే ఖర్చును భరిస్తూ, సొంత ఖర్చులతో విమాన టికెట్లను అందించారు. ఈ సంద ర్భంగా రితీష్ మాట్లాడుతూ తనకలను సాకారం చేసుకునేందుకు ఆర్థికంగా చేయూతనందించిన ఎమ్మెల్సీ కవితకు ధన్యవాదాలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి రూ. 55వేల ఆర్థిక సాయం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08 (మనం న్యూస్) : పట్టణంలోని22వ. వార్డుకు చెందిన ఫొటో గ్రాఫర్ కీర్తిశేషులు కొమ్ము శ్రీను కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహకారంతో రూ. 55వేల ఆర్థిక సాయాన్ని నియోజకవర్గ సమన్వయ కర్త ప్రమోద్ కుమార్ రెడ్డి మంగళవారం అందజేశారు. వనపర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పలుస రమేష్ మాట్లాడుతూ మంత్రి నిరంజన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ బడుగు, బలహీన వర్గాలను ఆదుకునేందుకు ఎల్లవేళలా సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఎన్నికల సమన్వయకర్త అరుణ్ ప్రకాష్, 22వ. వార్డు కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి, సూర్యవంశం గిరి, సబ్బిరెడ్డి, యుగందర్ రెడ్డి, పట్టణ ఫొటో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు సూగూరు రాము, టిఆర్ఎస్ నాయకులు మెకానిక్ శ్రీను, విక్రమ్, యూత్ నాయకులు మంద రాము, జి.వి. ప్రశాంత్, మోహన్, నాగరాజు, ఫొటో వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చిత్రపటానికి పాలాభిషేకం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08 (మనం న్యూస్) : ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ఉద్యోగంతోపాటు వారి ఉద్యోగ భద్రత, పెన్షన్లు, ప్రమోషన్లకు ఆమోదం తెలపడంతో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ చిత్ర పటానికి పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కల్పన మాట్లాడుతూ... ఆర్టీసీ డిపోకు నేషన్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షునిగా 12 ఏళ్లపాటు కార్మికులకు అండగా నిలబడ్డ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు బి. కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను గుర్తించిన గవర్నర్ భవిష్యత్తులో కార్మికులకు ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వ అధికారులను ఒప్పించి బిల్లుకు ఆమోదం తెలపడం అభినందనీయమన్నారు. ఆర్టీసీ కార్మికుల తరపున అనేక ఉద్యమాలు చేసి విజయం సాధించినందుకు బిజెపి నాయకులు స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు, బండారు కుమారస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, సుమిత్రమ్మ, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బచ్చు రాము, పట్టణ అధ్యక్షులు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి రాధమ్మ, జిల్లా కార్యదర్శి పద్మమ్మ, లక్ష్మి, మహిళా మోర్చా పట్టణ నాయకులు అనుజ్ఞ రెడ్డి, కో-కన్వీనర్ ప్రవీణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాము రాయన్న సాగర్, ఐటి సెల్ కన్వీనర్ విజయ్, శక్తి కేంద్రం ఇన్‌ఛార్జీ మహేష్, బిజెవైఎం నాయకులు రఘు తదితరులు పాల్గొన్నారు.

## కొండా రతన్ రెడ్డికి మంత్రి ఘన సన్మానం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08, (మనం న్యూస్) : ఫ్రాన్స్ దేశంలో మాస్టర్ డిగ్రీ రెండేళ్ల కోర్సు పూర్తి చేసుకొని తిరిగి ఇండియాకు వచ్చిన వనపర్తి పాతకోటకు చెందిన కీర్తిశేషులు జయరెడ్డి మనవడు కె యుగంధర్ రెడ్డి కె రజిత రెడ్డిల కుమారుడు రతన్ రెడ్డిని శాలువాతో మంత్రి నిరంజన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. ఫ్రాన్స్ దేశంలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు చాలా అరుదుగా వెళ్తుంటారని, ఇందులో మన జిల్లా వాసి రతన్ రెడ్డికి అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వపడే స్థితికి చేర్చాలని పిలుపునిచ్చారు. ఫ్రాన్స్ దేశంలోనే రతన్ రెడ్డికి 40లక్షల వార్షిక ప్యాకేజీతో విన్సీ ఎయిర్ పోర్టులో పని చేసేందుకు అవకాశం లభించిందని రతన్ రెడ్డి తల్లిదండ్రులు తెలిపారు. కార్యక్రమంలో కె. విజయ్ కుమార్ రెడ్డి, కె. సూర్యరెడ్డి, కె. జయంత్ రెడ్డి, జెసి రెడ్డి, కె శంకురెడ్డి, కె, మల్లిరెడ్డిలు పాల్గొన్నారు.

## సైన్స్ ఉపాధ్యాయునికి ఇస్రో ప్రశంసా పత్రం

- జిల్లా విద్యాధికారి గోవింద రాజు

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 08 (మనం న్యూస్) : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ నుండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు కె. సురేష్ బాబుకు పంపిన ప్రశంసా పత్రాన్ని జిల్లా విద్యాధికారి గోవిందరాజు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ.. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) శ్రీహరికోట వారు గత నెల 19 నుండి 23 వరకు అంతరిక్ష పరిశోధనపై ఉపగ్రహాల తయారీ, రాకెట్లు ఉపయోగించే విధానం, వాటి అనువర్తనాల గురించి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. శిక్షణలో జిల్లా నుండి సైన్స్ ఉపాధ్యాయుడు కె. సురేష్ బాబు పాల్గొని విజయవంతంగా పూర్తి చేసినందుకు ఇస్రో సంస్థ ప్రశంసా పత్రం పంపడం పట్ల అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగరాజు, స్ట్రాంగ్ టీచ్ వెంకటేశ్వర్లు శెట్టి, ఉపాధ్యాయులు మురళీ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ విశ్వాసమే ఆయుధం

- రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి






వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08 (మనం న్యూస్) : ప్రతి మనిషి పట్టుదలతో పని చేయాలని, పరీక్షలకు తట్టుకొని జీవితంలో నిలబడాలని, మన ఆత్మ విశ్వాసమే మనకు ఆయుధమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఎలక్ట్రీషియన్, ప్లంబ్లింగ్ కార్మికులు మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో అందరూ కలిసి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, బిఆర్ఎస్ పార్టీలోకి అందరినీ ఆహ్వానిస్తున్నానని తెలిపారు. నా గెలుపు మీ గెలుపే అని, వనపర్తి నియోజకవర్గానికి ఏమి తేవాలని, ఎలా అభివృద్ధి చేయాలన్నదే నా లక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల, పట్టణాల రూపురేఖలు మారాయని, ఒక్క సారి మార్పు మొదలయ్యాక దాన్ని ఎవ్వరూ ఆపలేరన్నారు. 9ఏళ్లల్లో తెలంగాణ దేశంలో నెంబర్-1గా నిలిచిందన్నారు. పంటల సాగు, కరెంట్ వినియోగం, ధాన్యం ఉత్పత్తి, ఐటి, పరిశ్రమలు వంటి అన్నీ రంగాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. అటవీ ప్రాంతం 7.7 శాతం పెరిగిందని, ప్రపంచమంతా వాతావరణ సమతుల్యత మీద గగ్గోలు పెడుతున్నాయని అన్నారు. ఇంజనీరింగ్, మెడికల్, మత్స్య, వ్యవసాయ కళాశాలల ఏర్పాటుతో వనపర్తి భవిష్యత్ సమూలంగా మారబోతుందన్నారు. ఎలక్ట్రీషియన్, ప్లంబ్లింగ్ కార్మికుల భవన నిర్మాణానికి స్థలం కేటాయించి భవనం నిర్మిస్తామన్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య సాగర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో 350 మంది చేరారు. కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్ ఆర్. లోక్‌నాథ్ రెడ్డి, బిఆర్ఎస్ క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ పురుషోత్తంరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా కోరల నుండి వనపర్తిని కాపాడుకుందాం

- భారీ ఎత్తున జన చైతన్య బైక్ ర్యాలీ
- కాంగ్రెస్ నేత, ఎంపిపి తూడి మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08, (మనం న్యూస్) : వనపర్తి నియోజకవర్గాన్ని కబ్జా కోరల నుండి కాపాడుకుందామని కాంగ్రెస్ నేత, పెద్దమందడి ఎంపిపి తూడి మేఘారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఏఐసిసి కార్యాలయం ఢిల్లీ కేంద్ర కమిటీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మేఘారెడ్డి సోమవారం వనపర్తికి వస్తున్న సందర్భంగా... కార్యకర్తలు, అభిమానులు, నాయకులు జన చైతన్య యాత్ర బైక్ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ ర్యాలీ ఖిల్లాఘణపురం మండలం సోలిపూర్ మీదుగా బలిజపల్లి, గోపాల్‌పేట, వనపర్తి నుండి పెబ్బేరుకు చేరుకుంది. ఖిల్లాఘణపురం మండల కేంద్రంలో తెలుగు తల్లి విగ్రహానికి మేఘారెడ్డి పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. మాజీ జెడ్పీటిసి సభ్యులు రమేష్ గౌడ్ మేఘారెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం బుద్దారం మీదుగా గోపాల్‌పేట చేరుకొని మహాత్మాగాంధీ, అంబేద్కర్, రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ హయాంలో వనపర్తి నియోజకవర్గం నలిగిపోతుందని, వనపర్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్థానిక నాయకులు కొంతరూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ భూ కబ్జాలు చేస్తున్నారని, కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజల్లోకి వస్తున్నాని చెప్పారు. ప్రజల్లో తమ ఉనికిని కోల్పోతున్నామని గ్రహించిన నాయకులు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులపై పరోక్షంగా దాడులు చేస్తున్నారని జెడ్పీ చైర్మన్ మొదలుకొని వార్డు మెంబర్ వరకు అందరిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. స్థానికేతరుడు తప్పు చేస్తే రాష్ట్ర పొలిమేర వరకు తరిమికొట్టాలని, స్థానికుడే తప్పు చేస్తే వేయి అడుగుల లోతులో పూడ్చి పెట్టాలని సిఎం కేసీఆరే చెప్పార న్న విషయాన్ని గుర్తు చేశారు. రోడ్ల విస్తరణలో దుకాణాలు కోల్పోయిన వారందరికీ ముందు వచ్చే కాలంలో తప్పని సరిగా న్యాయం చేకూరుస్తామని, ఇష్టానుసారంగా చేపట్టిన రోడ్ల విస్తరణను అభివృద్ధి పేరుతో నిరుపేదల కడుపులు కొట్టారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారుడు సతీష్‌తోపాటు కౌన్సిలర్ బ్రహ్మం, వెంకటేష్‌లకు పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ఘణపూర్ మాజీ జెడ్పీటిసి రమేష్ గౌడ్, వనపర్తి కౌన్సిలర్లు బ్రహ్మంచారి, రాధాకృష్ణ, వెంకటేష్, పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు సత్యారెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రాక్షసుల పాలనను తరిమికొట్టాలి

- కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర
- మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షసల పానను తరిమికొట్టాలని మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ ఛైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని 6వ, 7వ. 21వ. వార్డుల్లో ఆయన మంగళవారం హాత్ సే హాత్ జోడో పాదయాత్రను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి చిన్నారెడ్డి, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కె రాములు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షసుల పాలన కొనసాగుతుందని, దళిత, గిరిజనుల కుటుంబాలకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, దళితున్ని సిఎం చేస్తానని చెప్పి ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డపై రూ. 1.52లక్షల అప్పు మోపిందని, కరెంట్, బస్సు, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచి ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని, అమరవీరుల కుటుంబాలకు సహాయం అందని ద్రాక్షగా మిగిలిపోయిందని తెలిపారు. టిఆర్ఎస్‌ను నమ్మి మోసపొవద్దని, న్యాయం జరగాలంటే మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు వేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర నాయకులు కమ్మర్‌మియా, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నదిమల్ల యాదయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరి రాములు, మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బాబా, మీడియా కో-ఆర్డినేటర్ డి. వెంకటేష్, ఓబిసి పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, గోపాల్‌పేట ప్రధాన కార్యదర్శి జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి, భాస్కర్, సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, విజయ్, గంధం లక్ష్మయ్య, గంధం చిట్టెమ్మ, అబ్దుల్లా, వెంకటేష్, ఆసీఫ్ మియా, కూరటి నరేష్, రాంబాబు, జె లీలావతి, ముని, రాములు, రమేష్, కుమార్, విజయ భాస్కర్, నిరంజన్, బాలు, నరసింహ, నవీణ్, రవి రాఘవేందర్, శివ, నాగరాజు, పల రవి, రాకేష్, వంగూరు బాలు తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగష్టు వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ కె సీతారామా రావు



నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 08; (మనం న్యూస్) : జిల్లా ప్రజలందరిలో దేశభక్తి భావాలు రేకెత్తించేలా పంద్రాగష్టు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ) కె సీతారామా రావు జిల్లా అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై సంబంధిత జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ మంగళవారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ మైదానంలో 77వ. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే వేడుకల్లో దేశభక్తి ఉట్టిపడేలా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఇఓను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిభింబించేలా వ్యవసాయం, డిఆర్‌డిఏ, వైద్యం, అటవీ, ఐసిడిఎస్, ఎస్సీ కార్పొరేషన్, హార్టికల్చర్ తదితర అన్నీ సంక్షేమ శాఖల అభివృద్ధిపై ఏర్పాట్లు చేసేలా శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా ఆకట్టుకునేలా ఉండాలని సూచించారు. జిల్లా అభివృద్ధిపై ముఖ్య అతిథి సందేశ బుక్‌లెట్‌ను సిద్ధం చేసి నేడు సాయంత్రంలోగా అందజేయాలని సిపిఓను ఆదేశించారు. ముఖ్య అతిథులకు, జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓకు సూచించారు. ఉత్తమ సేవల ప్రశంసా పత్రాల జారీకి ఒక్కో శాఖ నుండి ఒక్కరికి మాత్రమే జాబితాను తయారు చేసి పంపాలని అధికారులను ఆదేశించారు. మైక్ సౌండ్ ఏర్పాట్లను పర్యవేక్షించాలని డిఆర్వోను ఆదేశించారు. వేడుకలకు హాజరైన అతిథులకు, విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ అందజేయాలని సివిల్ సప్లై శాఖకు సూచించారు. సమావేశంలో కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, ఏఆర్‌డిఎస్‌డి నరసింహ చారి, ఆర్డీఓ వెంకటరెడ్డి, సి-సెక్షన్ తహసీల్దార్ జాకీర్ అలీ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 'గృహలక్ష్మి' 10లోగా దరఖాస్తు చేసుకోవాలి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08 (మనం న్యూస్) : గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు నిర్మించుకోడానికి ఈ నెల 10లోగా దరఖాస్తులు చేసుకొని ఎంపిడిఓ కార్యాలయంలో లేదా మున్సిపల్ కార్యాలయంలో లేదా కలెక్టరేట్‌లో ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెల్లరేషన్ కార్డులు ఉన్న పేద గృహిణులు, ఒంటరి మహిళలు సొంత ఇళ్లు నిర్మించుకునేందుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇళ్లు లేని పేదలకు ప్రభుత్వం రూ. 3లక్షల ఆర్థిక సాయంను సబ్సిడీపై అందజేస్తుందన్నారు. నియోజకవర్గం నుండి 3వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధి చేకూరుస్తుందన్నారు. మూడు లక్షలను మూడు విడతల్లో మంజూరు చేస్తుందన్నారు. అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల పేద మహిళలు తగిన ఆధారాలతో దరఖాస్తు రాసి ఇవ్వొచ్చని తెలిపారు. 10లోపు వచ్చిన దరఖాస్తులను వెంటనే స్క్రూటీని చేసేలా ఎంపిడిఓలకు, మున్సిపల్ కమిషనర్లకు తగు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.

## సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిఐగా రవిపాల్

- జిల్లా ఎస్పీకి పుష్పగుచ్చం అందజేసి బాధ్యతల స్వీకరణ



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08 (మనం న్యూస్) : రాష్ట్రంలో సాధారణ బదిలీల్లో భాగంగా వనపర్తి సెంట్రల్ క్రైమ్ స్టేషన్(సి.సి.ఎస్) సి.ఐగా పని చేస్తున్న శ్రీనివాసచారి బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో హైదరాబాద్ నుండి వనపర్తికి సిసిఎస్ సిఐగా రవిపాల్ బదిలీపై వచ్చారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సిసిఎస్ సిఐగా రవిపాల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. గతంలో హైదరాబాద్, బేగంపేట్, చత్రినక, సిసిఎస్‌గా విధులు నిర్వర్తించి ఇటీవలే సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది వనపర్తి జిల్లా సిసిఎస్ సి.ఐగా బాధ్యతలు స్వీకరించడం అభినందనీయమన్నారు. ప్రజల ఫిర్యాదుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్య పరిష్కరించేలా హామీ ఇస్తూ బాధితులకు ధైర్యాన్ని కల్పిస్తూ విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎటువంటి పెండెన్సీ లేకుండా చూడాలని, త్వరితగతిన దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు.

## కాంగ్రెస్ పరిస్థితి దయ్యాలు వేదాలు వల్లించినట్లే

- బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 08 (మనం న్యూస్) : కాంగ్రెస్ నాయకుల పరిస్థితి దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని బిఆర్ఎస్‌జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సబ్‌కాంట్రాక్టర్లను నిలువునా ముంచెత్తిన, కాంట్రాక్టర్, నయాపైసా పెట్టుబడి లేకుండా రియల్ ఎస్టేట్ దందాలు చేసి పెట్టుబడి పెట్టిన వాళ్లని ఇంటి చుట్టూ తిప్పించుకుంటూ ముప్పుతిప్పలు పెడుతున్న వాళ్లు, కార్యకర్తల బతుకులు బాగు చేయని నాయకులతో జతకూడి నీతి వాక్యాలు వల్లిస్తూ తిరగడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. సబ్ కాంట్రాక్టర్లను, రియల్ ఎస్టేట్ పెట్టుబడిదారులను ముంచినట్లు ప్రజలను మభ్యపెట్టడం అంత తేలిక కాదన్నారు. మసకబారిన గతానికి కాంతులీడుతున్న ప్రస్తుతానికి ఉన్న బేధం ఏమిటో ప్రజలు స్పష్టంగానే గమనిస్తున్నారని తెలిపారు. దూర దృష్టితో ప్రజల మేలు కోసం అభివృద్ధి పనుల సాధనలో మంత్రి, ఎమ్మెల్యే సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో పోటీ పడలేని వారు అధికారం కోసం తాపత్రయపడడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తమ బతుకులు జీవన ప్రమాణాలు ఆరోగ్యకరమైన స్థితిలో బాగు చేయడానికి నిశ్నాతుడైన వైద్యుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఉండగా... ప్రజలు మిడిమిడి పరిజ్ఞానం గల నాటువైద్యులను ఆశ్రయించే స్థితిలో లేరనే విషయాన్ని గుర్తెరిగి మాట్లాడితే బాగుంటుందని సూచించారు.

## మిరుదొడ్డిలో 108 ఆంబులెన్స్ సదుపాయం కల్పించాలి

- ఎంపిటిసి - 1 సుతారి నర్సింలు

మిరుదొడ్డి, ఆగస్టు 08, మనం న్యూస్ఫ మిరుదొడ్డి మండల కేంద్రంలో 108 ఆంబులెన్స్ అందుబాటులో ఉంచాలని ఎంపిటిసి - 1 సుతారి నర్సింలు అన్నారు. మంగళవారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ మిరుదొడ్డి నుండి సుమారు 15 కి.మీ.ల దూరంలో ఆంబులెన్స్ ఉండడంతో అత్యవసర సమయంలో మిరుదొడ్డి గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇట్టి విషయంపై ఎన్నిసార్లు మంత్రులకు, ఎమ్మెల్యేలకు, అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా మిరుదొడ్డి మండల కేంద్రంలో 108 ఆంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. మండల ప్రజల దృష్ట్యా తప్పకుండా 108 వాహనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



బాబర్‌ను ప్రేమిస్తున్నా.. అతడిని పెళ్లి చేసుకోవాలని ఉంది..

## పాక్ మాజీ క్రికెటర్ వ్యాఖ్యలు వైరల్

పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజాం లంక ప్రీమియర్ లీగ్‌లో అదరగొడుతున్నాడు. గత మ్యాచ్‌లో సెంచరీతో అతను కొలంబో స్ట్రయికర్స్‌ను గెలిపించాడు. అద్భుతంగా ఆడుతున్న ఆజాంపై పీసీబీ మాజీ అధ్యక్షుడు రమీజ్ రజా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కామెంటరీ బాక్స్‌లో ఉన్న అతను బాబర్ గురించి ఏం అన్నాడంటే..? బాబర్ను ప్రేమిస్తున్నా, అతడిని పెళ్లి చేసకోవాలని ఉంది అని రజా అన్నాడు. దాంతో, అతడి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బాబర్ అజాం ఈమధ్యే అరుదైన ఫీట్ సాధించాడు. లంక ప్రీమియర్ లీగ్‌లో తొలి సెంచరీ కొట్టిన అతను టీ20ల్లో పదో సెంచరీ ఖాతాలో వేసుకున్నాడు. దాంతో, పొట్టి క్రికెట్‌లో 10కి పైగా సెంచరీలు బాదిన వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్ రికార్డు సమం చేశాడు. అయితే.. ఈ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీల రికార్డు మాత్రం గేల్ పేరిటే ఉంది. పొట్టి ఫార్మాట్‌లో బాబర్‌కు గొప్ప రికార్డు ఉంది. ఈ స్టార్ ఆటగాడు 52 ఇన్నింగ్స్‌లోనే 2వేల పరుగులు కొట్టాడు. అంతేకాదు ఒక వరల్డ్ కప్‌లో నాలుగు హాఫ్ సెంచరీలు, 303 పరుగులతో మరో రికార్డు నెలకొల్పాడు. నిరుడు బాబర్ సారథ్యంలోని పాక్ ఫైనల్ చేరింది. అయితే.. ఇంగ్లండ్ జట్టు చేతిలో అనూహ్యంగా 5 వికెట్ల తేడాతో ఓడిపోయింది.

ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో ఇండియన్ కారు డ్రైవర్ కొడుకు..

# వరల్డ్ కప్ కోసం కంగారూల మాస్టర్ ప్లాన్!

భారత్ వేదికగా జరిగే ప్రతిష్ఠాత్మక వన్డే ప్రపంచకప్ కోసం ఆస్ట్రేలియా అస్త్రశస్త్రాలతో సిద్ధమవుతున్నది. ఇప్పటికే రికార్డు స్థాయిలో ఐదుసార్లు ప్రపంచకప్ ట్రోఫీని ముద్దాడిన కంగారూలు.. ఆరోసారి అందుకోవాలని చూస్తున్నది. భారత్ పిచ్లను దృష్టిలో పెట్టుకుంటూ పక్కా ప్రణాళికతో బరిలోకి దిగుతున్నది. స్టార్ ఆల్‌రౌండర్ మార్కస్ స్టొయినిస్, స్పెషలిస్టు బ్యాటర్ మార్నస్ లబుషేన్ లాంటి వాళ్లను పక్కకు పెడుతూ యువ స్పిన్నర్ తన్వీర్ సంఘాను జట్టుకు ఎంపిక చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. అక్టోబర్‌లో మొదలయ్యే వన్డే ప్రపంచకప్ టోర్నీ కోసం ఆసీస్ అన్ని రకాలుగా అస్త్రశస్త్రాలను తయారుచేసుకుంటున్నది. తన్వీర్ సంఘా విషయానికొస్తే.. ఆస్ట్రేలియాలో పుట్టి పెరిగిన భారత సంతతి క్రికెటర్. 1990 దశకంలో తన్వీర్ తండ్రి.. భారత్‌లోని పంజాబ్ నుంచి ఆస్ట్రేలియాకు ట్రక్ డ్రైవర్‌గా వలస వెళ్లాడు. తన్వీర్ తల్లి ఒక కంపెనీలో అకౌంటెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నది. 2020లో బిగ్‌బాష్ లీగ్‌లో సిడ్నీ థండర్ తరఫున తన్వీర్ అరంగేట్రం చేశాడు. తన్వీర్ ప్రదర్శనను పరిగణనలోకి తీసుకున్న సెలెక్టర్లు న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్ల టీ20 సిరీసుకు ఎంపిక చేయడంతో 19 ఏండ్ల వయసులో జాతీయ జట్టులోకి వచ్చాడు. ఇలా గురిందర్ సంధు, స్టూవర్ట్ క్లార్క్, బ్రాన్స్బి కూపర్ తర్వాత ఆసీస్‌కు ఆడిన నాలుగో భారత సంతతి క్రికెటర్‌గా తన్వీర్ నిలిచాడు. అరంగేట్రం బిగ్బాష్ సీజన్‌లో సిడ్నీ తరఫున 14 మ్యాచ్లో సంఘా 21 వికెట్లు ఖాతాలో వేసుకుని ఆకట్టుకున్నాడు. కెరీర్ తొలి నాళ్లలో ఫాస్ట్‌బౌలర్‌గా వ్యవహరించిన తన్వీర్ ఆ తర్వాత స్పిన్నర్గా మారాడు. 2020లో జరిగిన అండర్-19 ప్రపంచకప్లోనూ సంఘా తన స్పిన్ మాయాజాలంతో జట్టులో కీలకంగా వ్యవహరించాడు. రానున్న ప్రపంచకప్లోనూ సంఘా రాణిస్తే.. ఆసీస్ స్పిన్ కష్టాలు తీరినట్లే.





దంచి కొట్టిన పావెల్, బ్రాండన్ కింగ్..

## టీమిండియా లక్ష్యం ఎంతంటే..?

సిరీస్ డిసైడర్ అయిన మూడో టీ20లో వెస్టిండీస్ బ్యాటర్లు దంచారు. దాంతో, ఆ జట్టు 5 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. ఓపెనర్ బ్రాండన్ కింగ్(42), చివర్లో కెప్టెన్ రొవమన్ పావెల్(40 నాటౌట్). ధాటిగా ఆడారు. కైల్ మేయర్స్(25) తక్కువకే ఔటయ్యాడు. రెండో టీ20లో దంచి కొట్టిన నికోలస్ పూరన్(20)ను కుల్దీప్ వెనక్కి పంపాడు. అతను ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీయడడతో విండీస్ స్కోర్ వేగం తగ్గింది. షిమ్రాన్ హెట్మెర్(9)తో కలిసి పావెల్ ధాటిగా ఆడాడు. ముకేశ్ కుమార్ వేసిన ఆఖరి ఓవర్లో 11 రన్స్ వచ్చాయి. దాంతో, ఆతిథ్య జట్టు 159 పరుగులు చేసింది. చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ 3 వికెట్లతో రాణించాడు. ముకేశ్కుమార్, అక్షర్ పటేల్కు ఒక వికెట్ దక్కింది.ఐదు టీ20 సిరీస్లో రెండింటిలో నెగ్గిన కరీబియన్ జట్టు 2-0లో ఆధిక్యంలో ఉంది. సిరీస్ డిసైడర్ అయిన ఈ మ్యాచ్లో యశస్వీ జైస్వాల్ టీమిండయా తరపున టీ20ల్లో అరంగేట్రం చేశాడు. శుభ్మన్ గిల్‌తో కలిసి అతను ఇన్నింగ్స్ ఆరంభించనున్నాడు. వీళ్లిద్దరితో పాటు సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, సంజూ శాంసన్ చెలరేడంపై భారత విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి.





మనం సినిమా manamcinema

# వండర్ ఉమెన్ నటితో అలియా నాటు నాటు స్టెప్పులు..!

వారసత్వం అనే ట్యాగ్‌ను మెడలేసుకొని వచ్చినా.. తన నటన, అభినయంతో సొంత గుర్తింపుని తెచ్చుకుంది బాలీవుడ్ బ్యూటీ అలియా భట్. ఓ వైపు గ్లామర్ పాత్రల్లో నటిస్తూనే.. మరో వైపు నటన ప్రాధాన్యమున్న పాత్రలతో మెప్పిస్తూ హిందీ నాట టాప్ హీరోయిన్‌లో ఒకరిగా దూసుకుపోతుంది. ఇక గతేడాది ఆర్ఆర్ఆర్‌తో టాలీవుడ్లోకి అడుగుపెట్టి తొలి సినిమాతోనే తిరుగులేని గుర్తింపు తెచ్చుకుంది. తారక్, చరణ్‌లతో పోటీ పడి మరీ నటించింది. మూడు గంటల సినిమాలో కనిపించేది పది, పదిహేను నిమిషాలే. కానీ సీత పాత్రతో ప్రేక్షకుల్లో బాగానే ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. పైగా హిందీలో ఆర్ఆర్ఆర్ సినిమాను భారీ స్థాయిలోనే ప్రమోట్ చేసింది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ ఓ హాలీవుడ్‌తో నాటు నాటు స్టెప్పులేయించిన వీడియో ఒకటి నెట్టింట సంచలనం అవుతుంది. ప్రస్తుతం అలియాభట్ నటించిన హాలీవుడ్ మూవీ హార్ట్ ఆఫ్ స్టోన్ మరో మూడు రోజుల్లో నెట్‌ఫ్లిక్స్ స్ట్రీమింగ్ కానుంది. ఈ క్రమంలో అలియా చిత్రయూనిట్‌తో కలిసి ప్రమోషన్లు చేస్తుంది. ప్రమోషన్లో భాగంగా ఈ సినిమా మరో హీరోయిన్ గల్ గాడోట్‌కు తెలుగు నేర్పిస్తూ అలరించింది. అంతేకాకుండా ఆస్కార్ గెలిచిన నాటు నాటు పాటకు గల్ గాడోట్‌తో స్టెప్పులేయించింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతుంది.

సూపర్‌స్టార్ బర్త్‌డే స్పెషల్..

## మాతో జాయిన్ అవ్వండి

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. మహేశ్ బాబు పుట్టినరోజు జరుపుకోనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అభిమానులు సెలబ్రేషన్స్‌కు ప్లాన్ చేస్తున్నారు. సూపర్ స్టార్ మహేశ్ బాబు నటిస్తోన్న తాజా చిత్రం గుంటూరు కారం. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌లో తెరకెక్కుతుంది. సూపర్ స్టార్ బర్త్ డే సందర్భంగా మిడ్‌నైట్ 12:06 గంటలకు (12:06 ఎఎమ్) సూపర్ స్టార్ బర్త్ డే చేస్తున్నాం. మాతో జాయిన్ అవ్వండి.. అంటూ గుంటూరు కారం హ్యాష్ ట్యాగ్‌ను జోడించింది హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్. ఎస్ఎస్ఎంబీ 28 ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.







# కొత్త డేట్‌కి రిలీజ్ కానున్న జైలర్

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం జైలర్. తమన్నా భాటియా లేడీ లీడ్ రోల్‌లో నటిస్తుంది. ఈ చిత్రం ఆగస్ట్ 10, 2023 న వరల్ వైడ్‌గా థియేటర్ల లో గ్రాండ్ రిలీజ్‌కి రెడీ అయిపోయింది. ధ్యాన్ శ్రీనివాసన్ మరియు దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో సక్కీర్ మదతిల్ దర్శకత్వం వహించిన జైలర్ అనే మలయాళ చిత్రం ఆగస్ట్ 18, 2023కి వాయిదా పడింది. తాజాగా వాయిదా పడిన విషయాన్ని మేకర్స్ వెల్లడించారు. రజనీకాంత్ జైలర్ విడుదలతో ఎలాంటి గొడవ జరగకుండా ఉండేందుకు ఈ మార్పు వ్యూహాత్మకంగా జరిగింది. మలయాళ చిత్రం జైలర్ దర్శకుడు తమ సినిమా పేరును కనీసం మలయాళ వెర్షన్ కోసం అయినా మార్చాలని తమిళ జైలర్ నిర్మాతలను ఒప్పించే ప్రయత్నాలు చేయడం జరిగింది. అయితే ఎంత ప్రయత్నం చేసినా, అలా జరగలేదు. పర్యవసానంగా, మలయాళ జైలర్ దర్శకుడు తరువాతి వారానికి తన చిత్రం విడుదలను వాయిదా వేయాలని నిర్ణయించుకున్నాడు. రజనీ యొక్క జైలర్‌పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.